# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 11 మార్చి 2024 | వరంగల్

సంపుటి 17 | సంచిక 137

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Warangal, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ పాడ్యమి మ.1.07, ఉత్తరాభాద్ర రా.2.04 వరకు వర్జ్యం మ.12.44 నుంచి 2.13 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం మ.12.32 నుంచి 1.20 వరకు తిరిగి 2.55 నుంచి 2.44 వరకు

# నేను అలాంటి నేతను కాను



- గత ప్రభుత్వాల్లా తప్పుడు హామీలు ఇవ్వను - తప్పించుకు తిరగను
- ఉత్తరప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ
- పలు ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ఎన్నికల సమయంలో ఓటర్లను నమ్మించేందుకు గత ప్రభుత్వాలు తప్పుడు హామీలు ఇచ్చి ఆ తర్వాత కనిపించకుండా పోయేవని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాను మాత్రం అటువంటి నేతను కాదన్నారు. ఉత్తరప్రదేశ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మోదీ.. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 35 ఏళ్ల క్రితం చేసిన వాగ్దానాలను ఇప్పటికీ నెరవేర్చలేకపోయారు.

## రష్యా అణు దాడిని అడ్డుకుంటాం



- అమెరికాకు భారత్, చైనా సాయం అవసరం
- 2022లో అణుదాడి నివారణకు సాయం చేసిన భారత్, చైనా
- అమెరికా పత్రిక ది రిటర్న్ ఆఫ్ గ్రేట్ పవర్‌లో వెల్లడించిన అధికారులు

6లో

## 14న వైసీపీలో చేరుతున్నా



- ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు
- తాడేపల్లిలో సీఎం సమక్షంలో కుమారుడితో సహా వైసీపీలో చేరనున్న ముద్రగడ
- భారీ ర్యాలీతో కిర్లంపూడి నుంచి తాడేపల్లికి

7లో

### మరో గ్యారెంటీ ఇందిరమ్మ ఇళ్ల పథకం

# నేటి నుంచి అమలు

- భద్రాచలంలో శ్రీకారం చుట్టనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అర్హులైన అందరికీ ఇండ్లు ఇచ్చే దిశగా సర్కార్ కృత నిశ్చయం
- గత సర్కార్‌లాగా తప్పిదాలకు పాల్పడవద్దని అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం



3లో

సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన షెడ్యూల్ ఖరారైంది. మార్చి 11న యాదగిరి గుట్ట నుంచి రేవంత్ రెడ్డి భద్రాచలానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం రాములవారిని దర్శించుకుంటారు. ఆ తరువాత మార్కెట్ యార్డ్ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. లంచ్ అయ్యాక ఆలయ అభివృద్ధిపై అధికారులతో కలిసి చర్చించనున్నారు. సాయంత్రం 4 గంటలకు మణుగూరు ప్రజా దీవెన సభకు రేవంత్ వెళ్తారు. సభలో ప్రసంగించిన అనంతరం సాయంత్రం 5 గంటలకు బేగంపేటకు హెలికాప్టర్‌లో తిరుగు ప్రయాణం అవుతారు. వాస్తవానికి ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.




# టీడీపీని నాశనం చేసేది చంద్రబాబు పనులే..: విజయసాయి రెడ్డి



తెలుగుదేశం పార్టీని నాశనం చేసేది వైసీపీ కాదని, ముందు చంద్రబాబు చేతలే ఆ పార్టీని దెబ్బతీస్తాయని ఎంపీ విజయసాయి రెడ్డి చెప్పారు. చంద్రబాబు స్వయంగా తన చేతలతో తనే పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. చివరిసారి ముఖ్యమంత్రి పదవిలో కూర్చోవాలనే ఆరాటంతో నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పదవి కోసం పార్టీ ఐడియాలజీని పక్కనపెట్టి, పార్టీ క్యాడర్ ను, తనను నమ్ముకున్న నేతలను మోసం చేస్తున్నారని మాజీ సీఎంపై విమర్శలు గుప్పించారు. ఈమేరకు ఆదివారం విజయసాయి రెడ్డి ట్వీట్ చేశారు. నాలుగేళ్ల క్రితం చెప్పిన మాటలను, కార్యకర్తలకు కలిగించిన భరోసాను చంద్రబాబు వమ్ము చేశారని మండిపడ్డారు. అధికారం కోసం, ముఖ్యమంత్రి పదవి కోసం ఇంత నిస్సిగ్గుగా వ్యవహరించాలా.. అంటూ ట్విట్టర్ వేదికగా వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కట్టడంపైనా విజయసాయి రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎన్నికలు పూర్తయి వైసీపీ గెలిచాక రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉనికిలో లేకుండా పోతుందని జోస్యం చెప్పారు. కూటమి ఉండేది నాలుగు రోజులే అయినా సరే దీనికి కొన్ని పేర్లు సూచిస్తానని అంటూ మరో ట్వీట్ చేశారు.

ఇందులో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ట్రిపుల్ యూ టర్న్, ది డిస్కార్డ్ కన్సార్టియం, ట్రిపుల్ డైలమా అలయెన్స్, టగ్ ఆఫ్ వార్ ట్రయంవేర్, త్రీ స్టెప్స్ బ్యాక్ వర్డ్ అంటూ విజయసాయి రెడ్డి పేర్లు సూచించారు.

# ప్రజా సైన్యానికి సెల్యూట్

- ఇప్పుడు దక్షిణ కోస్తా కూడా యుద్ధానికి సిద్ధం
- ప్రజలు శ్రీకృష్ణుడు అయితే నేను అర్జునుడిని
- మేదరమెట్ల వద్ద సిద్ధం సభకు హాజరైన సీఎం జగన్
- సీఎం జగన్ వాడివేడి ప్రసంగం
- గత టీడీపీ మేనిఫెస్టోపై తీవ్ర విమర్శలు
- ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపణ



బాపట్ల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద వైసీపీ సిద్ధం సభలో సీఎం జగన్ ప్రసంగించారు. మరో ఐదేళ్లు నన్ను ఆశీర్వదించేందుకు వచ్చిన ఈ ప్రజా సైన్యానికి సెల్యూట్ చేస్తున్నా అంటూ ప్రసంగం ప్రారంభించారు. సిద్ధం అంటే ప్రజలు చేసే యుద్ధం అని, సిద్ధం అంటే ప్రజా సముద్రం అని పేర్కొన్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర, ఉత్తర కోస్తా, రాయలసీమ సిద్ధం అయ్యాయని, ఇప్పుడు దక్షిణ కోస్తా కూడా సిద్ధం అయిందని అన్నారు. ఈసారి ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధం వంటివని, ప్రజలే శ్రీకృష్ణుడు అయితే, తాను అర్జునుడ్ని అని సీఎం జగన్ అభివర్ణించారు.

**చంద్రబాబులా నాకు పొలిటికల్ స్టార్ క్యాంపెనర్లు లేరు :** చంద్రబాబు మాదిరిగా నాకు నటించే పొలిటికల్ స్టార్ క్యాంపెయినర్లు ఎవరూ లేరు. నాకు చంద్రబాబులా ఈనాడు లేదు, ఆంధ్రజ్యోతి లేదు, టీవీ5 లేదు. అబద్ధాలకు రంగులు వేసే ఎల్లో మీడియా లేదు. మీ బిడ్డకు రకరకాల పొత్తులు లేవు. ఎన్నికలకు మీ బిడ్డ ఒంటరిగానే వెళుతున్నాడు. నక్షత్రాలు ఎన్ని ఉన్నాయో నాకు అంతమంది పేదింటి స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు. ప్రతి ఇంట్లోనూ నాకు స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు. ఇవాళ నా ఎదుట ఇసుక వేస్తే రాలనంతగా ఉన్న మీరందరూ కూడా నాకు స్టార్ క్యాంపెయినర్లే అన్నారు.

**చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి :** ఎన్నికలు సమీపిస్తుంటే జగన్ పేరు వింటేనే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మీ బిడ్డ ఇంటింటికీ చేసిన అభివృద్ధిని చూసి చంద్రబాబు భయపడుతున్నాడు. మనను నేరుగా ఎదుర్కొనలేక ఢిల్లీ వెళ్లి పొత్తులు పెట్టుకున్నారు. మన ఎమ్మెల్యేలు గడపగడపకు తిరుగుతుంటే, చంద్రబాబు మాత్రం ఢిల్లీలో ఇతర పార్టీల గడపలకు తిరుగుతున్నారని ఆరోపించారు.

**మన ఫ్యానుకు అక్కడ్నించి కరెంటు వస్తుంది :** మేనిఫెస్టో అంటే చెత్తబుట్టలో వేసే డాక్యుమెంట్ కాదు. వైసీపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం పూర్తి చేశామన్న నిజాయతీ నుంచి మన ఫ్యానుకు కరెంటు వస్తుంది. మేనిఫెస్టో నాకు ఒక పవిత్ర గ్రంథం. మేనిఫెస్టో అంటే ఒక ఖురాన్, ఒక భగవద్గీత, ఒక బైబిల్ తో సమానం. అన్ని హామీలు నెరవేర్చి ప్రజల్లో విశ్వసనీయత సంపాదించుకున్నాం. మన ఫ్యాన్ కు కరెంటు ప్రజల్లోంచి వస్తుంది. మన ఫ్యాన్ కు కరెంటు ఇంటింటికీ చేసిన మంచి నుంచి వస్తుంది. మనం అందించిన నవరత్నాల్లోంచి మన ఫ్యానుకు కరెంటు వస్తుంది. లంచాలు లేని, వివక్ష లేని పాలన నుంచి మన ఫ్యాను కరెంటు వస్తుందన్నారు.

**చంద్రబాబు సైకిల్ కు చక్రాలు లేవు :** చంద్రబాబు పరిస్థితి ఏమిటి అని గమనిస్తే చంద్రబాబు ఈ ఎన్నికలకు తుప్పు పట్టిన సైకిల్ తో వస్తున్నాడు. చంద్రబాబు సైకిల్ కు ట్యూబులు లేవు, చక్రాలు లేవు. ఆ తుప్పు పట్టిన సైకిల్ ను నెట్టడానికి చంద్రబాబుకు వేరే పార్టీల సాయం కావాల్సి వచ్చింది. ఇదీ చంద్రబాబు నాయుడి జాబ్ రిక్వైర్ మెంట్. బాబు పేరు చెబితే ఒక్క మంచి కూడా గుర్తుకు రాదు. అందుకే పొత్తుల్లో భాగంగా ముందు ఒక ప్యాకేజి ఇచ్చి దత్తపుత్రుడ్ని తెచ్చుకున్నాడు. ఎందుకు ఈ ప్యాకేజీ స్టార్ ను తెచ్చుకున్నాడంటే ఈ దత్తపుత్రుడు సైకిల్ సీటు కావాలని అడగడు, తన వాళ్లకు సీట్లు కావాలని అడగనే అడగడు. నాకు ఎందుకిన్ని తక్కువ సీట్లు ఇస్తున్నావని ప్రశ్నించడు. కావాలంటే తాను తాగుతున్న టీ గ్లాసును కూడా చంద్రబాబుకే ఇచ్చేస్తాడు. ఈ దత్తపుత్రుడు చంద్రబాబు సిట్ అంటే కూర్చుంటాడు. చంద్రబాబు స్టాండ్ అంటే నిలబడతాడు. ఎప్పుడు సైకిల్ దిగమంటే అప్పుడు దిగుతాడు. ఎప్పుడు సైకిల్ ను తోయమంటే అప్పుడు తోస్తాడు. పొత్తుల్లో ఉండమంటే పొత్తుల్లో ఉంటాడు. విభేదించినట్టు నటించేలా డ్రామా ఆడమంటే రక్తి కట్టించేలా డ్రామా కూడా ఆడతాడు. కలకాలం గుర్తుండిపోవాలంటే ఏం చేయాలని వెనకటికి ఎవరో చంద్రబాబును అడిగారట. అందుకు ఆ బాబు ఏం చెప్పారంటే అన్నం పెడితే అరిగిపోతుంది, చీర ఇస్తే చిరిగిపోతుంది, ఇల్లు కట్టిస్తే కూలిపోతుంది. కర్రు కాల్చి వాత పెడితే మాత్రమే కలకాలం గుర్తుండిపోతుంది అని అన్నారట. 14 ఏళ్లు సీఎంగా ఉన్న ఈ చంద్రబాబు కూడా అలాంటివాడే. అదే చేశాడు. ఇలాంటి ఈ చంద్రబాబు ఎంతమందితో పొత్తులు పెట్టుకున్నా కూడా వచ్చేది సున్నా. ఈ సున్నా ఎన్నిపార్టీలతో కలిసినా దాని విలువ బోడి సున్నా అని విమర్శించారు.

# మేదరమెట్లలోనూ జగన్ అబద్ధాల విషపు జల్లు కురిపించారు



మేదరమెట్ల 'సిద్ధం' సభలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు నెరవేర్చామని సీఎం జగన్ చెప్పడాన్ని అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. మేదరమెట్లలోనూ జగన్ అబద్ధాల విషపు జల్లు కురిపించారని మండిపడ్డారు. హామీలు నిలబెట్టుకున్నానన్న జగన్ మాట పచ్చి అబద్ధం అని అన్నారు. 85 శాతం హామీలు అమలు చేయకుండా మాట తప్పాడని విమర్శించారు. తన మోసాల్ని టీడీపీకి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం అని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమానికి బడ్జెట్ లో జగన్ 15% ఖర్చు చేయగా.. చంద్రబాబు 19% ఖర్చు చేశారు అని వెల్లడించారు. బాబాయి గొడ్డలివేటు పాపంతో పులివెందులలో ఎలా గెలుస్తావో చూసుకో అని హెచ్చరించారు. జగన్ కల రూ.10 లక్షల కోట్ల దోపిడీ... జిల్లాకొక సొంత ప్యాలెస్ నిర్మాణం అని ఆరోపించారు. ప్రజా విశ్వాసం కోల్పోయినందునే నేడు మేదరమెట్ల సభకు నిండా లక్ష మంది కూడా రాలేదని అన్నారు.

# ఏపీలో బీజేపీకి 6 ఎంపీ సీట్లు ఫిక్స్!



అమరావతి... ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం అందరూ ఊహించిన విధంగానే టీడీపీ - జనసేనతో పాటు బీజేపీ కూడా కలిసిపోయింది. ఎన్డీఏ కూటమిలో టీడీపీ చేరినట్లుగా ఇప్పటికే అధికారిక ప్రకటన కూడా విడుదల అయింది. ఈ క్రమంలో రాష్ట్రంలో లోక్ సభ సీట్ల సర్దుబాటు విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ, బీజేపీ అధిష్ఠానం తమకు 10 సీట్లు ఇవ్వాలని పట్టుబట్టినట్లుగా తెలిసింది. కానీ, టీడీపీ మాత్రం 6 స్థానాలు బీజేపీకి ఇచ్చేందుకు అంగీకరించినట్లుగా తెలిసింది. అటు అసెంబ్లీ స్థానాల విషయంలో మరో ఆరు సీట్లను బీజేపీ కేటాయించినట్లు సమాచారం. జనసేనకు తొలుత మూడు ఎంపీ స్థానాలు ఇవ్వాలని భావించగా.. తాజాగా రెండు మాత్రమే ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మొత్తం 25 ఎంపీ స్థానాల్లో బీజేపీ 6 లోక్సభ స్థానాల్లో పోటీ చేయ్యనుంది

***బీజేపీ ఎంపీ అభ్యర్థులు వీరే!***

అయితే, బీజేపీ పోటీ చేయబోతున్నట్లుగా భావిస్తున్న ఆరు ఎంపీ నియోజకవర్గాలు కూడా ఖరారు అయినట్లుగా ప్రచారం జరుగుతోంది. అరకు, అనకాపల్లి, రాజమండ్ర, రాజంపేట, హిందూపురం, ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ సీట్లను టీడీపీ బీజేపీకి కేటాయించినట్లు తెలిసింది. తొలుత విజయవాడ, విశాఖపట్నం సీట్లను కూడా కేటాయించాలని బీజేపీ కోరగా.. అందుకు చంద్రబాబు ఒప్పుకోలేదని తెలిసింది. విశాఖపట్నం టీడీపీ ఎంపీ అభ్యర్థిగా చంద్రబాబు దగ్గరి బంధువు, బాలక్రిష్ణ చిన్న అల్లుడు శ్రీభరత్ ఉండడం ఇందుకు కారణంగా చెబుతున్నారు. ప్రస్తుతం గీతమ్ విద్యాసంస్థల బాధ్యతలను ఈయనే చూస్తుండగా.. గత ఎన్నికల్లోనూ విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ, అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ స్వింగ్ వల్ల ఓడిపోయారు. మరోవైపు, విజయవాడ సీటును బీజేపీకి కేటాయించే విషయంలోనూ చంద్రబాబు ఒప్పుకోలేదని తెలిసింది.

**బీజేపీ ఎంపీ అభ్యర్థులు వీరే..!**

అరకు స్థానం నుంచి గీత, అనకాపల్లి నుంచి ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, రాజమండ్ర నుంచి పురందేశ్వరి, కడప జిల్లా రాజంపేట నుంచి కిరణ్ కుమార్ రెడ్డి లేదా సాయి లోకేష్, హిందూపురం నుంచి - సత్య కుమార్ లేదా పరిపూర్ణానంద స్వామి, ఏలూరు నుంచి సుజనా చౌదరి లేదా తపనా చౌదరి పేర్లను ఖరారు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది.

# వైసీపీది మేకపోతు గాంభీర్యమేనా!

- ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత
- వైసీపీ నేతల్లో మొదలైన అంతర్మథనం
- ఏపీ రాజకీయాల్లో మళ్లీ 2014 రిపీట్?



అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : 2014 రాజకీయ పరిస్థితులు ఏపీలో కనిపిస్తున్నాయి. వైసీపీతో ఎన్డీఏ కూటమి పోటీ పడుతోంది. వైసీపీ కూడా కొత్తగా అధికారం కోసం ప్రయత్నిస్తోంది. ఇప్పుడు అధికార పార్టీగా ఎన్నికలకు వెళ్తోంది. టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తులు కొలిక్కి రావడంతో అధికారిక ప్రకటన వచ్చింది. సీట్ల షేరింగ్ కూడా పూర్తయింది. అంతా స్మూత్ గా వెళ్లిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. రెండు, మూడు రోజుల్లో అభ్యర్థుల ప్రకటన కూడా ఉంటుంది. పొత్తులు ఉంటాయని క్లారిటీ వచ్చినప్పటి నుంచి ఏపీ అధికార పార్టీ నేతలు విమర్శలు ప్రారంభించారు. అంతకు ముందు బీజేపీ ఈ రెండు పార్టీలకు షాక్ ఇచ్చిందని, కలిసేందుకు సిద్ధపడలేదని వైసీపీ నేతలు అనుకున్నారు. చంద్రబాబు గతంలో ఢిల్లీకి వెళ్లిన సమయంలో సీఎం జగన్ కూడా వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశమయ్యారు. ఆ సమావేశ ఎజెండా, తాను ఏకపక్షంగా మద్దతుగా ఉంటానని, టీడీపీని కూటమిలో చేర్చుకోవాల్సిన అవసరం లేదని చెప్పడమేనని ఎక్కువ మంది భావించారు. అది నిజమో కాదో తెలియదు కానీ అధికారికంగా టీడీపీ కూటమిలో చేరిపోయింది.

**విమర్శలు ప్రారంభించిన వైఎస్ఆర్సీపీ :** ఏపీలో ఎన్డీఏ కూటమిపై వైసీపీ నేతలు విమర్శలు గుప్పించడం ప్రారంభించేశారు. ఎంతమంది గుంపులుగుంపులుగా వచ్చినా వైసీపీని ఏమీ చేయలేరని, త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 175 స్థానాల్లో వైసీపీనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నిరాశ, నిస్పృహలో ఉన్నారని ఎద్దేవా చేస్తున్నారు. అయితే వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలన్నీ తమ ఓటమి భయాన్ని కప్పిపుచ్చునే ప్రయత్నాలేనని, ఈసారి వైసీపీ గెలుపుపై ఆ పార్టీ నేతల్లో కూడా అనేక సందేహాలు ఉన్నాయని టీడీరపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. గెలవడం కష్టం కనుకనే బీజేపీతో పొత్తు కోసం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఢిల్లీలో పడిగాపులు కాస్తున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి దాదాపుగా ప్రతీ రోజూ విమర్శిస్తూనే ఉన్నారు. దమ్ముంటే ఒంటరిగా రావాలని సవాల్ విసురుతున్నారు.

**చంద్రబాబునే కారణంగా చూపిస్తున్న వైసీపీ :** వైసీపీ ఆరోపణలు కాస్త విచిత్రంగా ఉంటాయి. ఒకవైపు బీజేపీతో పొత్తుకు ప్రయత్నిస్తూనే మరోవైపు కాంగ్రెస్‌ను కూడా తన చెప్పుచేతల్లో ఉంచుకుంటున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఏపీ పీసీసీ వైఎస్ షర్మిలారెడ్డి తన సోదరుడు జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లుగా కాకుండా చంద్రబాబు చెప్పినట్లుగా రాజకీయం చేస్తున్నారని సజ్జల అంటున్నారు. అదెలా సాధ్యమా అన్నది పక్కన పెడితే ఒక్క షర్మిల విషయంలోనే కాదు. వైఎస్ వివేకా హత్య కేసులో ఏదైనా పరిణామం సంభవించినా దానికి కారణం చంద్రబాబే అంటున్నారు. కడప, పులివెందులలో వైఎస్ కుటుంబసభ్యులు ఎవరు ఏ పార్టీ తరఫునపోటీ చేయాలన్నది కూడా చంద్రబాబే నిర్ధారిస్తున్నారని గతంలోనే సజ్జల ఆరోపించారు. ఇలా తమకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతీ పరిణామం చంద్రబాబే అని చెప్పడం వల్ల ఎంత పొలిటికల్ మైలేజీ వస్తుందో కానీ వైసీపీ మాత్రం ఒత్తిడిలో ఉన్న అభిప్రాయం మాత్రం అంతా పెరుగుతోంది. రాష్ట్రంలో వైసీపీ పార్టీ ఎంత బలంగా ఉందో మిగతా అన్ని పార్టీలు ఏకమవడం ద్వారానే తెలుస్తోందని వైసీపీ అంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ సింగిల్‌గానే వస్తారని, పొత్తులంటూ గుంపులు గుంపులుగా రారని వైసీపీ నేతలంటున్నారు. అయితే వైసీపీతో కలిసే పార్టీనే ప్రస్తుతానికి ఏదీ లేదు. అయితే దమ్ముంటే ఒంటరిగా రండి అని వారే చాలెంజ్ చేస్తున్నారు. ఇలాంటి చాలెంజ్ లోనే వారి భయం కనబడుతోందన్న సెటైర్లు టీడీపీ నేతలు వేస్తున్నారు. జనసేన-టీడీపీ-బీజేపీ పొత్తుపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు భయానికి నిదర్శనంగా ఉన్నాయని అంటున్నారు. పొత్తు ఖరారు కాక ముందు నుంచే బీజేపీ-జనసేన-టీడీపీలపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శల్లో ఎన్నికల్లో ఓడిపోతామన్న వారి భయమే కనిపిస్తుందని అంటున్నారు. మూడు పార్టీలు కలిసి వస్తే వైసీపీ మూడు చెరువుల నీళ్లు తాగాల్సి వస్తుందని, అందుకే పొత్తును చూసి భయాందోళనలకు గురవుతూ తీవ్ర విమర్శలకు దిగుతున్నారని, ఈ విమర్శల ద్వారా వైసీపీ మేకపోతు గాంభీర్యం కనబరుస్తోందని వారంటున్నారు.

**ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత :** రాష్ట్రంలో బీజేపీ-జనసేన బలం పుంజుకోవడం, ప్రజల్లో వైసీపీపై వ్యతిరేకత పెరుగుతుండటం వైసీపీ నేతలను కలవరపెడుతోందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ప్రభుత్వ ప్రాజెక్టుల విషయంలో భారీ సంఖ్యలో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దానికి తోడు జాబ్ క్యాలెండ్ విడుదల చేయకపోవడంపై నిరుద్యోగులు, జీతాల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు, బిల్లుల అంశంపై కాంట్రాక్టర్లు కూడా వైసీపీకి వ్యతిరేకులుగా మారుతున్నారు. వాటన్నింటినీ గమనించే వైసీపీ నేతలు ఈ లేని ధైర్యాన్ని కనబరుస్తున్నారని, వైసీపీ హయాంలో రాష్ట్రానికి ఒక్క కంపెనీ కూడా రాలేదని, పెట్టుబడులు శూన్యంగా ఉన్నాయని, అప్పులు మాత్రం విపరీతంగా పెరిగాయని యువత ప్రశ్నిస్తున్నారు. అయితే అన్నింటినీ సంక్షేమ పథకాలు కవర్ చేస్తాయని.. పేదలంతా తమకే ఓటేస్తారని.. గట్టి నమ్మకంతో వైసీపీ నేతలు ఉన్నారు. వారిది నిజమైన నమ్మకమా ? మేకపోతు గాంభీర్యమా అన్నది వారికే తెలియాలి.

**ఎన్నికల సంఘం పక్షపాతం చూపవద్దు :** బీజేపీ ఒంటరిగా పోటీ చేయాలని వైసీపీ అనుకుంది. దీనికి కారణం గత ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేయడం వల్ల తమకే ఎక్కువ లాభం కలిగిందని అంచనాకు రావడమే. అదే సమయంలో బీజేపీ అండ ఉంటే ఎన్నికల సంఘం చూసీ చూడనట్లుగా ఉంటుంది. అధికార పార్టీకి ఇది చాలా కీలకం. కానీ ఇప్పుడు ఎన్నికల సంఘం గత ఎన్నికల్లో చంద్రబాబు సర్కార్ తో ఆడుకున్నట్లుగా ఆడుకుంటే మొదటికే మోసం వస్తుంది. అదే ఇప్పుడు గేమ్ చేంజర్ అయ్యే అవకాశం ఉంది. పార్టీ అభ్యర్థుల విషయంలో సీఎం జగన్ ఇప్పటికే గందరగోళంలో ఉన్నారు. అటూ ఇటూ మార్పులుచేస్తూ వస్తున్నారు.

# ఒక్కో సిద్ధం సభకు రూ.90 కోట్లు ఖర్చు

అమరావతి: అధికార వైఎస్సార్‌సీపీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి విమర్శల దాడికి దిగారు. ఏకంగా రూ.600 కోట్లతో సిద్ధం సభలను నిర్వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఒక్కో సిద్ధం సభకు రూ.90 కోట్లు వైసీపీ వెచ్చిస్తోందని షర్మిల అన్నారు. సిద్ధం సభల పేరిట ప్రభుత్వ ఆదాయాన్ని వైసీపీ దోచుకుంటోందని మండిపడ్డారు. ఇదంతా ఎవరి సొమ్ము అని ఆమె ప్రశ్నించారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్నా భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఇక తాను ఏ నియోజకవర్గంలో పోటీ చేయాలనేదానిపై పార్టీలో అంతర్గతంగా చర్చ జరిగిందని షర్మిల చెప్పారు. అన్ని అంశాలను పరిశీలిస్తున్నామని ఆమె వెల్లడించారు. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటివరకు 20 కోట్ల ఉద్యోగాలు రావాలని ఆమె ప్రస్తావించారు. ఉద్యోగాల భర్తీ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆమె ధ్వజమెత్తారు. గత ఎన్నికల ప్రచారంలో 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని జగన్ హామీ ఇచ్చారని, ఆ వాగ్దానం ఏమైందని షర్మిల ప్రశ్నించారు.

# బాధిత కుటుంబాలకు భరోసానిస్తూ...సాయం చేస్తూ నారా భువనేశ్వరి

- చంద్రబాబు అరెస్టుపై మనోవేదనతో చనిపోయిన కుటుంబాలకు అండగా భువనేశ్వరి పర్యటనలు
- ఇప్పటికి వరకు 149 బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం
- 66 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,092 కిలోమీటర్ల మేర భువనేశ్వరి పర్యటన
- చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో చంద్రగిరిలో మొదలైన 'నిజం గెలవాలి' కార్యక్రమం
- బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తూ....భరోసా నిస్తూ భువనేశ్వరి పర్యటనలు
- ఆయా ప్రాంతాల్లో మహిళలు, విద్యార్థులు, చేనేత నేతలతో సమావేశాలు, కార్యక్రమాలు
- హెరిటేజ్, ఎన్టీఆర్ ట్రస్ట్ మీటింగ్‌లు ఉండడంతో 'నిజం గెలవాలి' కార్యక్రమానికి ఒక వారం విరామం..వచ్చే వారం నుంచి మళ్లీ పర్యటన




అమరావతి:-నిజం గెలవాలి పేరుతో గత ఏడాది అక్టోబర్ నుంచి నారా భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. సెప్టెంబర్ 9వ తేదీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అనంతరం ఆయనను 53 రోజుల పాటు రాజమండ్ర సెంట్రల్ జైలులో ఉంచారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక అనేక మంది కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయారు. చంద్రబాబు అరెస్టుపై ఆవేదనతో ప్రాణాలు కోల్పోయిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, చంద్రబాబు అభిమానుల కుటుంబాలకు పార్టీ అండగా ఉండాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా చంద్రబాబు సూచనల మేరకు ఆయన సతీమణి నారా భువనేశ్వరి బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం చేశారు. ఇంటిపెద్ద మృతితో అనాథలైన ఆ కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్నారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న సమయంలోనే నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. అక్టోబర్ 25 తేదీన చంద్రబాబు జైలులో ఉన్న సమయంలోనే భువనేశ్వరి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిజం గెలవాలి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. చంద్రగిరి నియోజకవర్గంలో రెండు బాధిత కుటుంబాలను పరామర్శించి నిజం గెలవాలి సభలో పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలను చైతన్య పరిచేలా....ప్రభుత్వ కుట్రలను ప్రశ్నిస్తూ భువనేశ్వరి కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రారంభించారు. అక్టోబర్ 25, 26, 27 తేదీల్లో చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 8 బాధిత కుటుంబాలను పరిమర్శించారు. తదుపరి విజయనగరం జిల్లాలో బాధిత కుటుంబాల పరామర్శకు భువనేశ్వరి బయలుదేరిన సమయంలో చంద్రబాబుకు బెయిల్ వచ్చింది. దీంతో కొన్ని రోజుల పాటు ఆమె నిజం గెలవాలి కార్యక్రమానికి విరామం ఇచ్చారు. చంద్రబాబు విడుదల అనంతరం యధావిధిగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు మొదలయ్యాయి. అటు లోకేష్ యువగళం ప్రారంభించగా...ఇటు చంద్రబాబు కూడా జిల్లాల్లో పర్యటనలు చేశారు. దీంతో మళ్లీ బాధిత కుటుంబాల పరామర్శ కార్యక్రమాన్ని భువనేశ్వరి కొనసాగించాలని నిర్ణయించారు. జనవరి 3వ తేదీ నుంచి మళ్లీ నిజం గెలవాలి కార్యక్రమాన్ని ప్రారంభిచారు. జనవరి 3, 4,5 తేదీల్లో ఉత్తరాంధ్రలోని విజయనగరం, బొబ్బిలి, ఎచ్చెర్ల, పాలకొండ, ఆముదాల వలస, విశాఖ పట్నం నార్త్, సౌత్, గాజువాక అసెంబ్లీ ల పరిధిలో 15 బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ప్రతి వారంలో 4 రోజుల పాటు ఆమె పర్యటనల్లో ఉంటున్నారు. ప్రతి బాధిత కార్యకర్త కుటుంబాన్ని పలకరిస్తున్నారు. వారి సమస్యలు, బాధలు వింటున్నారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నారు. పిల్లల చదువులకు సాయం చేస్తున్నారు. ముందుగా చెక్కుల రూపంలో సాయం అందించారు...తరువాత నేరుగా వారి బ్యాంక్ ఖాతాకే సాయం మొత్తం జమ అయ్యే ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 66 నియోజకవర్గాల్లో భువనేశ్వరి 149 మంది బాధిత కటుంబాల వద్దకు వెళ్లి వారికి సాయం చేశారు. 66 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,092 కిలోమీటర్ల మేర భువనేశ్వరి పర్యటించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో బాధిత కుటుంబాలను కలవడంతో పాటు మహిళలు, గిరిజనులు, విద్యార్థులు, చేనేతలతో భువనేశ్వరి సమావేశం అవుతున్నారు. వారి సాధక బాధకాలు వింటున్నారు.

***హెరిటేజ్ మీటింగ్ ల కోసం ఒక వారం విరామం....***

నిర్విరామంగా సాగుతున్న నిజం గెలవాలి కార్యక్రమానికి భువనేశ్వరి వారం విరామం ఇచ్చారు. హెరిటేజ్ ఫుడ్స్ ఎండీగా ఈ వారంలో జరిగే బోర్డు మీటింగ్స్ కు భువనేశ్వరి హాజరుకావాల్సి ఉంది. నిజం గెలవాలి కార్యక్రమం కారణంగా ఆమె సమయం పూర్తిగా పర్యటనలకే కేటాయిస్తున్నారు. జిల్లాకు వెళ్లిన ప్రతి సారీ 4 నుంచి 5 రోజులు అక్కడే ఉండాల్సి వస్తోంది. దీంతో హెరిటేష్ ఎండీగా ఉన్న భువనేశ్వరి ఆ పనులు చూసుకునేందుకు సమయం పెట్టాల్సి ఉంది. ఈ కారణంగా ఒక వారం పాటు విరామం ఇచ్చి ఆ పనులు చూసుకోనున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యకలాపాలను సైతం సమీక్షించుకునేందుకు ఆమె సమయం వెచ్చించనున్నారు. మళ్లీ వచ్చేవారం నుంచి భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమం యధావిధిగా సాగనుంది.

# ఏపీ డీఎస్సీ షెడ్యూల్ మార్చిన ప్రభుత్వం




అమరావతి:ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీ మధ్య గడువు పెంచుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 30 వరకు టీఆర్టీ, డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. టెట్, డీఎస్సీ పరీక్షలు వెంటవెంటనే నిర్వహించడం వల్ల ప్రిపేర్ అయ్యేందుకు తగిన సమయం ఉండడంలేదని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. రెండు పరీక్షల మధ్య తగిన గడువు ఉండేలా చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఇటీవల ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో తాజాగా టెట్, డీఎస్సీ షెడ్యూల్ మారుస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకూ రోజుకు రెండు విడతలుగా సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ) పోస్టులకు పరీక్ష నిర్వహిస్తారు. ఏప్రిల్ 7న ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ), పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్(పీజీటీ), ప్రిన్సిపల్ పోస్టులకు ఇంగ్లిష్ ప్రావీణ్య పరీక్ష ఉంటుంది. ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 30 వరకూ స్కూల్ అసిస్టెంట్, టీజీటీ, పీజీటీ, వ్యాయామ డైరెక్టర్, ప్రిన్సిపల్ పోస్టులకు పరీక్షలు ఉంటాయి. ఈ నెల 20 నుంచి పరీక్ష కేంద్రాల ఎంపికకు అభ్యర్థులు ఆప్షన్స్ నమోదు చేసుకోవాలి. ఈ నెల 25 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్ కుమార్ తెలిపారు.

# రేపే మంత్రివర్గ సమావేశం

● కీలక నిర్ణయాల దిశగా కసరత్తు
● ఎన్నికలకు ముందు తాయిలాల వరద

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల గడువు సమీపించింది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ వెలువడటం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ ఎన్నికలను ఎదుర్కొనడానికి ముమ్మర కసరత్తు సాగిస్తోన్నాయి. గెలువు గుర్రాల వేటలో పడ్డాయి. తెలంగాణలో మొత్తం 17 లోక్సభ స్థానాలు ఉండగా.. అత్యధికం బీఆర్ఎస్ ఖాతాలో ఉన్నాయి. తొమ్మిది స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతోంది. నాలుగు చోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఏఐఎంఐఎం ఒక స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సంఖ్యను భారీగా పెంచుకునే ప్రయత్నాల్లో ఉంది కాంగ్రెస్ పార్టీ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని లోక్సభ పోలింగ్లోనూ కొనసాగించాలని భావిస్తోంది. లోక్సభ ఎన్నికలను తమ ప్రభుత్వానికి రెఫరెండంగా తీసుకుంటామని కూడా రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల మధ్య- ఈ నెల 12వ తేదీన తెలంగాణ మంత్రివర్గం సమావేశం కాబోతోంది. మధ్యాహ్నం 12 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఆరో అంతస్తులో ఈ భేటీ ఏర్పాటు కానుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సర్క్యులర్ జారీ చేశారు. ఈ నెల 13 లేదా 14 తేదీల్లో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందంటూ వార్తలు వెలువడుతున్న విషయం తెలిసిందే. షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి సైతం అమలులోకి వస్తుంది. ఈ నేపథ్యంలో- దానికి ఒక్క రోజు ముందు మంత్రివర్గ సమావేశానికి రేవంత్ రెడ్డి పిలువునివ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశం ఉంది. రైతు బంధు పేరును రైతు భరోసాగా మార్చడం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు రుణ మాఫీ, అందరికీ ఇందిరమ్మ ఇళ్లు, దళితబంధు.. వంటి జనాకర్షక పథకాలపై మంత్రివర్గం కొన్నికీలక నిర్ణయాలను తీసుకునే అవకాశం ఉంది.



## మరో గ్యారెంటీ
# ఇందిరమ్మ ఇళ్ల పథకం

● నేటి నుంచి అమలు ● భద్రాచలంలో శ్రీకారం చుట్టనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
● అర్హులైన అందరికీ ఇండ్లు ఇచ్చే దిశగా సర్కార్ కృత నిశ్చయం
● గత సర్కార్ లాగా తప్పిదాలకు పాల్పడవద్దని అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన షెడ్యూల్ ఖరారైంది. మార్చి 11న యాదగిరి గుట్ట నుంచి రేవంత్ రెడ్డి భద్రాచలానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం రాములవారిని దర్శించుకుంటారు. ఆ తరువాత మార్కెట్ యార్డ్ గ్రౌండ్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. లంచ్ అయ్యాక ఆలయ అభివృఎద్ధిపై అధికారులతో కలిసి చర్చించనున్నారు. సాయంత్రం 4 గంటలకు మణుగూరు ప్రజా దీవెన సభకు రేవంత్ వెళ్తారు. సభలో ప్రసంగించిన అనంతరం సాయంత్రం 5 గంటలకు బేగంపేటకు హెలికాప్టర్లో తిరుగు ప్రయాణం అవుతారు. వాస్తవానికి ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇప్పటికే నిర్దిష్టంగా ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని అన్నారు.

ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ పధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఇతర అధికారులు ఇందులో పాల్గొనగా, కార్యాచరణలో ఎలాంటి లోటుపాట్లు జరగకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కచ్చితంగా సూచించారు. అందుకు అనుగుణంగా విధి విధానాలను తయారు చేయాలని చెప్పారు. ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ది జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయాలని సూచన ప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా గూడు లేని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని సీఎం తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు.

ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. ఏయే దశల్లో ఈ నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు.



# ఆర్ఎస్కు బిగ్ షాక్..

● బీజేపీ తీర్థం పుచ్చుకున్న నలుగురు ముఖ్య నాయకులు
● కండువా కప్పి ఆహ్వానించిన తరుణ్ చుగ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ నుంచి నేతల వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా ఆ పార్టీ మరో బిగ్ షాక్ తగిలింది. మహబూబాబాద్, ఆదిలాబాద్ మాజీ ఎంపీలు సీతారాం నాయక్, గోడం నగేశ్, హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్ రావు బీజేపీ తీర్థం వుచ్చుకున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ సమక్షంలో కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, ఏలేటి మహేశ్వర్రెడ్డి, పొంగులేటి సుధాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాయిచారా యాత్ర సక్సెస్

● మతసామరస్యంపై ఎలుగెత్తి చాటిన ఆల్ ఇండియా రక్షా సేన యాత్ర ● సమాజంలోని రుగ్మతలకు అంతం పలుకుతామని ప్రతిజ్ఞ ● కఠిన చట్టాలు అమలు చేయాలంటూ ఇండియన్ నేషనల్ రక్షా సేన పార్టీ ఫౌండర్ ప్రెసిడెంట్ మహమ్మద్ ● షాహెద్ ఖాన్ మరియు జాతీయ అధ్యక్షులు జి .రామకృష్ణ పిలుపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: సమ సమాజం నిర్మాణం జరగాలని, మతసామరస్యానికి పెద్దపీట వేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఆల్ ఇండియా నేషనల్ రాక్షసేన పార్టీ ఆధ్వర్యంలో బాయ్ చారా పేరుతో పెద్ద ఎత్తున రాజధాని నగరంలో ఆదివారం యాత్ర జరిగింది. రాజధాని శివార్లలోని ఎల్బీనగర్ చౌరస్తా నుంచి సాగిన యాత్ర సైఫాబాద్ లోని పార్టీ కార్యాలయం దాకా విజయవంతంగా కొనసాగింది. హిందూ హిందూ ముస్లిం శిఖలు క్రిస్టియన్లు అంతా భాయి భాయి అంటూ నినాదాలు చేశారు. పార్టీ అగ్ర నేతలు ముందు పథాన నడిచారు. సర్వమత సారం ఒక్కటేనని వారు నినదించారు. మతసామరస్యానికి భంగకరం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పార్లమెంటులో కఠినమైన చట్టాన్ని రూపొందించాలని ఆల్ ఇండియా నేషనల్ రక్షా పార్టీ నేతలు కేంద్రాన్ని కోరారు.

ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు విచ్చల విడి తనాన్ని ప్రదర్శించే అవకాశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. అందువల్లనే ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు, పార్టీల మాయలో చిక్కకుండా ఉండేందుకు తాము బాయిచార యాత్రను పెద్ద ఎత్తున నిర్వహించినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా బాయ్ చారా యాత్ర నేపథ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. భాయిచార యాత్రకు సంపూర్ణంగా సహకరించడం జరిగింది. వారికి మహ్మద్ షాహెద్ ఖాన్ మరియు రామకృాఎష్ణ లు కృాఎతజ్ఞతలు తెలియజేశారు.

**పార్లమెంటు లో కఠిన చట్టాలు ఉండాలి**

ఈ మేరకు పార్లమెంటులో కఠినమైన చట్టాలను ఆమోదించాలి అని ఆల్ ఇండియా నేషనల్ రాక్షసేన పార్టీ నేతలు పేర్కొన్నారు. ఆల్ ఇండియా నేషనల్ రక్ష సేన పార్టీని జాతీయ వ్యాప్తంగా బలోపేతం చేయడం జరుగుతుందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ షాహెద్ ఖాన్ ఈ సందర్భంగా వెల్లడించారు. మతసామరస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ప్రజలలో చైతన్య తెచ్చేందుకు దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలు ఓట్లు దండుకునే విధంగా మారిపోయాయని ఆరోపించారు. ప్రజలలో చైతన్య వస్తే స్వార్థ చింతనతో కూడిన రాజకీయాలకు , వ్యవస్థకు చెక్ పెట్టవచ్చు అని అన్నారు.డైనమిక్ ఎల్లప్పుడూ మారుతున్న రాజకీయ దృాఎశ్యంలో మార్పును ప్రోత్సహించడానికి తమ పార్టీ ముందుకు వచ్చిందని, అత్యంత ముఖ్యమైన విలువలతో ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ ప్రస్తుతం జరుగుతున్నదని, తమ వద్ద సభ్యత్వం తీసుకోదల్చినవారు ముందుకొచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 11 మంది సభ్యులుగా రండి, మీకు అన్ని అధికారాలను ఇస్తామని ఆయన చెప్పారు. తమ పార్టీకి అఖిల భారత స్థాయిలో కమిటీలు కూడా వేయడం జరుగుతుందని షాహెద్ ఖాన్ ప్రకటించారు.పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నార్త్ ఢిల్లీ లోక్సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా పోటీ చేసినట్టు



చెప్పారు. నాలుగు నెలల క్రితం ప్రారంభించిన ఆల్ నేషనల్ రక్షా సేన పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. సమీప భవిష్యత్తులో తమ పార్టీని దేశంలో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని అన్నారు.

**మార్పు వస్తేనే సార్ధకత**

మారుతున్న తాజా ధర్నా మాల నేపథ్యంలో మార్పు వస్తేనే సార్ధకత అని ఆల్ ఇండియా నేషనల్ రక్ష సేన పార్టీ జాతీయ అధ్యక్షులు జి. రామకృాఎష్ణ స్పష్టం చేశారు. హిందు, ముస్లింలు, క్రిస్టియన్ లు, సి, ఇతర అన్ని మతాలవారు సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని పిలువునిచ్చారు .తమ పార్టీలో చేరిన వారికి గౌరవం కల్పిస్తామని చెప్పారు. పార్టీ లోనికి యువతను ఆకర్షించడం జరుగుతుందని రామకృాఎష్ణ అన్నారు. పార్టీలో చేరాలని అనుకునే వారికి పార్టీ ఎప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుందని ఆయన తెలిపారు. తమ పార్టీ ఢిల్లీ, మహారాష్ట్ర , హర్యానా, తెలంగాణ , హర్యానా వంటి ఇతర రాష్ట్రాల్లో పోటీ చేస్తుంద ని సాహెద్ ఖాన్ మరియు రామకృాఎష్ణ వెల్లడించారు.పార్టీ అభ్యర్థులను లోకసభ ఎన్నికల్లో పోటీ చేయిస్తుందని, ఎన్నికల కథన రంగంలోకి దిగడం ద్వారా తమ పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి బాగా ప్రాచుర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులను స్వాగతిస్తున్నామని ఆయన చెప్పారు. పూర్తి వివరాల కోసం 09319614249, 09319606744 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు ఖరారు

● సీట్ల పంపిణీపై స్పష్టత,త్వరలోనే ప్రకటన ● పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ,బీఆర్ఎస్ ఉమ్మడిగా పోటీ చేస్తాయని వెల్లడి
● డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో బీఎస్పీ,బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి అనుమతి లభించిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదివారం సామాజిక మాద్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఇరు పార్టీలు కలిసి పోటీచేస్తాయని ప్రకటించారు. బీఎస్పీ-బీఆర్ఎస్ పార్టీల కూటమి చర్చలపై రాష్ట్రంలో ఏర్పడిన సందిగ్ధానికి బెహన్జీ మాయావతి కొద్ది సేపటి క్రితమే తెరదించారని ఆయన వివరించారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ఎన్డీయే,ఇండియా కూటమిలో లేనందున ఆ పార్టీతో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేయడానికి పార్టీ హై కమాండ్ అనుమతించిందని తెలిపారు.రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీఎస్పీ,బీఆర్ఎస్ పార్టీలు ఉమ్మడిగా పోటీ చేసే స్థానాలపై త్వరలో స్పష్టత ఇవ్వనున్నట్లు వివరించారు. బీఎస్పీ,బీఆర్ఎస్ కూటమి కలిసి పోటీ చేసే స్థానాలపై త్వరలోనే సంయుక్త ప్రకటన ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో జరిగే తదుపరి చర్చలకు పార్టీ రాజ్యసభ ఎంపీ, కేంద్ర సమన్వయకర్త రాంజీ గౌతమ్ బెహన్జీ దూతగా హాజరుకానున్నారని తెలిపారు. ఇరు పార్టీల మధ్య సీట్ల పంపకాలు,ఉమ్మడి భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే సంయుక్తంగా మీడియాకు వెల్లడిస్తామన్నారు.బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తులపై మీడియాలో వస్తున్న నిరాధారమైన వార్తలు, వదంతులు,దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు,ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

# కవిత సంచలన నిర్ణయం

**భారత జాగృతి కమిటీలన్నీ రద్దు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: భారత జాగృాఎతి అధినేత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత జాగృాఎతి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు అధ్యక్షురాలు కవిత ఆదివారం ప్రకటించారు. విదేశీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు కవిత తెలిపారు.కమిటీల రద్దు తక్షణమే అమలులోకి వస్తుందని కవిత స్పష్టం చేశారు. అయితే కమిటీల రద్దుకు సంబంధించి కారణాలు తెలియాల్సి ఉంది. కాగా, గతంలో టీఆర్ఎస్ పార్టీ భారత్ రాష్ట్ర సమితిగా మారిన నేపథ్యంలో తెలంగాణ జాగృాఎతిని భారత్ జాగృాఎతిగా మార్చారు కవిత. ఈ క్రమంలోనే భారత్ జాగృాఎతి కమిటీలను వేశారు. పలు రాష్ట్రాలకు కూడా కమిటీల బాధ్యులను ప్రకటించారు.

# ఉద్యోగుల పక్షపాతిని

● సమస్యలు పరిష్కరిస్తాం ● ఏకపక్ష నిర్ణయాలు తీసుకో ● ఎంసీహెచ్ఆర్డిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పదేళ్లుగా సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం రాలేదదని,ఆవేదన వినేవారు లేక ఇబ్బందులు పడ్డారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమస్యలు పరిష్కరించే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పొందు పరిచిందన్నారు. ఎంసీహెచ్ఆర్డీలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో సమావేశంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటిని పరిష్కరించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇన్నాళ్లు సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉన్నది, అధికారంలో ఉన్నది కేసీఆర్ కుటుంబమేనన్నారు. నిర్బంధాలతో పాలన సాగిస్తామనుకోవడం వారి భ్రమ, సమస్యలకు పరిష్కారం నిర్బంధాలు కాదు.. చర్చలే అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మీకు విశ్వాసం కల్పించడానికే మీతో చర్చలు జరిపాం.ఇప్పటికే మీ సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాం. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచితంగా విద్యుత్ ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిది.దీనిపై కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం.ప్రభుత్వ పాఠశాలల్లో కిందిస్థాయి సిబ్బందిని నియమిస్తాం.ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యోగుల తరవున ప్రాతినిధ్యం ఉండాలి.తెలంగాణ రాష్ట్రాన్ని ఏ ఒక్క రాజకీయ పార్టీ తామే సాధించామని చెప్పుకున్నా అది అసంబద్ధం.విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.రక్తం చిందించకుండా తెలంగాణ సాధించామని కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడుతారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి రక్తం చిందలేదేమో కానీ,తెలంగాణ కోసం కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి వారు రక్తాన్ని చిందించారు.శ్రీకాంతాచారి లాంటి వారు మాంసవు ముద్దలయ్యారు.తెలంగాణ బావు అని తనకు తానే చెప్పుకుంటుండు.. అలా చెప్పుకోవడానికి కనీస పోలిక ఉండాలి.

తెలంగాణ బావు సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్. తెలంగాణ ఆత్మను గౌరవించకపోతే సమాజం మనల్ని క్షమించదు. తెలంగాణలో ఆదాయం పడిపోయింది... ఆదాయం కోసం కేవలం లిక్కర్ పైనే ఆధారపడేలా కేసీఆర్ పాలన సాగింది. మొదటి తారీఖు ఉద్యోగులకు జీతాలు వేసినా మేం ప్రచారం కల్పించుకోలేదు.. మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ చేసాం.ఒక్కో చిక్కుముడిని విప్పుతూ ఉద్యోగాల భర్తీని ముందుకు తీసుకెళ్లాం. 11వేల పైచిలుకు ఉద్యోగాలతో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసాం.రోజుకు 18 గంటలు పని చేస్తూ పాలనను గాడిలో పెడుతున్నాం.మూడు నెలలు ఉంటది.. ఆరు నెలలు ఉంటదని కొందరు మాట్లాడుతున్నారు... తమాషా అనుకుంటున్నారా?మేం అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదు.ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం.పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండటం ఖాయం. ప్రతిపక్ష నాయకుడికి నేను విజ్ఞప్తి



చేస్తున్నా.ప్రజాస్వామ్యంపై గౌరవం, విశ్వాసం ఉండాలి..95శాతం మంది ఉద్యోగులు నిజాయితీగా పనిచేస్తున్నారు.సంఘాలపై కక్షగట్టి వాటిని రద్దు చేస్తే... ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. శాఖలవారీగా సంఘాలు ఉండాల్సిందే.మంత్రివర్గ ఉపసంఘం శాఖలవారీగా సమావేశం నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటుంది.సంఘాలతో చర్చించకుండా నిర్ణయాలు తీసుకోం. వివిధ శాఖల్లో ఉన్న 1100 మంది రిటైర్డ్ ఉద్యోగుల కొనసాగింపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. గవర్నర్ తో మాట్లాడి కోదండరాం సార్ ను శాసన మండలికి పంపుతాం.ఆయన ఎమ్మెల్సీగా ఉంటే శాసన మండలికి గౌరవం. ఉద్యోగుల డీఏతో పాటు ఇతర అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాంఅని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## గ్రేటర్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదుకు ఛాన్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు ఈనెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కొనసాగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ పత్రికలు, టీవీ న్యూస్ చానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు మరోసారి సభ్యత్వ నమోదు చేపట్టాలని ఇటీవల జరిగిన సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్ణయించిందని, ఈ మేరకు వారం రోజుల పాటు సభ్యత్వ నమోదు ఉంటుందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో పని చేస్తున్న జర్నలిస్టులు స్థానికంగా కనీసం ఐదేళ్లు పనిచేసిన సర్వీస్ ఆధారాలతో పాటు ప్రస్తుతం జర్నలిస్టుగా పని చేస్తున్నట్లు ధృాఎవీకరణ పత్రం (ఐడీ కార్డు, అక్రెడిటేషన్ కార్డు లేదా సంస్థ నుంచి అపాయింట్మెంట్ లెటర్) తో పాటు స్థానిక నివాస ధృాఎవీకరణ (ఆధార్ కార్డు లేదా గ్యాస్ బిల్, కరెంట్ బిల్లు), రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని వారు సూచించారు. వీటితో పాటు "ది గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ" లేదా "" పేరిట రూ.1050 బ్యాంకు డిమాండ్ డ్రాఫ్ట్(డీడీ) తీసి దరఖాస్తు ఫారానికి జత చేయాలని కోరారు. దరఖాస్తు ఫారాలు వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి దగ్గరలో ఉన్న టీవీ కాలనీ ఫేస్ 4, ప్లాట్ నెంబర్ 198లో గల సొసైటీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు లభిస్తాయని, అర్హులైన జర్నలిస్టులు సభ్యత్వానికి కావలసిన సర్వీస్ ఆధారాలు, డీడీ తీసుకుని వచ్చి దరఖాస్తు నింపి సమర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 9100933723, 9393353519 లను సంప్రదించాలని కోరారు.

# ఎన్డీఏ ప్రభుత్వ పనితీరుపై ప్రచారం చేయాలి

● ఆర్థిక వ్యవస్థను చక్కబెట్టిన ఘనత మోడీనే
● మేధావులతో సమావేశమైన ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్ ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఖర్ఖానాలో మేధా వులతో సమావేశం నిర్వహించారు. తెలంగాణకోసం ఫైట్ చేసినవాడిని, ఇప్పుడు మీ సమస్యలకోసం ఫైట్ చేయడానికి వచ్చానని, ఒకప్పుడు హైదరాబాద్ లో ఏ షాపుకి పోయినా మెటల్ డిటెక్టర్స్ ఉండేవి. అనేక రక్తపు మరకులు చూసాం. మోదీ గారిపాలనలో ఇప్పుడు అలాంటి సంఘ టనలు లేవన్నారు. రైల్వే స్టేషన్ లను ఏపోర్ట్ మాదిరిగా



తీర్చిది ద్దుతున్నారనీ, స్వాతంత్రం వచ్చినప్పుడు నుండి 2014 వరకు ఎన్ని నేషనల్ హైవేలు వేశారో 2014 నుండి 2024 వరకు అన్ని కిలోమీటర్ల నేషనల్ హైవే లు వేశారన్నారు. అప్పుడు రోజుకు 11 కిలోమీటర్లు రోడ్లు వేస్తే, ఇప్పుడు రోజుకు 28 కిలోమీటర్లు రోడ్లు వేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో వేసిన ఫ్లై ఓవర్ లు అన్నీ కేంద్రానిధులతో వేస్తున్నావే. దేశంలో రెండు చట్టాలు ఉంటే 65 ఏళ్లు ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు. దాన్ని మార్చే సాహసం చెయ్యలేదు. కానీ మోదీ 370 ఆర్టికల్ రద్దు చేసి కాశ్మీర్ ను స్విట్జాండ్ లా అభివృద్ధి చేస్తున్నారు. పాకిస్థాన్ లోని బలుచిస్థన్ భారత్ లో కలపాలి అని అడుగుతున్నారు. మోదీ భారతదేశాన్ని సుస్థి రమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారు. ప్రపంచంలో మూడవ స్థానంలోకి తీసుకురావడానికి మళ్లీ ఓటు వేయమని మిమ్మల్ని అడుగుతున్నారు. విదేశీయుల చేతిలో ధ్వంసం అయిన అయోధ్య రామమందిరం ను నిర్మాణం చేసి భారత సంస్కృాఎతి సంప్రదాయాలు కాపాడిన వ్యక్తి మోదీ అని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా నేను భారతీయున్ని అని గర్వంగా చెప్పుకునే స్థాయిలో గుర్తింపు తెచ్చిన వారు మన నరేంద్ర మోడీ. అభివృాఎద్ధి చేస్తా అని మోదీ మొన్న పఠాన్ చేరు మీటింగ్ లో చెప్పారు.

Muthoot Money

GOLD AUCTION NOTICE

GSTN - 33AABCM5816A1Z2

Registered Office: Muthoot Money Limited, Corporate office, #3-6-2/1/1, 3th Floor, Grandpa's Royal Mansion, Hyderabad, Telangana 500029

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో 18.03.2024, 10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

2 వ వేలం తేదీ: 20.03.2024, 10:00 AM, వేలం జరుగు చిరునామా: MUTHOOT MONEY LTD,HOUSE NO: 5-11-1134/B,NEAR BUS STAND,PEGADAPALLY 'X' ROAD,HANMAKONDA, WARANGAL - 506 009

HANUMAKONDA PEGADAPALLY X ROAD(0025) : MHL-52,MHL-24

Note: Customers can release the gold ornaments before the auction date (18.03.2024).
Note: Bidders are requested to produce Identity Card / Pan Card No./ GST Certificate. (Incase Registered Dealers) Successful bidders should transfer the full auction amount by RTGS

Place : WARANGAL
Date : 11.03.2024

For Muthoot Money Limited,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad – 62

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 11 మార్చి 2024

suryaeditpage@gmail.com

# కాణ్వ వంశం, శాతవాహన వంశం బ్రాహ్మణ రాజులు-2 & 3



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

## కాణ్వ వంశం

శుంగ వంశపు చివరి రాజు దేవభూతి. అతడి మంత్రి వాసుదేవుడు. అతడికి రాజ్య కాంక్ష ఎక్కువ. భోగలాలసుడైన దేవభూతిని, వాసుదేవుడు అంతఃపుర దాసీ పుత్రికతో హత్య చేయించాడు. తరువాత సింహాసనాన్ని ఆక్రమించుకొని కాణ్వ వంశాన్ని స్థాపించాడు.
వాసుదేవుడు కణ్వ మహర్షి వంశానికి చెందిన వాడు. కణ్వ మహర్షి వల్ల వాసుదేవ మంత్రి గోత్రం కాణ్వ గోత్రంగానూ, వంశం కాణ్వాయన వంశంగానూ ప్రసిద్ధికెక్కింది. కాణ్వ వంశానికి చెందిన నలుగురు రాజులు మగధ సామ్రాజ్యాన్ని పాలించారు. వారిలో వాసుదేవుడు 9 సంవత్సరాలు, భూమిపుత్రుడు 14 సంవత్సరాలు, నారాయణ 12 సంవత్సరాలు, సుశర్మ 10 సంవత్సరాలు పాలించారు.
ఈ రాజులంతా అనేక మంది మాండలిక రాజులను, అన్య రాజవంశీయులను తమ సామంతులుగా చేసుకొని ధర్మబద్ధంగా పాలన చేసినట్లు చరిత్ర తెలియచేస్తున్నది. కొంత కాలానికి ఆంధ్ర శాతవాహన వంశ ప్రభువులు వీరిని జయించి మగధ రాజ్యాన్ని ఆక్రమించి పాలించారు. ఆంధ్ర శాతవాహనుల రాజు కాణ్వాయన వంశం వారినే కాకుండా శుంగ వంశానికి చెందిన రాజులందరినీ ఓడించి రాజ్యాన్ని ఆక్రమించినట్లు చారిత్రిక ఆధారాలున్నాయి. శుంగ వంశపు రాకుమారులు బలహీనుల గుటవలన కాణ్వాయన వంశీయులు వారిని నామ మాత్రపు ప్రభువులుగా లెక్కించి, రాజ్య పాలనా వ్యవహారాలను చేజిక్కించుకొని, చివరికా వంశాన్ని నిర్మూలించారు.
శుంగ వంశపు 112 సంవత్సరాల రాజ్యపాలనలో చివరి 45 సంవత్సరాలు కాణ్వ వంశీయుల పాలన ఇమిడి వున్నది. శుంగ వంశపు రాజులలో చివరి వారు నామ మాత్రపు ప్రభువులైనందున కాణ్వ వంశపు అమాత్యులు సమస్త పాలనాధికారం కలిగి వుండేవారు. కాణ్వ వంశపు మొదటి రాజైన వాసుదేవుడి కాలంలో శుంగ వంశీయులు విదిశ రాజ్యాన్ని చిన్న-చిన్న భాగాలుగా చేసి పాలించేవారు. కాణ్వ వంశీయులు శుంగ వంశీయుల చిన్నచిన్న రాజ్యాల జోలికి పోలేదు. శుంగ వంశ పాలనానంతరం కాణ్వాయనులు క్రీస్తుపూర్వం 76 నుండి, క్రీస్తుపూర్వం 30 వరకు 45 సంవత రాలు మగధ రాజ్యాన్ని పాలించారు.
కాణ్వాయన వంశీయుల తరువాత క్రీస్తు శకం మొదటి, రెండు శతాబ్దాలు భారతదేశాన్ని శాతవాహనులే చక్రవర్తులుగా పరిగణించబడ్డారు. వారు అజేయులై అనేక రాజవంశాలను రూపుమాపి, మగధ సామ్రాజ్యాన్ని జయించి, సువిశాల భారత భూభాగాన్ని పాలించారు. కాణ్వ వంశం అంతరించిన తరువాత గుప్త సామ్రాజ్య స్థాపన వరకు మగధ రాజ్య చరిత్ర అనిశ్చితంగా వున్నది. ఆ సమయంలోనే శాతవాహనులు విజృంభించి మగధను ఆక్రమించి భారతదేశ చక్రవర్తులయ్యారు. శాతవాహన చక్రవర్తులలో గౌతమీపుత్ర శాతకర్ణి అమితమైన బలపరాక్రమ సంపన్నుడు.

## శాతవాహన వంశం

దక్షిణాపథానికి మజోజ్వల చరిత్రను అందించినవారు శాతవాహన వంశీయులు. భారతదేశ మహోన్నత చరిత్రకు శ్రీకారం చుట్టిన శాతవాహనులు ఆంధ్రుల కీర్తి చంద్రికలను దిగ్దిగంతాలకు వ్యాపింప చేశారు. ఈ వంశీయులు అసహాయ శూరులు, అరివీర భయంకరులు. శాతవాహనులు ఆంధ్రులు-తెలుగువారు. వీరి తొలి నివాసం కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాల ప్రాంతం. ఇది తొలి శాతవాహనుల గణతంత్ర రాజ్యంగా వుండేది. క్రమంగా ఆంధ్రులు గణతంత్ర రాజ్య వ్యవస్థ నుండి ఎదిగి రాజ్యాలను స్థాపించుకొనే స్థితిని పొందారు. శాతవాహనుల రాజధానీ నగరం అమరావతి, ధాన్యకటకం, ధనకటకం, దాన్యవాటి అని నామాంతరం పొందింది. మహారాష్ట్రలో వున్న పిష్టపురం లేక పైఠాన్ నగరం శాతవాహనుల ముఖ్యమైన రాజధాని నగరంగా వుండేది. శాతవాహనులు తెలుగు వారైనందువల్ల తెలుగు దేశంతో వారికి ఘనిష్ట సంబంధం వున్నది. మహారాష్ట్రలో వీరు రాజ్యాన్ని వ్యాపింపచేసిన తరువాత అనేక రాజ్యాలను జయించి సార్వభౌమాధికారం వహించారు.




శాతవాహన వంశీయులు అశ్వగణానికి చెందినవారు. వీరి చరిత్ర రచనలో పురాణాలు ఆధారంగా వున్నాయి. మత్స్య పురాణం, వాయు పురాణం ప్రకారం శాతవాహన వంశీయులు 30 మంది రాజులు 400-450 సంవత్సరాలు పాలించినట్లు పేర్కొనబడింది. వీరిలో ఎక్కువ కాలం పాలించిన వారిలో సిముకుడు (శ్రీముఖుడు), రెండవ శాతకర్ణి, పులోమావి, గౌరకృష్ణ-ఆరిక్తవర్మ, శివస్వాతి, గౌతమీపుత్ర శాతకర్ణి, రెండవ పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి వున్నారు. ఈ రాజన్యులలో హాల శాతవాహన చక్రవర్తి గొప్పకవి. సంస్కృత, ప్రాకృత భాషలను ఆదరించాడు. ఆయన ఆస్థానాన్ని అలంకరించిన వారిలో కవులైన కుమారిల, శ్రీపాలితులు ముఖ్యులు. గాథాసప్తశతి ఈయన కాలంనాటిదే. ఈ గ్రంథం శాతవాహనుల కాలంనాటి స్థితిగతులను తెలియచేస్తుంది. అలాగే శాతవాహనుల కాలంనాటి ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి నాణేలు ప్రధానపాత్ర వహిస్తున్నాయి.
శాతవాహన వంశానికి మూలపురుషుడు శ్రీముఖుడు. ఇతడి తండ్రి శాతవాహనుడు. శ్రీముఖుడు కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాల ప్రాంతంలో గణతంత్ర రాజ్యపాలకుడిగా వుండి, అశోక చక్రవర్తి మరణానంతరం స్వతంత్రుడై, విశాల సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని పాలించాడు. ఇతడు రాజకీయ చతురుడు. పరాక్రమోపేతుడు. క్రీస్తుపూర్వం 231 లో చుట్టుపక్కల రాజ్యాలను జయించి శాతవాహన రాజ్యాన్ని విస్తరించాడు. శ్రీముఖుడు ఆంధ్రదేశ భూభాగాలను జయించిన తరువాత మహారాష్ట్రలో వున్న మహారథుల రాజ్యాలను జయించాడు. ఆంధ్రదేశ భూభాగాలను సమైక్యపరచి విశాల సామ్రాజ్యాన్ని స్థాపించి, ఆంధ్రజాతికొక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరిచాడు. క్రీస్తుపూర్వం 208 వరకు పాలించాడు.
సుమారు 24 సంవత్సరాలు పాలించిన శ్రీముఖుడి అనంతరం ఆయన జ్యేష్ట కుమారుడు చిన్నవాడైనందున సోదరుడు కృష్ణశాతకర్ణి రాజయ్యాడు. ఇతడు క్రీస్తుపూర్వం 208 నుండి క్రీస్తుపూర్వం 198 వరకు పాలించి అన్నగారి కొడుకు మొదటి శాతకర్ణికి రాజ్యాన్ని అప్పగించాడు. ఇతడు దేశమందున్న సమస్త రాజన్యులను జయించి రాజసూయ యాగం చేశాడు. దక్షిణాపథంలో వున్న రాజులను జయించిన తరువాత ఉత్తర భారతం మీద దండెత్తి మగధ రాజైన పుష్యమిత్రుడిని ఓడించిన ఖారవేలుడి మీద విజయం సాధించాడు. అతడికి రాజ్య పాలనలో, వైదిక మాట ఉద్ధరణలో, యజ్ఞయాగాదుల నిర్వహణలో మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన అతడి భార్య రాణీ దేవీ నాగానీక సహకరించేది. శాతకర్ణి చిన్న వయస్సులోనే మరణించాడు. ఇతడి పాలనాకాలం క్రీస్తుపూర్వం 198-179.
శాతకర్ణి మరణానంతరం పూర్ణోత్సంగుడు రాజయ్యాడు. శాతకర్ణి కుమారులు నలుగురు వారిలో వారు కలహించుకుంటూ ఉన్నందువల్ల ఖారవేలుడు శాతవాహన రాజ్యం మీద దండయాత్రలు చేశాడు. స్కందస్తంబి క్రీస్తుపూర్వం 161 లో శాతవాహన రాజ్య సింహాసనం అధిష్టించి 18 సంవత్సరాలు పాలించాడు.
స్కందస్తంబి తరువాత రెండవ శాతకర్ణి క్రీస్తుపూర్వం 143 లో రాజై సుదీర్ఘ కాలం, 56 సంవత్సరాలు రాజ్యం ఏలాడు. ఇతడు గొప్ప విజేత. అరివీర భయంకరుడు. ఖాలవేలుడు ఆక్రమించిన శాతవాహన రాజ్య భూభాగాలను ఇతడు తన సామ్రాజ్యంలో చేర్చాడు. మగధ, కళింగ రాజ్యాలను ఆక్రమించి చక్రవర్తి బిరుదు తెచ్చుకున్నాడు రెండవ శాతకర్ణి. ఇతడు క్రీస్తుపూర్వం 86 వరకు పాలించాడు.
రెండవ శాతకర్ణి మరణానంతరం లంబోదరుడు శాతవాహన రాజ్యాధిపతై 18 సంవత్సరాలు పాలించాడు. ఇతడు సమర్థుడైన రాజు కానందున పలువురు స్వతంత్రులయ్యారు. లంబోదరుడు క్రీస్తుపూర్వం 68 వరకు పాలించాడు. లంబోదరుడి తరువాత వరుసగా అపీలకుడు, మేఘస్వాతి, స్వాతి శాతకర్ణి, స్కందస్వాతి, మృగేంద్ర స్వాతికర్ణ, కుంతల శాతకర్ణి, స్వాతి వర్ణ, పులోమావి, గౌరకృష్ణుడు, హాలశాతవాహనుడు, మందూలకుడు, పురేంద్రసేన, సుందర శాతకర్ణి, చకోర శాతకర్ణి, శివస్వాతి మున్నగువారు క్రీస్తుపూర్వం 86 నుండి క్రీస్తు శకం 104 వరకు పాలించారు.
ఆ తరువాత క్రీస్తుశకం 104 లో గౌతమీపుత్ర శాతకర్ణి సింహాసనం అధిష్టించి సుమారు 21 సంవత్సరాలు పాలించాడు. శాతవాహన కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసిన రాజులలో గౌతమీపుత్ర శాతకర్ణి అగ్రగణ్యుడు. ఆయన సింహాసనం అధిష్టించేనాటికి శాతవాహన రాజ్యం చిన్నదిగా వుండేది. గౌతమీపుత్ర శాతకర్ణి తల్లి గౌతేమీ బాలశ్రీ. ఆమె వీరమాత. అతడు వేయించిన శాసనాల ద్వారా ఆయన బలపరాక్రమాలు, విజయాలు, పాలించిన రాజ్యాల పేర్లు తెల్సుకోవచ్చు. గౌతమీపుత్ర శాతకర్ణి ఏక బ్రాహ్మణ బిరుదాంకితుడు. క్షత్రియ దర్పం అతడిలో వున్నది. అసిక, ఆశ్మక, ములక, విదర్భాది రాజ్యాలను జయించినవాడు.
గౌతమీపుత్ర శాతకర్ణి మహాసామ్రాజ్య నిర్మాత. పతనావస్థలో వున్న శాతవాహన వంశ ప్రతిష్టను ఇతడు ఉద్ధరించాడు. ఈయన పూర్వీకులు కోల్పోయిన అనేక ప్రాంతాలనే కాకుండా, అనేక రాజ్యాలను జయించాడు. రాజ్యంలో చక్కటి పాలనా వ్యవస్థను నెలకొల్పాడు. ప్రజానురంజకంగా పాలన చేశాడు. ఇతడు దృఢకాయుడు. స్ఫురద్రూపి. బ్రాహ్మణులను ఆదరించి వేదవిద్యలను ప్రోత్సహించాడు. గౌరవించాడు. ఇతడి పాలనాకాలంలో శాతవాహన సామ్రాజ్యం సమున్నత స్థితిలో వుండేది. తెలుగువారి కీర్తి దిగంతాలకు వ్యాపించింది. గౌతమీపుత్ర శాతకర్ణి క్రీస్తుశకం 125 వరకు పాలించాడు.
గౌతమీపుత్ర శాతకర్ణి అనంతరం వరుసగా రెండవ పులోమావి, మూడవ పులోమావి, శివస్కంద, యజ్ఞశ్రీ శాతకర్ణి, విజయ శాతకర్ణి, చంద్రశ్రీ, నాల్గవ పులోమావి క్రీస్తుశకం 219 వరకు రాజ్యపాలన చేశారు. చంద్రశ్రీతో శాతవాహన వంశపు ప్రధానశాఖ అంతరించి పోయింది. శాతవాహన వంశపు చివరి ప్రభువులు అంతఃకలహాలతో విడిపోయి వివిధ ప్రాంతాలలో చిన్న-చిన్న రాజ్యాలను స్థాపించుకొని పాలించారు.
శివమకసద శాతకర్ణి నాల్గవ పులోమావిని ఓడించి, తరిమికొట్టి, ధాన్యకటక రాజ్యాన్ని ఆక్రమించి, పాలించాడు. అయితే ఇతడు ఎక్కువకాలం పాలించలేక పోయాడు. మహాశక్తిమంతుడు, బలపరాక్రమోపే తుడు, ఇక్ష్వాకు వంశేయుడు అయిన శాంతమూల మహారాజు విజయపురిలో శాతవాహనుల సామంతరాజుగా వుంటూ, ధాన్యకటకం మీద దండెత్తి, శివమకసద శాతకర్ణిని ఓడించి, రాజ్యాన్ని ఆక్రమించి, విజయపురి రాజధానిగా క్రీస్తుశకం 225 లో ఇక్ష్వాకు రాజ్యాన్ని స్థాపించాడు. ఇంతటితో శాతవాహన రాజ్యం అంతరించి పోయింది.
**(స్వర్గీయ బిఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)**

# చెరసాల - గజమాల



చిల్లర దొంగ కు చెరసాల
గజదొంగ మెడలో గజమాల
జేబు కొడితే బేడీలు
ఖజానా కొల్లగొడితే జేజేలు
నేరాన్ని బట్టీ శిక్ష కాదోయ్!
అధికార కేంద్రానికి దూరాన్ని బట్టీ
రక్ష కలదోయీ.

– డా. డి.వి.జి.శంకర రావు ,
మాజీ ఎంపీ, పార్వతీపురం.
94408 36931.

# ఒక్క రోజు మత్తుకు దూరంగా..



బలం , బలహీనత
ఇరు మోహరింపుల మధ్య
సామాన్యుడి ఊపిరి
ఓటు చేతిలో మాత్రమే ఉంది.
గతం గుండె గాయాలను
నుదుటి వ్రాతలో తర్జుమా చేస్తేనే
బతుకు ఎజెండాకు
ఏ జెండా ఎంత దగ్గరో తెలుస్తుంది..
ఎవరి రక్తాన్ని వారికే రుచిగా మార్చే
కొత్త శైలిలో కథం తొక్కుతుంది రాజకీయం
నీ కళ్ళు, కల జాగ్రత్త....
నీ కథ, నీ పాత్ర భద్రం...
ఎన్నికల వేళ మెలుకువగా
కొద్దీ మెళకువ పాటించు...
ఈ ఒక్క రోజు మత్తుకు దూరంగా
నిజానికి దగ్గరగా ఉండు....
నీ బలాన్ని వృధా చేయకుండా
నీవు బలి కాకుండా
నిజం వైపు అడుగులు వేస్తూ
నిన్ను నీవు కాపాడుకో....

....చందలూరి నారాయణరావు
9704437247

# ఆఖరిక్షణం




ఇప్పుడు నిజం
మరుక్షణం లుప్తం

క్షణక్షణానికి తగ్గుతుంది
ఆయుక్షీణం

ఈ క్షణంలోనున్న జీవితం
రేపేమౌతుందో లేదో
తెలియని క్షణం

ఇప్పటికిప్పుడే ఆయువు
తీరినా తీరొచ్చు
ఇది తథ్యం

నుదుటిరాతను తప్పించలేము
ఇదే సత్యం
ఆయువుకి ఆఖరిక్షణం

ఇదే జీవిత పరమార్థం

ఉన్న జీవితంలో
మంచిని చేద్దాం

– నాగముని. యం
9490856185

# "వారసుడొచ్చాడు"



నాన్న రెక్కల చప్పుడు
గుండెతో వింటున్నాడేమో
నాన్న చెమట చుక్కల స్పర్శ
తన లేత చేతుల్లో చిక్కిందేమో
ఆ పొలం గట్టు లోపల
నాన్న కౌగిలింత దొరికిందేమో
ముక్కుపచ్చలారక ముందే
మట్టి పూసుకుని మొలకెత్తాడు...!!
పురుగు మందు డబ్బాలకో
ఊరిబయట చెట్టు కొమ్మలకో
పూరి పాకల్లోని దూలాలకో
రైతు జ్ఞాపకాలు వ్రేలాడుతున్నా
దేశానికి వెన్నుముకంటూ
పక్కటెముకలు విరిచేస్తున్నా
తన జీవితమూ నాన్న లానే
మట్టి వాసనకే సొంతమంటూ
దుక్కి దున్నిన నేల మీద
ఎదుగుతున్న మొక్కలా నిలబడ్డాడు..!!
అప్పులు ఆకలిదప్పులు
తనతో పాటు పెరుగుతున్నా
ఆస్తిపాస్తుల చిరునామా
తరతరాలుగా దొరకనంటున్నా
ఆకలి తీర్చడమే తెలిసిన
అమ్మతనపు రైతన్నకు
వారసుడై వచ్చేస్తున్నాడు
తన జీవితకాల పోరాటానికి
ఊపిరి పోసుకున్న మట్టి ముద్దలా...!!

యు.ఎల్.ఎన్.సింహా
7702280542

# దేశమా నీకు ఇదే వందనం



గాంధీగారు మూడుకోతుల
సామెతను చెప్పారు
ఆ సామెతను మా ఊరి
ప్రజలు మరచిపోయారు.
మా మా ఊరి ఎన్నికల
అధికారులు గుర్తుంచుకొన్నారు.
ఎన్నికల సమయంలో మా ఎన్నికల
అధికారులు, దొంగఓట్ల గురించి
మాట్లాడారు.
ఓటుకు నోటు ఇస్తున్నారని
చెబుతున్నా వినరు.
దొంగఓట్లు వేసేవారిని చూడరు.
ఆ మూడు కోతులు చూపిన మార్గంలో
మా ఊరి ఎన్నికల అధికారులు నడు-
స్తున్నారు.
అందుకే మా ఊరిలో ఎన్నికలు
ప్రశాంతంగా జరుగుతుందంటున్నారు

– ఓట్ర ప్రకాష్ రావు ,
09787446026

# మస్తిష్కంలో మట్టి ముద్దలు



అదేమిటో !
మసక బారిన చరిత్రకు
క్రొత్తగా నగిషీలు చెక్కుతున్నారు.
అవాస్తవాలకు
వాస్తవాలనే ముసుగులు
తొడిగేస్తున్నారు.
రక్తపు మరకలతో
నిండిన పుటలు తొలగిస్తూ
శాంతి సౌభ్రాతృత్వం
సమానత్వం అనే
కొత్త రంగుల పుటలు
జత చేస్తున్నారు.
చడీచప్పుడూ లేకుండా.
అస్పృశ్యత
అంటరానితనం..
అనే పదాలను తొలిగిస్తున్నారు.
ఎవరు గమనించకుండా.
అయినా,
మరక తొలగడం లేదు.
కుత్తుకలు తెగనరికిన కత్తి
కోసల నుండి రక్తపు చుక్కలు
పుటలపై జారుతూనే ఉన్నాయ్.
క్షతగాత్రుల కంఠశోష
పుటల మధ్య నలిగి పోతున్నది .
౹ాదశాబ్దాలు
కాలగర్భంలో
కలిసి పోతూనే ఉన్నాయ్.
ప్రతి కవి తన వారి ఉనికి కోసం
శ్రమిస్తూ చరిత్రను తిరగ వ్రాస్తున్నాడు.
కొత్త చరిత్రలో తనవారే ప్రథమ పురుషులు

# ఈ దేశం బాగుపడాలంటే !



నిరుపేద లెవ్వరూ నటించరు
నటించేది రాజకీయ నాయకులు మాత్రమే!
వీరి నటనకు ఎన్ని అవార్డులు ఇచ్చినా మాత్రం
సరిపోదుఈ దేశంలో ప్రజా సేవ వూరకే రాదు
కోట్లు కుమ్మరిస్తే గానీ అసెంబ్లీలో టికెట్
దొరకదు
ప్రజా సేవ అక్షరాల రూపంలో
పేపర్లలో కనపడుతుంది కానీ
నిజంగా జరిగేది మాత్రం వాస్తవానికి విరుద్ధం
పాపం ప్రజా ప్రతినిధులు ఏమి చెయ్యగలరు?
వోటుకు నోటు ఇవ్వందే పని జరగడం లేదు
వోటుకు ఐదు పది వేలు ఇచ్చి ఎలా కొనగలుగు
తున్నారో మిలియన్ డాలర్ ప్రశ్న?
ప్రలోభాలతో దొంగ వాగ్ధానాలు చేసి వోటర్లని
లోబరచుకొని ఐదేళ్ళు అధికార పీఠం ఎక్కాలి
ఖర్చు పెట్టినదంతా వడ్డీ తో సహా రాబట్టాలి
మనుషుల రక్తం పీల్చి పిప్పి చెయ్యాలి
అవును ..ప్రజా సేవ వూరకే రాదు గదా!
డబ్బులు ఆకాశం నుండి వూడిపడవు!
నిన్న పాలు అమ్ము కొన్నోడు , బర్రెలు తోలు
కొన్నోడుగొర్రెల్ని మేపుకొంటున్నోడు
పదవ తరగతి ఫైల్ అయినోడు ,
అక్షరం ముక్క సరిగా పలక లేనోడు ,
బజార్ల బేకార్ లెక్క తిరుగుతున్నోడు
వెయ్యి కోట్లు ఎలా సంపాయించాడు?
నీ పేరిట, నీ బేనామీల పేరిట పెద్ద పెద్ద
మాల్స్ , సినిమా హాళ్ళు , విద్యా సంస్థలు ,
హొటళ్ళు , కార్పొరేట్ కంపెనీలు , ఫార్మ్
లాండ్స్ ఎక్కడ నుండి వచ్చాయి బిడ్డా?
గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పు?
అవినీతి సొమ్ముతో నీకు రాజ యోగం పట్టింది
ప్రజా సేవ మరచి నీ స్వార్థానికి పని చేశావు!
ఈ దేశం లో ప్రశ్నించలేని ప్రజలు ఉన్నంత
వరకూమీరు ప్రజల్ని దోచేస్తూ ఉంటారు
ప్రజలకి కుక్క బిస్కట్లు వేసి
మీరు బంగారు బిస్కట్లు దాచు కొంటారు
అవును...మాకు తెలీక అడుగుతాము
ఎన్ని తరాలకు మీరు ప్రజా ధనాన్ని దోచి
దాచుకొంటారు?
ప్రజలారా! వోటు వేసే ముందు ఆలోచించండి
పని చేసే నిస్వార్థ పరులు కావాలా?
పని చెయ్యని అవినీతి ప్రజా కంటకులు
కావాలా?
ఈ దేశం బాగు పడా లంటే ఏమి చెయ్యాలో
మీరే చెప్పండి?

వారణాసి భానుమూర్తి రావు
26.02.2024

# మస్తిష్కంలో మట్టి ముద్దలు

సమాజంలో మహిళ అంటే వీధిలో మొక్క
అమ్మ అక్క చెల్లి అమ్మమ్మ నానమ్మలు
మన జీవితాలతో మమైకం అయిన మహిళలు
అంటే పెరట్లో మొక్కలు
అమ్మ కంటికి రెప్పలా పెంచుతుంది
అమ్మకు తోడు అమ్మమ్మ నాయనమ్మో
మనపై ఓ కన్నేసి ఉంచుతారు
అక్క మరో అమ్మై మన ఆలనా పాలనా చూస్తుంది,
చెల్లి సదా మన సేవలో తృప్తి చెందుతుంది
చూశారా సంఘంలో ఓ మగ మహరాజుగా
వెలగాలంటే
ఇంతమంది తోడ్పాటు అవసరం
వారందరూ మహిళలే

కాస్త యవ్వనంలో అడుగు పెట్టంగనే
సహధర్మచారిణిగా ఎక్కడో పెరిగిన ఓ మహిళ
మెట్టినింట అడుగు పెడుతుంది
"కార్యేషు దాసి, కరణేషు మంత్రి
భోజ్యేషు మాత, శయనేషు రంభ"
అన్న నానుడి ప్రకారం
అన్నీ తానై జీతం లేని పనిమనిషిగా సేవలందిస్తుంది
అంతా బాగుంటే జీవితం హాయిగా సాగుతుంది

ఓ కొత్త మనిషితో జీవితం ఓ కొత్త పరిసరాలు
పెత్తనాల అత్తయ్య, సాదింపుల ఆడపడచులు
అనుమాన జాడ్యపు భర్త, అప్పుల సంసారం
ఇలా నరకంలో కాపురం చేసే మహిళలు లేకపోలేదు,
ఎవరు వీరిగోడు వినేది, అలసి విసిగి వేసారి
అసువులుబాసిన అభాగ్యులు ఎందరో
ఈ అభాగ్యుల్లో మన అక్కో చెల్లో ఉండొచ్చు

అగ్ని సాక్షిగా పెళ్ళాడి పిల్లల్ని కని
ఏవో సాకులతో విడాకులిచ్చే ప్రముఖులు
అలా చేసి సమాజంలో నాయకులుగా
ఊకదంపుడ ఉపన్యాసాలిచ్చి
చప్పట్లు కొట్టించుకొనే ప్రముఖులు

అష్ట కష్టాలకోర్చి పెంచి పెద్దచేసి
వృద్ధాప్యంలో ఆసారా ఆశించిన తల్లుల్ని
వృద్ధాశ్రమంలో వేసే సుపుత్రులు
ఇలా సమాజంలో
మహిళల కష్టాలు కోకొల్లలు
కొన్ని కష్టాలకు సాటి మహిళలలు
కూడ కారణమే

అరాచకాలకు మూలాలను శోధించి చర్యలుతీసుకొనే
ప్రభుత్వాలు ఏవి?
విచ్చలవిడిగా సారా అమ్మకాలు
సెల్ ఫోన్ తెరిస్తే బూతు బొమ్మలు
ఇవన్ని నియంత్రించలేని చేతకాని ప్రభుత్వాలు
నోటుకో సారాకో ఓటువేసే జనాలు
నత్తనడక నడిచే న్యాయస్థానాలంటే
నమ్మకం పోయిన అభాగ్యులు

కేవలం చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లవల్లనో
మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సాహించడతోనో
సైన్యంలో మహిళలకు స్థానం కల్పించడంతోనో
సమస్యలు తీరవు
మన దేశాన్ని ఏకంగా పదిహేనూ సంవత్సరాలు
ఓ మహిళ పాలించింది
అయినా సమస్యలు తుమ్మ మొక్కల్లా
మొలకెత్తుతునే ఉన్నాయి

వీటన్నిటికి పరిష్కారం
కఠినమైన క్రమశిక్షణతో పిల్లల పెంపకం
సత్వర న్యాయం చేసే న్యాయ వ్యవస్థలు
విడాకులు కోరుకునేవారికి
పునర్వివాహానికి అనర్హత
ఎన్నికలలో పోటీచేయడానికి అనర్హత
ఉద్యోగాలనుండి తొలగింపు
చరాస్థిలో విడాకులిచ్చిన మహిళలకు
సగభాగం హక్కు
ఉద్యోగి అయితే జీతంలోను వ్యాపారి అయితే
ఆదాయంలోను కొంత శాతం తల్లికి కేటాయింపు
వితంతువుకు ఉద్యోగ కల్పన
వితంతు వివాహాలకు ప్రోత్సాహకాలు
ప్రతి మహిళాదినోత్సవం
మార్పులకు నాంది పలకాలి
ఇవే మనం మహిళలకిచ్చే కానుక
మహిళాదినోత్సవ శుభాకాంక్షలతో...

డా వి.డి.రాజగోపాల్
9505690690,9966900045

# పుస్తకం




నిరాశా – చీకటి
నువు కూరుకుపోయున్నపుడు :
నీకు కోటి కిరణాల ఆశాజ్యోతి....
నిస్పృహ – సుడిగుండం
నువు కొట్టుమిట్టాడుతున్నపుడు :
నీకు శత కోటి అవకాశాల పునరుజ్జీవ కాంతి....
ఆ పుస్తకం – సమాజాన్ని చదివేందుకు,
సమాజాన్ని చదివినందుకు,
నిన్ను నీవు చదువుకునేందుకు...

– అశోక్ గుంటుక 9908144099

## సనంద్ ఫెసిలిటీ నుండి 1 మిలియన్ కార్లను ఉత్పత్తి చేసిన టాటా మోటార్స్

సనంద్, : టాటా మోటార్స్, భారతదేశంలోని ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు, గుజరాత్లోని సనంద్ ఫెసిలిటీ నుండి 1 మిలియన్ కార్లను విడుదల చేసింది. దీనితో దాని తయారీ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నందుకు గర్వంగా ఉంది. ఈ ల్యాండ్మార్క్ అచీవ్మెంట్ వినియోగదారుల ఆనందాన్ని పెంచే అత్యున్నత ఉత్పత్తులను డెలివరీ చేయడం కోసం నిరంతరం ఆవిష్కరణలు చేయడం పట్ల టాటా మోటార్స్ నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ మైలురాయిని చేరుకోవడంలో కీలక పాత్ర పోషించిన సనంద్ ఫెసిలిటీ బృందం కృషి మరియు అంకితభావాన్ని కూడా ఇది ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా శైలేష్ చంద్ర, మేనేజింగ్ డైరెక్టర్, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మాట్లాడేతూ మా సనంద్ ప్లాంట్ నుండి 1 మిలియన్ కార్లను విడుదల చేయడం మాకు చాలా గర్వంగా ఉంది. మార్కెట్ అవసరాలకు తక్షణమే ప్రతిస్పందించడం ద్వారా భారతదేశంలో మా వృద్ధి కథనాన్ని బలోపేతం చేయడంలో ఈ ఫెసిలిటీ కీలకమైనది. ఈ విజయం మేము మన కోసం ఏర్పరచుకున్న ఉన్నత ప్రమాణాలకు మరియు మా కస్టమర్ల పట్ల మనకున్న నిబద్ధతకు నిదర్శనం. మా అంకితభావంతో చేసిన కృషి ఫలితంగా ఉత్పత్తి పరిశీలన పెరిగింది మరియు ఈ మైలురాయి వినియోగదారుల మధ్య మా ఆఫర్ల విస్తృత ప్రజాదరణకు నిదర్శనం.




## నివేశక్ నారీ 2024 ప్రారంభించిన మోతీలాల్ ఓస్వాల్



ముంబై, మార్చి 2024: మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ నివేశక్ నారీ 2024ను ప్రారంభించడం పట్ల గర్వంగా ఉంది, ఇది అంతర్జాతీయ మహిళా దినోత్సవంతో కలిసి ఆవిష్కరించబడిన ఒక మైలురాయి చొరవ, మహిళలకు పెట్టుబడి పెట్టడాన్ని నిర్వ్యం చేయడం, ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం మరియు ఆర్థిక మార్కెట్లలో క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించండి. నివేశక్ నారీ 2024ని జరుపుకోవడానికి, మోతీలాల్ ఓస్వాల్ సోషల్ మీడియాపై తీవ్ర ప్రభావం చూపుతూ ఫైనాన్స్ క్యాపిటల్ మార్కెట్లలో సుమారు 10 మంది ప్రముఖ మహిళలను ఆహ్వానించారు; ఈ చొరవలో విద్యా వరా ఫ్లు, సెమినార్లు మరియు ఈవెంట్లు ఉన్నాయి. ఈ సంవత్సరం, ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని, 8 మార్చి 2024 న, ఇన్వెస్ట్ ఇన్ విమెన్: ఆక్సెలరేట్ ప్రోగ్రెస్ అనే థీమ్తో జరుపుకుంటోంది.

ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో, మేము నివేశక్ ప్రారంభోత్సవాన్ని జరుపుకుంటాము నారీ 2024 మరియు నివేశక్ నారీ 2024 బాస్కెట్. దీనితో, మా సంఘంలోని మహిళల అద్భుతమైన విజయాలు మరియు సహకారాలను గౌరవించాలని మేము కోరుకుంటున్నాము. ప్రతి వ్యక్తి శక్తివంతంగా, విలువైనదిగా మరియు చేర్చబడినట్లు భావించే కార్యాలయ సంస్కృతిని పెంపొందించే లక్ష్యంతో మేము పని చేస్తూనే ఉన్నాము. ఈక్విటీ మార్కెట్లలో మహిళల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి మా నిరంతర ప్రయత్నాల ద్వారా, అందరికీ మరింత సమగ్రమైన వాతావరణాన్ని సృష్టించడానికి మేము ప్రయత్నిస్తున్నాము అని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ గ్రూప్ ఎండి సీఈఓ మోతీలాల్ ఓస్వాల్ అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించడం, నివేశక్ నారీ 2024 మరియు నివేశక్ నారీ 2024 బాస్కెట్ అనేది ఆర్థిక రంగంలో కలుపుకొని పోవడానికి మరియు సాధికారతకు మా నిబద్ధతకు నిదర్శనం. ఈ రోజు, వారి రంగాలలో ఇప్పటికే గణనీయమైన పురోగతిని సాధించిన మహిళల విజయాలను గుర్తించడం ద్వారా మరియు అందుబాటులో ఉన్న పెట్టుబడి పరిష్కారాలను అందించడం ద్వారా, వారి ఆర్థిక భవిష్యత్తుపై నియంత్రణ సాధించడానికి మేము మరింత మంది మహిళలను ప్రేరేపించగలమని మేము నమ్ముతున్నాము అని బ్రోకింగ్ డిస్ట్రిబ్యూషన్, మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, ఎండి సీఈఓ అజయ్ మీనన్ అన్నారు

## సెలెక్టెడ్ కార్లపై హ్యుండాయ్ డిస్కౌంట్లు




దక్షిణ కొరియా ఆటోమేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా తన కార్లపై భారీ డిస్కౌంట్లు అందిస్తున్నది. సెలెక్టెడ్ కార్లపై ఈ నెలాఖరు వరకూ రూ.43 వేల వరకూ డిస్కౌంట్లు ప్రకటించింది. ఐ20, గ్రాండ్ ఐ10 నియోస్ హ్యాచ్ బ్యాక్, సబ్ కంపాక్ట్ సెడాన్ ఔరా, సబ్ కంపాక్ట్ ఎస్యూవీ వెన్యూలపై డిస్కౌంట్ వర్తిస్తుంది. క్రెటా ఫేస్ లిఫ్ట్, ఎక్స్ టర్, టక్సన్, అల్కాజర్ వంటి ఫ్లాగ్ షిప్ ఎస్యూవీలు, సెడాన్ వెర్నా, ఐకానిక్ 5 ఈవీ కార్లపై ఎటువంటి రాయితీలు ఇవ్వడం లేదు. హ్యుండాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ మోడల్ కారుపై అత్యధికంగా రూ.43 వేల డిస్కౌంట్ ప్రకటించింది. వాటిలో క్యాష్ డిస్కౌంట్ రూ.30 వేలు, ఎక్స్చేంజ్ డిస్కౌంట్ రూ.10 వేలు, కార్పొరేట్ డిస్కౌంట్ రూ. 3,000 ఉన్నాయి.సబ్ కంపాక్ట్ సెడాన్ మోడల్ కారు ఔరాపై రూ.33 వేల వరకూ డిస్కౌంట్ లభిస్తుంది. వాటిలో క్యాష్ డిస్కౌంట్ రూ.20 వేలు, ఎక్స్చేంజ్ డిస్కౌంట్ రూ.10 వేలు, కార్పొరేట్ డిస్కౌంట్ రూ.3,000 లభిస్తుంది.సబ్ కంపాక్ట్ ఎస్యూవీ కారు వెన్యూపై గరిష్ఠంగా రూ.30 వేల డిస్కౌంట్ అందిస్తోంది. వీటిలో క్యాష్ డిస్కౌంట్ రూ.20 వేలు, ఎక్స్చేంజ్ బోనస్ రూ.10 వేల వరకూ లభిస్తుంది.హ్యుండాయ్ హ్యాచ్ బ్యాక్ ఐ20 కారుపై రూ.25 వేల వరకూ డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాటిలో రూ.15 వేలు, ఎక్స్చేంజ్ బెనిఫిట్స్ రూ.10 వేలు ఉన్నాయి.

## ఇక మనం గోల్డ్ కొనలేం

అమెరికాలో త్వరలోనే వడ్డీ రేట్లు తగ్గుతాయన్న అంచనాలను జాబ్ డేటా గణాంకాలు కూడా బలపరచడంతో అంతర్జాతీయ మార్కెట్లో పసిడి రేటు చుక్కల ఆకాశంలో చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,186 డాలర్ల వద్ద ఉంది. ఈ రోజు, మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 500 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 540 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 410 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు రూ 200 పెరిగింది.

హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ 60,750 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 66,270 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 49,700 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో రూ 79,100 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో ( 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ 60,750 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 66,270 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 49,700 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ 79,100 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది. ఉంటుంది.

## బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో విమన్స్ డే వారోత్సవాలు

హైదరాబాద్ : ఆవిష్కరణలకు ప్రసిద్ధి చెందిన బిట్స్ పిలానీ హైదరాబాద్, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంకితభావంతో సాధికార వారోత్సవంగా ఆచరించుకుంటున్నట్లు ప్రకటించింది. క్యాంపస్లోని ఆచార్యులు, విద్యార్థులు, సిబ్బంది మరియు సముదాయంలోని మహిళా సహాయకుల కీలకమైన ప్రమేయం, సహకారంతో తన మహిళా సభ్యులను మద్దతుగా నిలిచే లక్ష్యంతో వివిధ కార్యకలాపాలను ప్రారంభించింది. విజయవంతంగా ప్రారంభించిన ఈ కార్యక్రమాలకు పాలన విభాగం అడ్మినిస్ట్రేషన్ డీన్, ప్రొఫెసర్ పి.యోగీశ్వరి, ఆమె బృందం నాయకత్వం వహించింది.

మహిళల వారోత్సవాలను ఒక ప్రత్యేకమైన వాకథాన్/టాకథాన్)తో ప్రారంభించారు. వివిధ అంశాలపై మాట్లాడుకునేందుకు, పరస్పరం ప్రతిస్పందించేందుకు, ఉత్తేజకరమైన బహుమతులను అందుకునేందుకు పోటీ పడేందుకు అన్ని వయసు విభాగాలకు చెందిన ఆచార్యులు, సిబ్బంది కుటుంబాలను కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానించారు. దీని తర్వాత సిబ్బంది, సముదాయం సభ్యుల కోసం ప్రత్యేకంగా డీజే నైట్ నిర్వహించారు. ఈ వినోదాత్మకమైన కార్యక్రమం వారి మధ్య స్నేహాన్ని మరింత పెంచింది.




బిట్స్ పిలానీ హైదరాబాద్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వారం పాటు నిర్వహిస్తుండగా, దీనిలో 1050 మంది విద్యార్థినులు, 112 మంది సిబ్బంది, 143 మంది బయట నుంచి వచ్చిన సిబ్బంది పాల్గొనగా, సాధికారత, సంఘీభావాలతో వేడుకను శక్తివంతంగా చేశారు. ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ గవర్నర్ మరియు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ (సర్చార్జ్), డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, సైనా నెహ్వాల్ (భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి), తనజ్ ఇరానీ (బాలీవుడ్ నటి మరియు మోటివేషనల్ స్పీకర్), శిల్పా రెడ్డి (ఫ్యాషన్ డిజైనర్), పి అన్విత (ఎవరెస్ట్ పర్వతారోహకురాలు), అభిలాషా బిష్ట్ (డైరెక్టర్, తెలంగాణ స్టేట్ ఐపిఎస్ పోలీస్ అకాడమీ) మరియు డాక్టర్ తరుణ్ జోషి (ఐపిఎస్, రాచకొండ భద్రతా మండలి పోలీసు కమిషనర్)తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. వారి అనుభవాలను, పరిశీలనను విద్యార్థినులతో పంచుకోవడంతో కార్యక్రమం అత్యుత్తమంగా కొనసాగింది.

విద్య, సాధికారత పట్ల నిబద్ధతకు అనుగుణంగా, మహిళా వారోత్సవాలలో రెండు కీలక ఉపన్యాసాలు సమర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి త్రూ ది జెండర్ లెన్స్ ఫర్ ఎ బ్యాలెన్స్డ్ వరల్డ్ అనే ప్రసంగాన్ని చేయగా, లైంగిక వేధింపుల నుంచి మహిళల రక్షణ సమాచారయుక్తమైన సదస్సు అవగాహన పెంచడం, బయటి కార్మికులందరికీ సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్గత ఫిర్యాదుల కమిటీ సహకారంతో డాక్టర్ సౌజన్య తమలపాకుల నేతృత్వంలో జరిగిన రెండు సెషన్లకు మంచి స్పందన లభించింది.

## ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ బ్రేక్ ది లేబుల్ ప్రచారం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు మన్నికైన బ్రాండ్ అయిన ఎల్ జి ఎలక్ట్రానిక్స్ తన నెల రోజుల బ్రేక్ ది లేబుల్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ సాధికారత ఉపక్రమం అనేది, మూస పద్ధతులను బద్దలు కొట్టి, సాంప్రదాయేతర రంగాలలో రాణించిన మహిళల అద్భుతమైన విజయాలను గుర్తించడం మరియు జరుపుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచారం మార్చి 5న ఎల్ జి ఇన్నోవేషన్ గ్యాలరీలో గ్రౌండ్ బ్రేకింగ్ ప్యానెల్ డిస్కషన్తో ప్రారంభమైంది, ఇందులో విభిన్న నేపథ్యాల నుండి వారి సంబంధిత డొమైన్లలో గణనీయమైన ప్రభావం చూపిన స్ఫూర్తిదాయకమైన మహిళలు ఉన్నారు.

ప్యానెల్ డిస్కషన్లో ప్రియాంక మంగేష్ మోహితే, స్నేహ రాథోర్ ఖండేల్వాల్, కెప్టెన్ డా. స్నేహ శర్మ, బర్ఖా కౌల్, శిఖా ఖుషు మరియు శ్వేతా మెహతాతో సహా అద్భుతమైన ప్యానెలిస్టు ఉన్నారు. ఆ విశేషమైన మహిళలు విభిన్నమైన నేపథ్యాలు మరియు నైపుణ్యానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు, ప్రతి ఒక్కరూ తమ డొమైన్లో గణనీయమైన ప్రభావాన్ని చూపుతారు. ప్యానెల్ చర్చ ద్వారా, ఎల్ జి వారి రెసిలియన్స్, సంకల్పం మరియు అచంచలమైన స్ఫూర్తిని గౌరవించింది. బ్రేక్ ది లేబుల్ ప్రచారం లింగ సమానత్వం మరియు సాధికారత కోసం ఎల్ జి యొక్క నిబద్ధతకు నిదర్శనం. ఈ ట్రయల్బ్లేజింగ్ మహిళల స్వరాలు మరియు కథనాలను విస్తరించడం ద్వారా, సామాజిక నిబంధనలను సవాలు చేయడానికి మరియు వారి పూర్తి సామర్థ్యాన్ని స్వీకరించడానికి ఇతరులను ప్రేరేపించడమే ఎల్ జి లక్ష్యం.

నెల రోజుల ప్రచారాన్ని ప్రారంభించడంపై వ్యాఖ్యానిస్తూ, ఎల్ జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ హాంగ్ జూ జియోన్ మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం కోసం మా బ్రేక్ ది లేబుల్ ప్రచారాన్ని పరిచయం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము, ఇది నిజ జీవితంలో ఆశావాదంతో నిండిన స్ఫూర్తిదాయక కథనాలతో నడుస్తుంది. మరియు అంకితభావం. సమానత్వం మరియు అవకాశాల ప్రపంచాన్ని పెంపొందించడం ద్వారా మూస పద్ధతులను ధిక్కరించడానికి మరియు వారి ఆకాంక్షలను కొనసాగించడానికి మేము మహిళలకు అధికారం ఇచ్చినప్పుడు జీవితం బాగుంటుంది. ఉజ్వలమైన, మరింత సమగ్రమైన భవిష్యత్తు కోసం మనం ఏకమవుతున్నప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళల స్థితిస్థాపకత మరియు విజయాలను జరుపుకుందాం. అని అన్నారు




## 49 ప్రయోజనాలు హైలెట్ చేస్తున్న అమెజాన్

49వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా శ్రామిక శక్తికి అందిస్తున్న విభిన్న అనుభవాలు, సంస్కృతులు, దృక్పథాలను గౌరవించడంలో అమెజాన్ ఇండియా తన అంకితభావాన్ని పునరుద్ఘాటించింది. ఈ ఏడాది థీమ్, ఇన్స్పైర్ ఇన్క్లూజన్కు అనుగుణంగా, పలు సంవత్సరాలుగా సంస్థ సృష్టించిన 49 బహుముఖ కార్యక్రమాలను, ప్రయత్నాలను మరియు తన పర్యావరణ వ్యవస్థలోని మహిళలపై వాటి గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.

అమెజాన్ ఇండియా మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, సంస్థ లోపల మరియు వెలుపల వారి వృత్తిపరమైన వృద్ధిని సరళం చేసేందుకు ఉద్దేశించిన అనేక విధానాలు, కార్యక్రమాలు మరియు చర్యలను అమలు చేసింది. నియామకం నుంచి నైపుణ్య అభివృద్ధి వరకు వారి వృత్తి జీవితంలోని వివిధ దశలలో ఉద్యోగినులకు మద్దతు ఇచ్చే లక్ష్యాన్ని ఈ కార్యక్రమాలు కలిగి ఉన్నాయి. తిరిగి వృత్తి జీవితంలోకి ప్రవేశించే మహిళల కోసం లాంచ్ప్యాడ్ను అందించే రీకిండిల్ వంటి కీలక కార్యక్రమాలు ఉన్నాయి; రాంప్ బ్యాక్, మెటర్నిటీ లేదా పేరెంటల్ లీవ్ తర్వాత పనికి క్రమం గా తిరిగి వచ్చేందుకు వీలు కల్పిస్తుంది; యామ్ వాయిస్ లిజనింగ్ సెషన్లు, మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సీనియర్ నాయకత్వానికి వేదికను అందించడం; ఉమెన్ ఇన్ నైట్ షిఫ్టు అన్ని షిఫ్టులో మహిళలకు సురక్షితమైన మరియు సహాయక పని వాతావర ణాన్ని నిర్ధారిస్తుంది.




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమెజాన్ ఇండియా, జపాన్ మరియు ఎమర్జింగ్ మార్కెట్లలో పీపుల్ ఎక్స్పీరియన్స్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ దీప్తి వర్మ తన ఆలోచనలను పంచుకుంటూ, అమెజాన్లో, ఇన్క్లూజన్ అనేది కేవలం లక్ష్యం కాదు; ఇది మన సంస్కృతిలోని ప్రతి అంశంలోనూ, ఒక ప్రాథమిక జీవన విధానంలోనూ నిక్షిప్తమై ఉంటుంది. మేము మా ఉద్యోగినుల ప్రయాణాన్ని గుర్తించడమే కాకుంబడా, వేడుకగా ఆచరించుకునే వాతావరణాన్ని వృద్ధి చేస్తుంటాము. ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందేందుకు, మా సామూహిక విజయానికి వారి ప్రత్యేక ప్రతిభను మరియు దృక్పథాలను అందించడానికి అవకాశం ఉన్న భవిష్యత్తు వైపు వారిని ముందుకు నడిపిస్తాము. మా నాయకత్వ సూత్రాలలో ఒకటిగా, విజయం మరియు స్థాయి విస్తృత బాధ్యతను తీసుకువస్తుంది మా అనేక కార్యక్రమాలు, ప్రయోజనాల ద్వారా విభిన్న నేపథ్యాల నుంచి మహిళలను స్వీకరించి, వారిని ప్రోత్సహించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. మా ఉద్యోగినులు, సహచరులు మరియు భాగస్వాముల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాలు నిరంతరం అంచనా వేస్తూ, కొనసాగిస్తున్నాము అని వివరించారు

## టాటా ప్లే హర్ ఘర్ స్టార్ట్ ప్లేలో కిరణ్ మజుందార్ షా

టాటా ప్లే భాగస్వామ్యం, ఎప్టిసి ట్యాలెంట్తో కలిసి సునీల్ శెట్టి అందిస్తున్న విలువ ఆధారిత కార్యక్రమం హర్ ఘర్ స్టార్టప్. ఇది వ్యాపార దృక్కోణం నుంచి వ్యవస్థాపక అనుభవం వరకు, అనుభవజ్ఞులైన వారితో, మార్కెట్ నైపుణ్యాలకు సంబంధించిన కచ్చితమైన సమ్మేళనాన్ని మీకు అందిస్తుంది. ఈ వేదిక ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఒక చక్కని ప్రవేశ మార్గం. భారతదేశం వ్యాప్తంగా అగ్రగామి వ్యాపార ప్రముఖుల నుంచి, తమ వెంచర్లను వృద్ధి చేసుకుంటూ, విస్తరించుకునేందుకు, వారికి విలువైన సూచనలను, మార్గదర్శకాలను అందిస్తుంది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, బెంగుళూరు బయోటెక్నాలజీ కంపెనీ బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు మరియు అధ్యక్షురాలు కిరణ్ మజుందార్ షాతో హర్ ఘర్ స్టార్టప్ ఒక ప్రత్యేక ఎపిసోడ్ను అందిస్తోంది. నిఖిల్ కామత్ వ్యాఖ్యాతగా, ఈ వ్యాపార దిగ్గజం, తాను వ్యాపారం ప్రారంభించిన మొదటి రోజులు, కంపెనీని నిర్మించేటప్పుడు ఆమె ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. టాటా ప్లేలో ప్రత్యేకంగా హర్ ఘర్ స్టార్టప్లో మాత్రమే ప్రసారం అయ్యే ఈ మహిళా దినోత్సవ ఎపిసోడ్ను మిస్ కావద్దు.




తన వ్యాపార ప్రయాణం ఎలా ప్రారంభమైందో కిరణ్ మజుందార్ షా వివరిస్తూ, నేను బయోకాన్ ప్రారంభించినప్పుడు నాకు 25ఏళ్లు. అది నా జీవితం లో మరొక దశ. నేను బయోకాన్ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, అనంతరం కొన్నిసార్లు ఆ విషయాన్ని గుర్తు చేసుకున్నప్పుడు అది మొండి ధైర్యం అనిపించింది. ఎందుకంటే, అది కిందకు జారిపోయేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్న వ్యాపారం. నాకు 25 ఏళ్ల వయసు ఉన్నప్పుడు నాకు ఎటువంటి వ్యాపార అనుభవం లేదు. నా బ్యాంకు ఖాతాలో కేవలం రూ.10,000 మాత్రమే ఉన్నాయి. నేను బయోటెక్ అనే వింత వ్యాపారాన్ని ప్రారంభించాలని ప్రయత్నిస్తున్నప్పుడు, అది ఎవరికీ అర్థం కాలేదు. నాకు తెలిసిన చాలా మంది దృష్టిలో నేను చాలా ప్రమాదంలో ఉన్నానని అనుకున్నారు అని గతాన్ని నెమరువేసుకున్నారు.

యువ పారిశ్రామికవేత్తలకు తాను ఇచ్చే సలహాల గురించి కిరణ్ మాట్లాడుతూ, వ్యాపారవేత్తలకు నా సలహా ఏమిటంటే, మీ ప్రయాణాన్ని పంచుకునేందుకు మంచి వ్యక్తులను, సరైన నాయకత్వాన్ని పొందడంపై దృష్టి పెట్టండి. ఎందుకంటే చాలా తరచుగా నేను ఎంటర్ప్రెన్యూర్లు తమ వ్యాపారాలను నడపడంలో చాలా అధికార పాత్రను పోషించాలనుకుంటున్నారు. అది ఎప్పుడూ నా స్టైల్ కాదు. మీరు మంచి టీమ్ని కలిగి ఉండాలని నేను ఎప్పుడూ నమ్ముతున్నాను. మీరు మీ బాధ్యతలను వారికి అప్పగించాలి. వేగంగా ఎదిగేందుకు, మీరు ఎదిగేందుకు బ్యాండ్విడ్త్ ఉందని నిర్ధారించుకునేందుకు ఆ నాయకత్వ బృందంలో మీ బాధ్యతలను పంచుకోవాలి అని వివరించారు

## బోచ్ నుంచి సరికొత్త సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్లు

గృహోపకరణాల పరిశ్రమలో గ్లోబల్ లీడర్ అయిన బోచ్ అనుబంధ సంస్థ, బిఎస్హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ , భారతీయ గృహాల యొక్క విభిన్న నిల్వ అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన బోచ్ సింగిల్-డోర్ రిఫ్రిజిరేటర్ల శ్రేణిని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. భారతీయ శీతలీకరణ విభాగంలో విప్లవాత్మక మార్పులకు రూపకల్పన చేయబడిన ఈ కొత్త రిఫ్రిజిరేటర్లు వినియోగదారుల అవసరాలు మరియు ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉండటం తో పాటుగా విస్తృతమైన పరిశోధనల ఆధారంగా తీర్చిదిద్దటం జరిగింది. ఈ ఆవిష్కరణతో, గృహోపకరణాలు వినియోగదారు అనుభవాలను మెరుగు పరిచే వినూత్న పరిష్కారాలను అందించడం ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'మేక్ ఫర్ ఇండియా' పట్ల తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది.



ఈ ఆవిష్కరణ పై బిహెచ్ఎస్ గృహోపకరణాల ఎండి సీఈఓ సైఫ్ ఖాన్ మాట్లాడుతూ, వినియోగదారులకు నిజమైన ఇబ్బందు లను పూర్తిగా పరిశోధించి మరియు అర్థం చేసుకున్న తర్వాత, మా కొత్త శ్రేణి సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్లను పరిచయం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. సున్నితమైన వస్తువుల కోసం స్థల పరిమితులను పరిష్కరించడం నుండి వేసవిలో పొడి వస్తువులు మరియు అదనపు నీటి సీసాలు కోసం తగినంత గదిని అందించడం వరకు, అవి ఆకు కూరలను కూడా తాజాగా ఉంచుతాయి, ఆహార వ్యర్థాలను అరికడతాయి. 'మేక్ ఇన్ ఇండియా' కు అనుగుణంగా తీర్చిదిద్దిన ఈ రిఫ్రిజిరేటర్లు మెరుగైన నిల్వ, ఎక్కువ సౌలభ్యం మరియు సాటిలేని మన్నికను వాగ్దానం చేస్తాయి, ఇది మీ విభిన్న అవసరాలకు సరిగ్గా సరిపోయేలా చేస్తుంది... అని అన్నారు

## రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్, మార్కెట్ మ్యాజిక్




రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ తాజా ట్రెండ్ లో మార్కెట్మ్యా జిక్ను ఆవిష్కరించింది. రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ మార్కెట్ ఇటీవలి సంవత్సరాలలో గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. కమ్యూనికేషన్ నెట్వర్క్ లో రికార్డు స్థాపించింది. రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ మార్కెట్ పరిశోధన నివేదిక 2024-2032 కాలాన్ని అంచనా వేసింది. ఈ క్రమంలో గుణాత్మక, పరిమాణాత్మక అంశాలను రెండింటినీ పరిశోధించారు. కీలకమైన డ్రైవర్లు, పరిమితులు, అవకాశాలు, సవాళ్లపై దృష్టి పెట్టారు. మార్కెట్ లీడర్లు, రాబడి అంచనాలపై సమగ్ర గణాంక డేటాను అందించారు. అదనంగా, నివేదిక ప్రాంతీయ, దేశ-నిర్దిష్ట మార్కెట్లలో రాబడి వృద్ధిని హైలైట్ చేసింది. పూర్తి పోటీ విశ్లేషణ, అంచనా వేసిన వ్యవధి వంటివి వివరణాత్మక కంపెనీ ప్రొఫైల్లతో అనుబంధంగా ఉంది.

### గణనీయమైన వృద్ధి

రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్( మార్కెట్ ఇటీవలి సంవత్సరాలలో గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది, హై-స్పీడ్, విశ్వసనీయ కమ్యూనికేషన్ నెట్వర్క్ల కోసం పెరుగుతున్న డిమాండ్, టెలికమ్యూనికేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్లో పురోగతి వంటివి సంస్థను మెరుగులు దిద్దుతున్నాయి. వివిధ పరిశ్రమలలో ఫైబర్ ఆప్టిక్ టెక్నాలజీని స్వీకరించడం, రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్, వాటి కాంపాక్ట్ డిజైన్, అధిక ఫైబర్ సాంద్రత వంటి ఆకర్షణీయంగా మారాయి. ఇవి సుదూర డేటా ట్రాన్స్మిషన్, నెట్వర్కింగ్ అప్లికేషన్ల కోసం ప్రాధాన్యత గా మారాయి.అందుకే రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్కు డిమాండ్ పెరిగిందనే అంచనా వుంది.

### మార్కెట్ రివ్యూ

ఇటీవలి మార్కెట్ పరిశోధన ప్రకారం, గ్లోబల్ రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ మార్కెట్ విలువ 2021లో 2,834.6 మిలియన్ల అమెరికా డాలర్లుగా ఉంది. మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధించగలదని అంచనా వేశారు. 2030 నాటికి 7,623.2 మిలియన్ల అమెరికన్ డాలర్ల విలువను చేరుకుంటుందని భావిస్తున్నారు. వార్షిక వృద్ధి రేటు అంచనా వేసిన కాలానికి 11.6% వద్ద ఉంది. ఇది మార్కెట్లో బలమైన వృద్ధి అవకాశాలను సూచిస్తుందని నిపుణులు చెబుతున్నారు. రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ అనేది ప్రాథమిక ఫైబర్ ఆప్టిక్ కేబుల్. దీనిని స్ట్రిప్గా అమర్చవచ్చు. బరువు, స్థల సమస్యలను పరిష్కరించడానికి సులభమైన పరిష్కారంగా ఉండడంతో డిమాండ్ పెరిగింది. పరిశ్రమల మధ్య మెరుగైన వేగం, పోటీ, ఎక్కువ బ్యాండ్విడ్త్ అవసరం పెరగడం మార్కెట్ వృద్ధిని పెంచుతుందని భావిస్తున్నారు. ఇంకా, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, వినియోగదారుల వ్యయం వేగంగా పెరగడం, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం వంటివి కూడా వృద్ధికి దోహదపడ్డాయి. స్మార్ట్ డేటా సెంటర్ల సంఖ్య పెరగడం కూడా మార్కెట్ వృద్ధికి కీలకంగా మారిందని భావిస్తున్నారు. అయితే, ఇతర రకాల కేబుల్లతో పోలిస్తే రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ యొక్క పెళుసుదనం మార్కెట్ వృద్ధికి ఆటంకం కలిగించే అవకాశం ఉంది.

పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, వినియోగదారుల వ్యయంలో పెరుగుదల వంటివి వృద్ధిని ప్రభావితం చేస్తున్నాయి. బలమైన మౌలిక సదుపాయాలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ కోసం డిమాండ్ బాగా పెరిగింది. ఇది కనెక్టివిటీ సొల్యూషన్ల అధిక నాణ్యతను స్వీకరించడానికి దారి తీస్తోంది. ట్రేడింగ్ ఎకనామిక్స్ ప్రచురించిన డేటా ప్రకారం, యునైటెడ్ స్టేట్స్లో వినియోగదారుల వ్యయం 2021 త్రైమాసికంలో 13,282.69 బిలియన్ల డాలర్ల నుంచి 2021 2వ త్రైమాసికంలో 13,665.61 బిలియన్లకు పెరిగింది. అందుకే, పట్టణీకరణ, పారిశ్రామికీకరణలో వేగంగా పెరుగుదల వినియోగదారుల వ్యయం మార్కెట్ వృద్ధికి సహకరిస్తున్నాయని భావిస్తున్నారు.

### పరిశ్రమల మధ్య వేగం అవసరం

అధిక బ్యాండ్విడ్త్, అధిక స్కేలబిలిటీ, తక్కువ వినియోగాన్ని అందించే మెరుగైన కేబుల్ కోసం పెరుగుతున్న డిమాండ్ కృ- సాంకేతిక అభివృద్ధికి దారి తీస్తోంది. నాణ్యమైన డేటా, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డేటా-ఇంటెన్సివ్ అప్లికేషన్ల ఆవిర్భావం కూడా సమాచారాన్ని సమర్థవంతంగా ప్రాసెస్ చేయగల, నిల్వ చేయగల సాంకేతికతలకు డిమాండ్ను పెంచుతోంది. ఈ సాంకేతికతలు అనేక పరిశ్రమలలో వృద్ధిని పెంచుతున్నాయి.

### హై-స్పీడ్ ఇంటర్నెట్ కోసం పెరుగుతున్న డిమాండ్

డిజిటల్ పరికరాలు, (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) అప్లికేషన్లు మరియు వీడియో స్ట్రీమింగ్ మరియు ఆన్లైన్ గేమింగ్ వంటి బ్యాండ్విడ్త్-ఇంటెన్సివ్ సర్వీస్ల విస్తరణతో, హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ కోసం డిమాండ్ పెరుగుతోంది. రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ సాంప్రదాయ కాపర్ కేబుల్స్తో పోలిస్తే అధిక డేటా ట్రాన్స్మిషన్ రేట్లు, ఎక్కువ బ్యాండ్విడ్త్ సామర్థ్యాన్ని అందిస్తాయి. ఇవి ఆధునిక కమ్యూనికేషన్ నెట్వర్క్ల డిమాండ్లను వృద్ధి పరుస్తున్నాయి.

### టెలికమ్యూనికేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్


కనెక్టివిటీని మెరుగుపరచడానికి, 5 నెట్వర్క్ల రోల్అవుట్కు మద్దతు ఇవ్వడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, టెలికాం ఆపరేటర్లు టెలికమ్యూనికేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, విస్తరణలో గణనీయంగా పెట్టుబడి పెడుతున్నారు. రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ హై-స్పీడ్ డేటా ట్రాన్స్మిషన్ను ఎనేబుల్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి, తద్వారా అధునాతన టెలికమ్యూనికేషన్ సేవల విస్తరణను సులభతరం చేస్తుంది.

### డేటా సెంటర్లు మరియు క్లౌడ్ కంప్యూటింగ్లో పెరుగుతున్న అడాప్షన్

క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా అనలిటిక్స్, వర్చువలైజేషన్ టెక్నాలజీల పెరుగుతున్న డిమాండ్ కూడా వృద్ధికి దారితీసింది. రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్, వాటి స్పేస్-పొదుపు డిజైన్, అధిక ఫైబర్ సాంద్రతతో, డేటా సెంటర్లలో సర్వర్లు, స్విచ్లు, నిల్వ పరికరాలను ఇంటర్కనెక్ట్ చేయడానికి అనువైనవిగా పేరుబడ్డాయి. మెరుగైన డేటా ట్రాన్స్మిషన్ సామర్థ్యం, నెట్వర్క్ స్కేలబిలిటీకి దోహదం చేస్తాయి. గ్లోబల్ రిబ్బన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ మార్కెట్ కార్నింగ్ ఇన్కార్పొరేటెడ్, ప్రిస్మియన్ గ్రూప్, సుమిటోమో ఎలక్ట్రిక్ ఇండస్ట్రీస్, లిమిటెడ్, ఫుజికురా లిమిటెడ్, ఫిటెల్, వంటి అనేక కీలక సంస్థల ఉనికిని కలిగి ఉంటుంది. ఈ కంపెనీలు వేగంగా అభివృద్ధి చెందుతున్న టెలికమ్యూనికేషన్స్, నెట్వర్కింగ్ ల్యాండ్స్కేప్లో తమ మార్కెట్ స్థితిని మెరుగుపరచడానికి, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను తీర్చడానికి పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలు, ఉత్పత్తి ఆవిష్కరణలు, వ్యూహాత్మక భాగస్వామ్యాల్లో చురుకుగా నిమగ్నమయ్యాయి.

## ఏప్రిల్ 3న మోటరోలా ఎడ్జ్50 ప్రో లాంచింగ్ !

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా వచ్చేనెల మూడో తేదీన మోటరోలా ఎడ్జ్50 ప్రో ఫోన్ భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. గతేడాది ఏప్రిల్లో ఆవిష్కరించిన మోటరోలా ఎడ్జ్40 ప్రో ఫోన్ కొనసాగింపుగా మోటరోలా ఎడ్జ్50 ప్రో వస్తోంది. ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3 ఎస్వోసీ చిప్ సెట్ తో వస్తుందని తెలుస్తున్నది. మూడు రంగు లు బ్లాక్, పర్పుల్, వైట్ విత్ స్టోన్ లైక్ ప్యాటర్న్ కలర్స్ ఆప్షన్లలో లభిస్తుంది.



మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ 165 హెర్ట్జ రీఫ్రెష్ రేటుతోపాటు 6.7 అంగుళాల డిస్ ప్లే ఉంటుందని భావిస్తున్నారు. 12 జీబీ ర్యామ్ తోపాటు 125 వాట్ల వైర్డ్ చార్జింగ్ లేదా 50 వాట్ల వైర్ లెస్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ విత్ ఎఫ్/1.4 అపెర్చర్ విత్ ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్, 13 ఎంఎం వైడ్ యాంగిల్ కెమెరా, 73 ఎంఎం టెలిఫోటో షూటర్ విత్ 6 జూమ్



# బీఆర్ఎస్‌ది అబద్దపు ప్రచారం

● కాగ్ చెప్పిన వాస్తవాలపై బహిరంగ చర్చకు సిద్ధమా
● బీఆర్ఎస్‌కు టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొ.కోదండరామ్ సవాల్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాళేశ్వరంపై బీఆర్ఎస్ అబద్దాలు చెబుతోందని, కాగ్ చెప్పిన వాస్తవాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం సవాల్ చేశారు. కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం ఉండదని తెలిసి కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తప్పుడు నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం కోదండరాం సోమాజిగూడ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితికి పని చేసిన హన్మంతరావు సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టవద్దన్నప్పటికి కేసీఆర్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదన్నారు. కాగ్ నివేదికలో ఉన్న అంశాలు మనమే స్వంతంగా రాసినట్టుందని.. ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు ఆర్థిక అంశాల గురించి అంచనా వేయకుండా నిర్మించారని ఆరోపించారు.

గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులను కొందరికి గుండు గుత్తగా కేటాయించారని కాగ్ వెల్లడించిందన్నారు. కాళేశ్వరం ద్వారా రైతులకు సాగు నీరు అందించడం చాలా కష్టమని, ఒక ఎకరాకు నీరందించడానికి 46 వేల రూపాయలు ఖర్చు అవుతుందని కోదండరాం అన్నారు. రాష్ట్రంలో 60 శాతం విద్యుత్ కాళేశ్వరం నిర్వహణకు అవసరం ఉంటుందని, కాళేశ్వరం ప్రాజెక్టులో మల్లన్న సాగర్ నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో భూకంపలు వచ్చే ప్రమాదం ఉందన్నారు.

# నేను అలాంటి నేతను కాను

● ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ
● పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



లఖ్నవూ: ఎన్నికల సమయంలో ఓటర్లను నమ్మించేందుకు గత ప్రభుత్వాలు తప్పుడు హామీలు ఇచ్చి ఆ తర్వాత కనిపించకుండా పోయేవని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాను మాత్రం అటువంటి నేతను కాదన్నారు. ఉత్తర్రపదేశ్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మోదీ.. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 35 ఏళ్ల క్రితం చేసిన వాగ్దానాలను ఇప్పటికీ నెరవేర్చలేకపోయారు. గత ప్రభుత్వాల్లో కొందరు నేతలు ప్రజలను మోసం చేసేందుకు హామీలు ఇచ్చేవారు. ఫలితాల అనంతరం వారితో పాటు హామీలు కూడా కనుమరుగయ్యాయి. అలాంటి జాబితాలో నన్ను కూడా చేర్చేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్నాయి. కానీ, నేను అలాంటి నాయకుడిని కాదు. మోదీ ఎప్పుడూ భిన్నమైన వ్యక్తి అని అభివర్ణించుకున్నారు. దేశాభివృద్ధి కోసమే నా ప్రయాణం.. అభివృద్ధి కోసం 2019లో మా ప్రభుత్వం వేసిన వునాది ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చేసింది కాదు. ఆ ప్రాజెక్టులను నేడు ప్రారంభించాం. నా ప్రయాణం కేవలం దేశ అభివృద్ధి కోసమే. 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలనే సంకల్పంతో పని చేస్తున్నా అని మోదీ పేర్కొన్నారు. యూపీలో రూ. 34,700 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వీటిలో 16 విమానాశ్రయాలు, బహుళ అభివృద్ధి ప్రాజెక్టులున్నాయి. సీఎం యోగి ఆదిత్యనాథ్, భాజపా నేతలతో కలిసి అజంగఢ్లోని మందూరిలో మోదీ పర్యటించారు.

# ఖమ్మం సీటు రాకుండా అడ్డుకున్నారు

### భట్టిపై వీహెచ్ సంచలన ఆరోపణలు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీహెచ్ హన్మంతరావు సంచలన ఆరోపణలు చేశారు. ఖమ్మం లోక్‌సభ సీటు తనకు రాకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. భట్టి విక్రమార్క నాకు ద్రోహం చేస్తున్నారు. భట్టి ఎందుకు నన్ను అడ్డుకుంటున్నారో నాకు తెలియడం లేదు. మొదట సీటు ఇస్తా అన్నారు. ఇప్పుడు నన్ను పట్టించుకోవడం లేదు. భట్టి ఈ రోజు పార్టీలో ఈ స్థానంలో ఉన్నాడంటే అందుకు నేనే కారణం. భట్టిని ఎమ్మెల్సీ చేసేంది నేనే. నా కుటుంబంలో ఎవరు రాజకీయాల్లో లేరు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నాకు న్యాయం చేయాలి. నేను లోకల్ కాదు అంటున్నారు. రేణుకా చౌదరి, నాదెండ్ల భాస్కర్, రంగయ్య నాయుడు వీళ్లంతా లోకలా? అని వీహెచ్ హన్మంత రావు భట్టి విక్రమార్కని ప్రశ్నించారు. పార్టీ కోసం పదవులు ఆశించకుండా పని చేసిన తనకు న్యాయం చేయాలని హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం లోక్‌సభ స్థానం తనకు కేటాయిస్తే ఖచ్చితంగా గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరుగుతోందని వ్యాఖ్యానించారు. బీసీ ఓట్లు కాంగ్రెస్‌కి అవసరం లేదా?, బీసీలు ఓట్లు వేసే మిషన్లా? అని వీహెచ్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ జోడో న్యాయ యాత్ర, కులగణన అంటున్నారు.. నాకు రాహుల్ గాంధీ న్యాయం చేయాలి. నా వయసు నాకు అడ్డంకి కాదు. ఈ వయసులోనూ రన్నింగ్ రేసులో పాల్గొంటా. రాహుల్ గాంధీ ఖమ్మం నుంచి పోటీ చేస్తే నేను తప్పుకుంటా. రాహుల్ రాకపోతే నేను ఖమ్మం నుంచి పోటీకి అర్హుడిని అని వీహెచ్ హన్మంత రావు ఆవేదన వ్యక్తం చేశారు.



# రష్యా అణు దాడిని అడ్డుకుంటాం

● అమెరికాకు భారత్, చైనా సాయం అవసరం
● 2022లో అణుదాడి నివారణకు భారత్, చైనా సాయం
● అమెరికా పత్రిక ది రిటర్న్ ఆఫ్ గ్రేట్ పవర్‌లో బైడెన్ కార్యాలయ అధికారులు

వాషింగ్టన్... ఉక్రెయిన్పై రష్యా అణుదాడికి పాల్పడితే ఎలా ఎదుర్కోవాలనే అంశంపై అమెరికా 2022లోనే పూర్తి స్థాయి కసరత్తు చేసింది. ఈ క్రమంలో భారత్, చైనా అధినేతల ప్రకటనలు కూడా అణుసంక్షోభ నివారణకు సాయపడ్డాయి. ఈ విషయాన్ని బైడెన్ కార్యవర్గానికి చెందిన ఇద్దరు అధికారులు ఓ ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించారు. వాస్తవానికి మాస్కో టాక్టికల్ అణుబాంబును ప్రయోగించే అవకాశాలున్నాయని వాషింగ్టన్ బలంగా విశ్వసించింది. ఈ విషయాన్ని జిమ్స్కాటో అనే జర్నలిస్టు తన పుస్తకం ది రిటర్న్ ఆఫ్ గ్రేట్ పవర్‌లో ప్రస్తావించారు. ముఖ్యంగా కొన్ని అంచనాలు.. సమాచారం విశ్లేషించిన తర్వాత వాషింగ్టన్ ఈ నిర్ణయానికి వచ్చిందని పేర్కొన్నారు. ఖేర్సాన్లో రష్యా ఎదురు దెబ్బలు తింటున్న వేళ అణుదాడి జరగవచ్చని వాషింగ్టన్ భావించింది. ఈ ప్రాంతాన్ని తమ భూభాగంలోనిదిగా అప్పటికే మాస్కో ప్రకటించడంతో పుతిన్ ఈ దాడికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వొచ్చనుకొన్నారు. ఆ సమయంలో తమ దాడికి అవసరమైన సాకు కూడా దానికి దొరికినట్లు భావించారు. దీనికి తగ్గట్లే ఉక్రెయిన్ డర్టీబాంబ్ కోసం యత్నిస్తోందని క్రెమ్లిన్ వర్గాలు తరచూ ఆరోపణలు చేయడం మొదలుపెట్టాయి. మరోవైపు రష్యా భారీ అణ్వాయుధాలు తరలిస్తే.. అమెరికా తేలిగ్గా పసిగట్టేస్తుంది. అదే చిన్న సైజు టాక్టికల్ అణుబాంబులు తరలిస్తే గుర్తించడం అత్యంత కష్టం. ఈ నేపథ్యంలో వాటిని మాస్కో వాడే అవకాశాలున్నాయని ఆందోళన చెందింది. దీంతో అమెరికా వర్గాలు నేరుగా తమ భయాలను రష్యాకు తెలియజేశాయి. అదే సమయంలో తన సహచర దేశాలతో కలిసి ఈ దాడిని నివారించేందుకు ప్లాన్ను సిద్ధం చేసింది. దాడి చేస్తే ఎదుర్కోవాల్సిన పరిణామాలను రష్యాకు తెలియజేసింది.

**భారత్, చైనాను సాయం కోరిన వేళ..**

రష్యా అణుదాడికి పాల్పడకుండా నచ్చజెప్పేందుకు భారత్, చైనా సాయాన్ని అమెరికా కోరింది. ఓ పక్క నేరుగా మాస్కోను హెచ్చరిస్తూనే.. మరో వైపు ఇతర దేశాలతో కూడా దానికి చెప్పించింది. చైనా అధ్యక్షుడు జిన్పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనలు కొంత మేరకు సంక్షోభ భయాలు సర్దుమణిగేందుకు దోహదపడ్డాయి. ఆ తర్వాత యుద్ధం ప్రతిష్టంభన దశకు చేరడంతో అణుదాడి ఆందోళనలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ విషయాలను మొత్తం ఇద్దరు అమెరికా అధికారులు వెల్లడించినట్లు సీఎన్ఎన్ వార్తా సంస్థ కథనంలో పేర్కొంది.

# వక్ఫ్ బోర్డు పటిష్టతకు కృషి

### రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇస్మాయిల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : వక్ఫ్ బోర్డు పరిధిలోని ఆస్తులను పరిరక్షించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రాష్ట్ర వర్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇస్మాయిల్ ఆ దిశగా చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి ఆదివారం దర్గా హజ్రథ్ అల్బేల సాహెబ్ బడాబజర్ గోల్కొండ కోట ప్రతినిధిగా, ప్రెసిడెంట్ గా ప్రభుత్వం తరఫున హజ్రత్ మొహమ్మద్ ఇస్మైల్ మొహంమద్ ఖాన్ ఖలెది కిస్టిఉల్ ఖద్రి ఖజశ వసీం ఖాన్ ఖడీర్ ఇస్మైల్ ఉల్ ఖలిది కిస్థిఉల్ క్వద్రి కు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ దర్గాల అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. ఈ కమిటీ ని సెక్షన్ 18, వక్ఫ్ యాక్ట్ 1995 ప్రకారం ఏర్పాటు చేయటం జరిగింది అని వివరించారు. ఈ కమిటీ యొక్క కాల పరిమితి నిబంధనల ప్రకారం 2 సంవత్సరాల పాటు ఉంటుంది అని తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో అధ్యక్షుడు తో పాటు సెక్రెటరీ, ట్రెజరర్, సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలో వున్న ఎం. ఐ.ఎం , ఏడువ డివిజన్ పరిధిలోని కార్పోరేటర్స్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### వేతన సవరణతో ఆర్టీసీ ఉద్యోగుల

# బాధ్యత మరింత పెరిగింది

● భవిష్యత్‌లోనూ రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలి
● ఉద్యోగులకు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ దిశానిర్దేశం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తమ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత మూడు నెలలుగా ఆర్టీసీ ఉద్యోగుల వేతన సవరణ కోసం ఉన్నతాధికారులు కసరత్తు చేశారని, ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తోన్న పీఆర్సీ కల సాకారమైన ఈ సందర్భం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. 2017 వేతన సవరణలో భాగంగా 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ బస్ భవన్ నుంచి క్షేత్రస్థాయి సిబ్బందితో టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వర్చువల్‌గా ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం పెద్ద పీటవేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో పెండింగ్ లో ఉన్న ప్రతి అంశాన్ని సంస్థ పరిష్కరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వేతన సవరణతో ఆర్టీసీ ఉద్యోగుల బాధ్యత మరింతగా పెరిగింది. ప్రజా రవాణా వ్యవస్థను ప్రజల్లోకి తీసుకెళ్లి.. వారికి మెరుగైన, నాణ్యమైన సేవలందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి. భవిష్యత్ లోనూ రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి.. జాతీయ స్థాయిలో సంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి. ప్రభుత్వం సంస్థపై పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా నిబద్ధత, అంకితభావం, క్రమ శిక్షణతో విధులు నిర్వర్తించాలి. అని టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు సజ్జనర్ దిశానిర్దేశం చేశారు. టీఎస్ఆర్టీసీ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ.. సిబ్బంది సంక్షేమ విష్యంలో యాజమాన్యం ఏమాత్రం రాజీపడటం లేదని, రెండున్నర ఏళ్లుగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని గుర్తు చేశారు. గతంలో కోవిడ్ ప్రభావం, డిజిల్ భారం సంస్థపై పడింది. ఉద్యోగులకు సమయానికి వేతనాలు చెల్లించపోవడంతో.. వారిలో తీవ్రమైన నిరాశ, నిస్పృహ, అభద్రతాభావం ఉండేది. రుణాలిచ్చేందుకు బ్యాంకులు ముందుకు వచ్చేవి కావు. ఉద్యోగుల్లో ఉన్న నిస్పృహ పోగొట్టి వారికి మనోనిబ్బరం కలిగిస్తే దాదావు 50 శాతం కష్టాలను అధిగమించవచ్చని నమ్మి.. బ్యాంకుల సహకారంతో అక్టోబర్ 2022 నుంచి ఒక్కటో తేదిన జీతాలు అందేలా సంస్థ చర్యలు చేపట్టింది. అని అన్నారు.

# రైతుబంధుపై సర్కారు ముందడుగు

● కొనసాగింపుపై సస్పెన్స్‌కు తెర ● పేరు మార్చడమే కాదు, నిర్ణీత మొత్తం సైతం పెంపుదల
● ఎన్నికల సమయంలో వచ్చిన ఆరోపణలకు చెక్ పెట్టిన ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు బ ంధు పథకాన్ని కొనసాగించాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రైతుబంధు పథకాన్ని రద్దు చేస్తారని గత ప్రభుత్వంలోని ప్రముఖులు ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే అవేమీ నిజం కావని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా స్పష్టతనివ్వడం జరిగింది. అయితే రైతు బంధు పథకం అమలులో కేసీఆర్ ప్రభుత్వం హద్దులు దాటి ప్రవర్తించిందని అభియోగం ఉంది. మోతుబరి రైతులకు కూడా రైతుబంధును అమలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చడంతోపాటు ఆర్థిక సాయాన్ని కూడా పెంచనుంది. వర్షాకాలం నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. జూన్ లో రుతుపవనాలు వచ్చిన తర్వాత సాగు మొదలవుతుంది. ఆ సమయంలో వ్యవసాయనికి అవసరమైన పెట్టుబడిని అందజేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. కేవలం సాగు భూములకే ఈ సాయాన్ని అందజేస్తున్నారు.

గత ప్రభుత్వ హయంలో కొండలు, గుట్టలు, రియ ల్ ఎస్టేట్ వెంచర్లకు కూడా రైతు బంధు ఇచ్చినట్లు ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. ఆర్థికంగా బలమైన వ్యక్తులకు కూడా రైతు బంధు ఇవ్వడంపై విమర్శలు వస్తుండటంతో అర్హులైన వారికి అందజేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వచ్చే వర్షాకాలం నుంచి రైతుబంధు పథకం పేరు రైతు భరోసాగా మారుతోంది. పెట్టుబడి సాయాన్ని కూడా ఎకరాకు రూ. 10వేల నుంచి రూ. 15వేలకు పెంచుతున్నారు. రైతులకు, కౌలు రైతులకు ఇద్దరికీ పెట్టుబడి సాయం అందనుంది. రైతులకు ఆర్థికంగా అండగా ఉండేందుకు, పెట్టుబడికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రారంభించింది. భూమి ఉన్న ప్రతి రైతుకు సాయాన్ని అందించారు. గత వర్షాకాలం వరకు సీజన్ కు రూ. 72,910 కోట్లను అందజేసింది. రేవంత్ ప్రభుత్వం కూడా రైతుబంధును యాసంగిలో కొనసాగించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు పథకాలను ప్రారంభించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంచడం, రూ. 500కే సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేస్తోంది.

### భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న

# అఖండ జ్యోతి యాత్ర



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహాశివరాత్రి పురస్కరిం చుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి 30వ అఖండ జ్యోతి యాత్ర భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. శివరాత్రి పర్వదినం రోజున అఖండ జ్యోతి యాత్ర బర్కత్ వుర చౌరస్తాలోని యాదగిరి భవన్ నుండి అఖండ జ్యోతి పాదయాత్ర బయలుదేరిన అఖండ జ్యోతి యాత్రకు భక్తుల నుండి అపూర్వ స్వాగతం లభిస్తోంది. అడుగడుగున నీరాజనాలు పడుతూ అఖండ జ్యోతిని దర్శనం చేసుకుంటున్నారు. పురవీధుల్లో ఊరేగింపు సాగిన అనంతరం వివేరా హోటల్ వద్ద విడిది చేస్తుంది సోమవారం ఉదయం ఏడు గంటల కు భువనగిరిలో బయలుదేరి మధ్యాహ్నం 11:30 నిమిషములకు రాయగిరి బస్టాండ్ వద్ద చేరుకుని విశ్రాంతి అనంతరం రెండు గంటలకు తిరిగి బయలుదేరి స్టేషన్ వద్ద 15 నిమి షాలు బయోటిక్ ఇండస్ట్రీ వారి స్వాగతాన్ని స్వీకరించి సాయంత్రం 5:30 నిమిషాలకు యాద గిరిగుట్ట చేరుకొని అఖండ జ్యోతిని దేవాలయ అధికారులకు అప్పగించిన అనంతరం వైష్ణవ సమాఖ్య కార్యాలయం వద్ద వేదగోష కార్యక్రమం నిర్వహిస్తారని ఆలయ కమిటీ ప్రముఖులు తెలిపారు. కార్యక్రమంలో అఖండ జ్యోతి యాత్ర కమిటీ చైర్మన్ గా సద్ది వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎంపల్లి బుచ్చిరెడ్డి, అధ్యక్షులుగా మక్కపాటి చంద్రశేఖర రావు, ఉపాధ్యక్షులుగా దుగ్యాల పవన్ కుమార్, గౌరవ సలహాదారులుగా దిడ్డి బాలాజీ, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ లు గా కాసుల సత్యనారాయణ గౌడ్, మారం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండు ముత్తయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా బీ రాకేష్ కుమార్, కోశాధికారిగా గణపతి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పడాల శ్రీకాంత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అరుణ్ గోయల్‌పై చర్యలు తీసుకోవాలి: టీ కాంగ్రెస్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఎన్నికల కమిషన్ 3,4 రోజులలో లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తుందని అనుకుంటున్న తరుణంలో ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా చేయడం ఎన్నికల కమిషన్ ను ఒక కుదువు కుదిపి, ఎన్నికల ఏర్పాట్లలో అంతరాయా నికి తావిచ్చిందని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్ల లో, ఒకరు రిటైరై, ఒకరు రాజీనామా చేసి, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఒక్కరే మిగిలి ఉన్న తరుణంలో లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడము ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. గత 6 నెలలు గా ఎన్నికల సన్నదతకు మిగతా ఇద్దరు కమిషనర్ల తో పాటు దేశవ్యాప్తంగా పర్యటించి అసలు ఎన్నికల సమయంలో రాజీనామా చేయడాన్ని తీవ్రంగా పరిగణించాలి. రాష్ట్రపతి అరుణ్ గోయల్ పై చర్యలు తీసుకోవాలి. ఆయన రాజీనామా భాధ్యతారాహిత్యం. భాధ్యతాయుత పదవి లో ఉండి ఎన్నికల ఏర్పాట్ల కు విఘాతం కల్పించడము శిక్షార్హము. ఆయన రాజీనామా లేఖలో పేర్కొన్న వ్యక్తిగత కారణాలు దేశ ప్రయోజనాల కంటే ముఖ్యమైనవి కావు. మరో ఎన్నికల కమిషనర్ అనూప్ పాండే ఫిబ్రవరి 14 న రిటైర్ కాబోతున్నారని తెలిసి కూడా ఆ ఖాళీ భర్తీ చేసే ప్రక్రియ ఎందుకు చేపట్టలేదు? ఎన్నికల వేళ ఎన్నికల కమిషన్ లో ఏర్పడిన ఈ అనూహ్య పరిణామాల కు మోడీ భాధ్యత వహించి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. మోడీ ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం లో మార్పులు తెచ్చి, సెలెక్షన్ కమిటీ లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి చోటు లేకుండా, తమదే పై చేయి ఉండే విధంగా చేసుకున్నారు.

# నేడు యాదగిరిగుట్టకు సీఎం రేవంత్

### లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోనున్న ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు. సోమవారం యాదాద్రి భువనగి, భద్రాద్రి కొత్త గూడెంలో సిఎం రేవంత్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని ఆయన దర్శించుకోను న్నారు. యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు స్వస్తి పూజలలో సిఎం రేవంత్ తోపాటు పలువురు మంత్రులు పాల్గొననున్నారు. స్వామివారిని దర్శించుకుని అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో నేరుగా భద్రాచలం వెళ్తారు. అక్కడ భద్రాచలం సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# కాంగ్రెస్‌కు కత్తిమీద సామే

● జీహెచ్ఎంసీ పరిధిలో ఎంపీ అభ్యర్థుల ఎంపికపై లేని క్లారిటీ ● అధికారంలో ఉండి కూడా దిక్కుతోచని పరిస్థితి
● ఇప్పటికే 3 అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ ● త్వరలో అభ్యర్థుల ఎంపికపై క్లారిటీ ఇస్తామని బీఆర్ఎస్ వెల్లడి ● అభ్యర్థుల ఎంపికకై కాంగ్రెస్ పార్టీ తర్జనభర్జన కార్యకర్తల్లో ఆందోళన


తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా జీహెచ్ఎంసీ పరిధిలో ఎంపీ అభ్యర్థులు ఎవరా? అని కాంగ్రెస్ పార్టీ వెదుకులాడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా సీట్లు దక్కని ఈ ప్రాంతంలో లోక్ సభ సీట్లనైనా గెలవాల్సిన అనివార్యత నెలకొంది. అయితే, సమర్థులైన అభ్యర్థులు ఎవరా అనేది తర్జనభర్జన పడుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో మూడు లోక్ సభ సీట్లు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ పై ఎంఐఎంకు తప్ప ఏ పార్టీకీ ఆశలు ఉండవనేది స్పష్టం. అయితే, ఆ పార్టీకి దీటుగా పోటీ ఇవ్వాల్సిన అవసరం కూడా ఉందనేది కాదనలేం. సికింద్రాబాద్ లో ఎవరు? సికింద్రాబాద్ లో 2004 నుంచి పదేళ్ల పాటు కాంగ్రెస్ తరవున అంజన్ కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహించారు. గత రెండు ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ కు గెలువు దక్కలేదు. గత ఎన్నికల్లో అంజన్ కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ పోటీ చేసినా ఓడిపోయారు. ఈసారి ఆయనకు రాజ్యసభ ఇచ్చారు.

దీంతో అనిల్ తండ్రి అంజన్ కు టికెట్ ఇస్తారా? ఒకే కుటుంబంలో రెండు టికెట్లు .. అది కూడా ఎంపీ టికెట్లు ఇస్తారా? అనేది చూడాలి. వాస్తవానికి ఈ స్థానం నుంచి బొంతు రామ్మోహన్ లేదా ఆయన భార్య పేరు వినిపిస్తోంది. పార్టీలో చేరి నెల కూడా కాకముందే వారికి టికెట్ ఇవ్వాల్సిన పరిస్థితి. దీనిపై సమీకరణాలు ఎలా ఉంటాయో చూడాలి. బొంతు మొన్నటివరకు బీఆర్ఎస్ అధిష్ఠానానికి అత్యంత సన్నిహితులు. ఇప్పుడు ఆయనకు లేదా ఆయన భార్యకు టికెట్ ఇవ్వడాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఎలా తీసుకుంటాయో? హైదరాబాద్ లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని ఓడించడం దాదావు అసాధ్యం. అయితే, అధికార పార్టీ కాబట్టి కాంగ్రెస్ పోటీ ఇవ్వకుండా మాత్రం ఉండకూడదు. మరోవైవు హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఫిరోజ్ ఖాన్ ను దింపుతారా? లేదా? చూడాలి. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాంపల్లి నుంచి గట్టి పోటీ ఇచ్చిన ఫిరోజ్ ఖాన్ ఎంపీగా పోటీకి ఏమంటారో? లేకపోతే జూబ్లీహిల్స్ నుంచి పోటీకి దిగి ఓడిన టీమిండియా మాజీ కెప్టెన్ మొహమ్మద్ అజహరుద్దీన్ ను దింపుతారా?. బీజేపీ తొలిసారి ఓ మహిళ (మాధవీ లత)ను నిలిపింది. ఇప్పటికే ఈమె స్వచ్ఛంద సేవ ద్వారా తన ఉనికి చాటుకున్నారు. మూడు లోక్ సభ సెగ్మెంట్లలో మల్కాజిగిరి మరీ ముఖ్యమైనది. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలి వరకు ఇక్కడనుంచి ప్రాతినిధ్యం వహించారు. సిటింగ్ స్థానమే కాక.. సీఎంను అందించిన సీటు.

కాబట్టి ఇక్కడ పోటీకి దిగే కాంగ్రెస్ అభ్యర్థి అన్నివిధాలా సమర్థుడై ఉండాలి. బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ పోటీకి దిగుతారనే కథనాలు వచ్చాయి. మాజీ మంత్రి మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి వంటి వారు పోటీలో ఉన్నారు. బీజేపీ అయితే, ఏకంగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ నే దింపింది. మరి కాంగ్రెస్ టికెట్ మైనంపల్లి హనుమంతరావుకు ఇస్తారా? లేక సీఎం రేవంత్ సోదరుడికి దక్కుతుందా? అన్నది సందిగ్ధం. మొత్తానికి జీహెచ్ఎంసీలో లోక్ సభ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సామే

# కవిత అనవసరంగా మాట్లాడుతున్నారు

● బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై మంత్రి సీతక్క విమర్శలు ● మహిళలను కాంగ్రెస్‌కు దూరం చేయాలని కవిత ప్రయత్నిస్తోందని ఆరోపణ
● కవిత సీఎం కావాలనుకుందని వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితపై మంత్రి ధనసరి సీతక్క ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కవిత అనవసరంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మహిళలను కాంగ్రెస్ నుంచి దూరం చేయాలని కవిత ప్రయత్నిస్తున్నారని, జీవో నెం 3కి వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ జీవో ఇచ్చింది కేసీఆరేనన్న విషయాన్ని కవిత గుర్తించాలని హితవు పలికారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం ఆపి, ప్రజల కోసం ఆలోచించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే సీఎం అవ్వాలని కవిత భావించారని సీతక్క ఆరోపించారు. కానీ బీఆర్ఎస్ ఓడిపోవడంతో కవిత ఆశలు అడియాసలయ్యాయని ఎద్దేవా చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోందని అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రణీత్ రావుపై కేసు నమోదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేశారంటూ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐబీ (స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి) అదనపు ఎస్పీ డి.రమేష్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును నమోదు చేశారు. సమాచారాన్ని వ్యక్తిగత పరికరా

సూర్య
వరంగల్
సోమవారం
11 మార్చ్ 2024





# వైసీపీలోకి కలవపూడి శివకు ఉండి టికెట్ హామీ?

పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) వైసిపి లోకి వెళ్తున్నట్లు సమాచారం. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల్లో విశేష ఆదరణ చూడకున్న కలవపూడి శివకు గత ఎన్నికల్లో ఎంపీ సీట్ ఇచ్చి పరాజయం పాలైన తర్వాత కలవపూడి శివకు టికెట్ ప్రకటించలేదు. ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన ఆవేదనను ప్రజలకు తెలియాలని మాట్లాడారు. దీంతో ఉండి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివకు రోజురోజు ఆదరణ పెరుగుతుంది. కలవపూడి శివ అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కరోనా కష్టకాలంలో కార్యకర్తలకు అండదండగా సేవలందించారు. అయితే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ ఉండి నియోజకవర్గం నుండి సీటు ఆశించారు. అయితే అధిష్టానం రామరాజును అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. దీంతో తీవ్ర నిరాశాన్ని స్వూఎహలకు లోనైనా కలవపూడి శివ తన అనుచర వర్గంతో సమావేశమయ్యారు. టికెట్ కేటాయించే ముందు కనీసం అధిష్టానం తనతో చర్చలు జరపకుండా తనను అవమానపరిచిందని మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు కార్యకర్తలు పార్టీ శ్రేణులు రోజురోజుకు మద్దతు ప్రకటిస్తున్నారు. తమలో ఎంతోమందికి రాజకీయ ఓ నామాలు నేర్పారని, అనేక పదవుల్లో తమను కూర్చోబెట్టారని సమాజంలో తమకంటూ ఒక స్థానాన్ని గౌరవాన్ని కల్పించారని, ఆపదలో ఉన్న ఎంతోమందిని ఆదుకున్నారని తెలిస్తే పలుకుతారని పేర్కొన్నారు. మీరు మాకు రాజకీయం నేర్పలేదని సేవ చేయడం నేర్పారని, ఇంత చేసిన మీకు మా విశ్వాసం చూపించడానికి ఇదే సరైన సమయమని మీరు ఏ నిర్ణయం తీసుకున్న మీతోనే మా పయనం అంటూ వేటుకూరి శివరామరాజు(కలవపూడి శివ) అనుచరులు ఉండి నియోజకవర్గమంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

# ఉరవకొండలో టీడీపీ శంఖారావం

**● హెయిర్ స్టైల్ తప్ప ఇద్దరూ సేమ్ టూ సేమ్! ● వాడీవేడిగా నారా లోకేశ్ ప్రసంగం ● నేడు దేశంలో ఎక్కడ చూసినా కియా కార్లేనని వెల్లడి ● ఆంధ్రాలోనూ ఒక నియంత ఉన్నాడని, అతని పేరు జిమ్ అని సెటైర్లు ● జిమ్ కూడా నార్త్ కొరియా కిమ్ లాంటివాడేనని ఎద్దేవా ● జగన్ పాలనలో సీమ ప్రజల బతుకు ఛిద్రం ● జగన్ మోహన్ రెడ్డిది దరిద్ర పాదమని విమర్శించిన యువనేత ● అనంతపురం జిల్లా ప్రజలు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్న నారా లోకేశ్ ● వైసీపీ సర్కారుపై మరోసారి మండిపడ్డ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి**



అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లా ఉరవకొండలత్తవరం శంఖారావం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రసంగించారు. నేడు దేశంలో ఎక్కడ చూసినా అనంతపురం జిల్లాలో తయారైన కియా కార్లే కనిపిస్తున్నాయని గర్వంగా చెప్పారు. కరవు సీమలో కార్ల పంట పండించి కియా అనుబంధ సంస్థల ద్వారా 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. ఎత్తిన పసుపు జెండా దించకుండా, మడమ తిప్పకుండా తెలుగుదేశం పార్టీకి కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి పేరుపేరునా నా నమస్కారాలు అంటూ టీడీపీ శ్రేణులకు లోకేశ్ అభివాదం చేశారు. తన ప్రసంగంలో సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు.

**ఆంధ్రాలో కూడా ఒక నియంత ఉన్నాడు... అతని పేరు జిమ్!**

నార్త్ కొరియాలో నియంత ఉన్నాడు... ఆయన పేరు కిమ్. ఆంధ్రాలో కూడా ఒక నియంత ఉన్నాడు... అతని పేరు జిమ్. హెయిర్ స్టైల్ తప్ప ఇద్దరూ సేమ్ టూ సేమ్. కిమ్ కు నార్త్ కొరియాలో 17 ప్యాలెస్ లు ఉంటే, జిమ్ కు ఇక్కడ 6 ప్యాలెస్ లు ఉన్నాయి. కిమ్ సొంత బాబాయిని లేపేశారు, సొంత అన్నని లేపేశారు. ఆంధ్రా జిమ్ కూడా సొంత బాబాయిని లేపేశాడు. జిమ్ సొంత తల్లి, చెల్లిని కూడా మెడపట్టుకుని గెంటేశాడు. కిమ్ వీడియో గేమ్ లు ఆడతాడు, జగన్ పబ్ జీ ఆడతాడు. కిమ్ దొంగ నోట్లు, మాదకద్రవ్యాలతో దోచుకుంటారు. జిమ్ కూడా దొంగనోట్లు, గంజాయి డ్రగ్స్, నాసిరకం మందు విక్రయిస్తాడు. నార్త్ కొరియాలో కిమ్ 340 మందిని చంపేశాడు. ఆంధ్రా జిమ్ వేలాది మందిని జైలుకు పంపాడు. నార్త్ కొరియాలో కిమ్ తనను ప్రశ్నిస్తే..



సంక్షేమ పథకాలు కట్ చేస్తాడు. ఏపీలో జిమ్ కూడా అంతే. సోషల్ మీడియాలో పోస్ట్ చేసినా జైలుకు పంపిస్తాడు ఈ జిమ్. ఈ జిమ్ ఎవరో అర్థమైందా రాజా... జగన్. నార్త్ కొరియా డార్క్ సీక్రెట్స్ అని వెబ్ సైట్ లో కొడితే నేను చెప్పినవన్నీ వస్తాయి.

**జగన్... ప్రజలు ఏమనుకుంటున్నారో వెళ్లి చూద్దాం... నువ్వు సిద్ధమా?**

జగన్ ను నేను కొన్ని ప్రశ్నలు అడగాలనుకుంటున్నాను. డేట్, టైం నువ్వు ఫిక్స్ చేస్తే నీ బూమ్ బూమ్ షావు వద్దకు వెళదాం... ప్రజలు ఏం అనుకుంటున్నారో చూద్దాం. నువ్వు సిద్ధమా? జగన్ రోజా బూమ్, బూమ్, ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్, ప్రజల రక్తం రుచిమరిగారు. క్వార్టర్ బాటిల్ తాగే వ్యక్తి నుంచి రోజు 25 రూపాయలు వసూలు చేస్తున్నారు. నెలకు రూ.750, ఏడాదికి రూ.9 వేలు, ఐదేళ్లలో 45 వేలు లాగేసుకుంటున్నారు. ఈ చేత్తో పది ఇచ్చి మరో చేత్తో 100 లాగేసుకుంటున్నారు.

**అందుకే బాబు సూపర్-6**

ప్రజలు పడుతున్న కష్టాలు చూశాం. ఉరవకొండలో కూడా పాదయాత్ర చేశాను. అందుకే పవనన్న, చంద్రబాబు గారు కలిసి బాబు సూపర్-6 హామీలు ప్రకటించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడిన ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెల రూ.3 వేలు నిరుద్యోగ భృూఎతి కల్పిస్తాం. స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం. ఇద్దరుంటే రూ.30 వేలు, ముగ్గురుంటే రూ.45 వేలు ఇస్తాం. రైతు ఆత్మహత్యలు నివారించేందుకు ప్రతి ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేసి ఆదుకుంటాం. ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఇక 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ప్రతి నెల రూ.15 వందల చొప్పున, ఏడాదికి రూ.18 వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు మీకు అందించే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుంది. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే హక్కు కూడా మన ప్రభుత్వం కల్పించబోతోంది. టీడీపీ-జనసేన కూటమి ఇటీవలే బీసీ డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది. 50 ఏళ్లు నిండిన బీసీలకు నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తాం. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తాం. చంద్రన్న బీమా కింద రూ.10 లక్షలు, పెళ్లి కానుక కింద బీసీలకు రూ.లక్ష అందిస్తాం.

**కేశవ్ కు మైకు ఇవ్వడంలేదంటే ఎంత భయపడుతున్నారో అర్థమవుతోంది!**

పయ్యావుల కేశవ్ మూడు తరాలకు వారధిగా నిలిచారు. ఎన్టీఆర్ దగ్గర శిక్షణ తీసుకున్నారు, బాబు గారి నాయకత్వంలో పనిచేశారు. ఈరోజు యువకుడిగా ఉన్న నాకు అన్నగా అండగా నిలబడి నాతో పరిగెత్తుతున్నారు. కేశవ్ నాయకత్వంలోనే నియోజకవర్గం అభివృూఎద్ధి చెందింది. అసెంబ్లీలో కేశవ్ కి మైకు ఇవ్వడం లేదంటే ఎంత భయపడుతున్నారో అర్థమవుతోంది. అసెంబ్లీ వులి కేశవన్న. అసెంబ్లీలో పిల్లి కూడా ఉంది.. ఆ పిల్లి పేరు కిమ్ లాంటి జగన్.

**ఈ నియోజవకర్గానికి విశ్వేశ్వరరెడ్డి చేసిందేమీ లేదు**

వైసీపీ శాసనసభ్యుడు విశ్వేశ్వరరెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. ఏనాడు నాకు ఇది కావాలని అప్పుడు, ఇప్పుడు అడగలేదు. జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఏనాడూ అడగలేదు. ఆయన, ఆయన కొడుకు కలిసి నియోజకవర్గాన్ని దోచేస్తున్నారు. దొంగ ఆధార్, క్యాస్ట్ సర్టిఫికెట్లు, పత్రాలు సృూఎష్టించి భూములు కొట్టేస్తున్నారు. పొరపాటున మీ ఇల్లు చూపిస్తే... మీ ఇల్లు నచ్చితే దానిని కూడా స్వాహా చేస్తారు. భూములు, ఇసుక స్వాహా చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మరోసారి మండిపడ్డారు. జగన్ పాలనలో సీమ ప్రజల బతుకు ఛిద్రమైపోయిందని, జగన్‌ది దరిద్ర పాదమని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 50 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లా ప్రజలు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు. శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా రాయదుర్గం నియోజకవర్గం మాల్యం గ్రామంలో సాగునీరు లేక బీడుబారిన పొలాలు, గతుకుల రోడ్లను చూపిస్తూ ఆయన సెల్ఫీ తీసుకున్నారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేసి వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

అనంతపురం జిల్లాలో ఈ పరిస్థితులు చూసి చలించిపోయానని ఆయన అన్నారు. ప్రజల కష్టాలను గాలికొదిలేసి ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌ల పేరుతో ప్రజల రక్తాన్ని తాగుతున్న సీఎం జగన్ రాయలసీమ బిడ్డ కాదని, ఈ ప్రాంతానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో పట్టుమని పదెకరాలకు కూడా సాగునీరు అందించలేని అసమర్థుడు జగన్ అని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా లక్షలాది సీమ రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమేగాక కరువుసీమలో కార్లపంట పండించిన అపర భగీరథుడు చంద్రన్న అని అన్నారు. గజదొంగ జగన్ కావాలో, విజనరీ లీడర్ చంద్రబాబు కావాలో తేల్చుకోవాల్సింది విజ్ఞులైన సీమ ప్రజలేనని ఆయన పేర్కొన్నారు.

# చంద్రబాబు, పవన్ ప్రజలకు సమాధానం చెప్పాలి

**● ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వకపోయినా బీజేపీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారని ప్రశ్నించిన ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు ● బీజేపీకి బీ పార్టీగా వైసీపీ ఉందని ఆరోపణ ● బీజేపీకి, వైసీపీకి అసలు తేడా ఏముందని ప్రశ్నించిన వైఎస్ షర్మిల**



విజయవాడ : కేంద్రంలోని అధికార బీజేపీతో టీడీపీ-జనసేన పార్టీలు పొత్తు పెట్టుకోవడంపై ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా, రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచిన బీజేపీతో పొత్తు ఎలా పెట్టుకున్నారో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఏపీ ప్రజలకు సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. జగనన్న అయితే బీజేపీతో రహస్య పొత్తుతో నడుస్తున్నారని ఆమె ఆరోపించారు. బీజేపీకి బానిసగా బతకాల్సిన ఖర్మ ఎందుకు? అని ఆమె ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు అని చెప్పిన బీజేపీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామనే హామీతో జగనన్న అధికారంలోకి వచ్చారని, కానీ మెగా డీఎస్సీ అని చెప్పి దగా డీఎస్సీ విడుదల చేశారని మండిపడ్డారు. బీజేపీకి, వైసీపీకి అసలు తేడా ఏముందని ప్రశ్నించారు. ఏపీలో బీజేపీకి బీ పార్టీగా వైసీపీ ఉందని, బీజేపీకి వారసులని జగన్ నిరూపించుకున్నారని ఆరోపించారు. 'సిద్ధం' సభలతో కోట్ల రూపాయల ప్రజా ధనం వృూఎథా చేస్తున్నారని అన్నారు. జనాలను పోగేసుకుని మళ్లీ మాయ చేస్తున్నారని, బీజేపీతో అంటకాగే పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. యువకుల కోసం కాంగ్రెస్ నేషనల్ మ్యానిఫెస్టో విడుదల చేసిందని, 'భర్తీ భరోసా' పేరుతో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. రాహుల్ గాంధీ యువత, నిరుద్యోగ సమస్యలపై స్పందించి ఈ మ్యానిఫెస్టో రూపొందించారని షర్మిల చెప్పారు.

## లోకేశ్ సరికొత్త పంథాలో ముందుకెళుతున్నారు



విజయవాడ : పార్టీ కార్యకర్తల మనోభావాలను తెలుసుకు నేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకే శ్ శంఖారావం చేపట్టారని టీడీపీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ - లత్తవరం శంఖారావం సభలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రసంగించారు. లోకేశ్ సరికొత్త పంథాలో ముందుకెళుతున్నారని కొనియాడారు. మరో మూడు నాలుగు రోజుల్లో ఎన్నికల షెడ్యూలు విడుదల కాబోతుందని, ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండె చప్పుడు ఢిల్లీ పెద్దలు తెలుసుకోవడం వల్లే నిన్న పొత్తు ప్రకటన చేశారని పయ్యావుల వివరించారు. ఇది దేశంలోనే కీలక పరిణామంగా మారిందని అన్నారు. టీడీపీ-బీజేపీ-జనసేన పొత్తు రాష్ట్రానికి మేలు కలయిక అని అభివర్ణించారు. ఈ కలయిక దేశానికి శుభశూచకమని ఆర్నబ్ గోస్వామి అనే జర్నలిస్టు వారి చానల్ లో చెప్పారని వెల్లడించారు.

***అదే చంద్రబాబు సిద్ధాంతం!***

అభివృూఎద్ధితో ఆదాయాన్ని సృూఎష్టించి పేదలకు పంచడం చంద్రబాబునాయుడు సిద్ధాంతం. చేతగాని సీఎం జగన్ అప్పులు తెచ్చి పంచడంతో రాష్ట్రం ఆర్థికంగా కుప్పకూలే పరిస్థితి ఏర్పడింది. పోలీసులకు లీవ్ ఎన్ క్యాష్ మెంట్ కూడా చెల్లించలేని దుస్థితిలో ఈ దివాలాకోరు ప్రభుత్వం ఉంది. చంద్రబాబు హయాంలో అన్ని వర్గాల ఉద్యోగులకు జీత భత్యాలు పెరిగితే, జగన్ వచ్చాక తగ్గించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అరాచక ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

**1994 నాటి ఫలితాలు రిపీట్ అవుతాయి**

1994 నాటి ఫలితాలు 2024లో పునరావృూఎతం కాబోతున్నాయి, మూడు పార్టీల కూటమి విజయదుందుభి మోగించబోతోంది.

# బీజేపీ పొత్తుపై తొలిసారిగా స్పందించిన పురందేశ్వరి

**● ఏపీలో బీజేపీ-టీడీపీ-జనసేన మధ్య పొత్తు ● సంతోషం వ్యక్తం చేసిన ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి ● దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసమే పొత్తు అని వ్యాఖ్యలు ● సీట్ల పంపకంపై రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని వెల్లడి**



విజయవాడ : ఏపీలో బీజేపీ-టీడీపీ-జనసేన పార్టీల మధ్య పొత్తు ఖరారైన సంగతి తెలిసిందే. ఈ పరిణామంపై ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి తొలిసారిగా స్పందించారు. టీడీపీ-జనసేనతో బీజేపీ పొత్తు ఏర్పడడం శుభపరిణామం అని, సంతోషదాయకం అని పేర్కొన్నారు.

దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసమే ఏపీలో పొత్తులు అని వివరించారు. నాడు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం శ్రీరాముడు... హనుమంతుడు, జాంబవంతుడు, విభీషణుడు, ఉడత సాయం కూడా తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. ఇవాళ రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు.

పొత్తులపై బీజేపీ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుందని, ఇక సీట్ల సర్దుబాటులపై ఒకట్రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని పురందేశ్వరి వెల్లడించారు. విజయవాడలో ఇవాళ బీజేపీ ప్రచార రథాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పురందేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

మేం ఢిల్లీ వెళ్లి ఏపీలో పరిస్థితులపై మా నాయకత్వానికి తెలియజేశాం. అనంతరం టీడీపీ, జనసేన పార్టీల అగ్రనేతలతో మా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, మా పార్టీ అగ్రనేత అమిత్ షా సమాలోచనలు చేశారు. సంతోషం కలిగించే విషయం ఏంటంటే... ఏ పొత్తు గురించి మనం మాట్లాడుకుంటున్నామో ఆ పొత్తు ఖరారైంది. ఎన్ని సీట్లు, ఎవరికి ఏ సీటు అనేది ఇవాళో, రేపో ఖరారు అవుతుంది. సీట్ల పంపకంపై రేవు సాయంత్రం, ఎల్లుండి లోపల మీడియాకు తెలియజేస్తాం. పొత్తుల గురించి అర్థం చేసుకోగలిగిన సామర్థ్యం మా కార్యకర్తలకు ఉంది. రాష్ట్ర హితం కోరి పార్టీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా అందుకు కట్టుబడి ఉంటారు అని పురందేశ్వరి వివరించారు.

# సింగిల్‌గా వస్తే చితకబాదుతాం



విజయవాడ : మేదరమెట్ల సిద్ధం సభలో మంత్రి అంబటి రాంబాబు ప్రసంగించారు. సీఎం జగన్ మొనగాడు... చంద్రబాబు మోసగాడు అని వ్యాఖ్యానించారు. ఎంతమందితో కలిసి వచ్చినా చంద్రబాబు ఓటమి ఖాయమని పేర్కొన్నారు. సింగిల్ గా వస్తే చితకబాదుతాం... ఇద్దరూ కలిసి వస్తే విసిరికొడతాం... ముగ్గురుగా వస్తే సముద్రంలో కలిపేస్తాం అని అంబటి సమరోత్సాహం ప్రదర్శించారు. ఒంగోలు వైసీపీ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్ అంటే ఒక నమ్మకం అని స్పష్టం చేశారు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన చేశాడని కొనియాడారు. సీఎం జగన్ పాలనలో ప్రతి ఇంటికీ మేలు జరిగిందని తెలిపారు. ఇక, చంద్రబాబు పచ్చి మోసగాడు అని మంత్రి కాకాణి గోవవర్ధన్ రెడ్డి విమర్శించారు. గతంలో రైతులను, అక్కచెల్లెమ్మలను మోసం చేశాడని, కానీ సీఎం జగన్ తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని తెలిపారు. రాష్ట్రంలో 175కి 175 స్థానాలు గెలిచి తీరుతామని కాకాణి స్పష్టం చేశారు. సీఎం జగన్ కు ప్రజల అండదండలు ఉన్నాయని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ సత్తా చూపించాలని పిలువునిచ్చారు. జగన్ ను ఎదుర్కొనే దమ్ము లేక పొత్తులు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఎంతమంది కలిసి వచ్చినా జగనే మరోసారి సీఎం అని స్పష్టం చేశారు.

## చంద్రబాబుకు జూనియర్ ఎన్టీఆర్ ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు పలకడు



విజయవాడ : వైసీపీ మహిళా నేత, రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్ పర్సన్ లక్ష్మీపార్వతి తాజా రాజకీయ పరిణామాలపై స్పందించారు. బీజేపీతో టీడీపీ-జనసేన పొత్తు అనైతికం అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో అమిత్ షా ఇంటి ముందు చంద్రబాబు శివరాత్రి జాగారం చేసి పొత్తులకు ఒప్పించారని ఎత్తిపొడిచారు. ఎవరు ఎన్ని పొత్తులతో వచ్చినా జగన్ ను ఓడించలేరని లక్ష్మీపార్వతి స్పష్టం చేశారు. వరుణ్ తేజ్ ప్రచారం చేసినా కూటమికి ఓట్లు పడవని అన్నారు. వారు రీల్ హీరోలు మాత్రమే... రియల్ హీరోలు కాదు అని వ్యాఖ్యానించారు. జూనియర్ ఎన్టీఆర్ ఆత్మాభిమానం ఉన్న వ్యక్తి అని, ఆయన చంద్రబాబుకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు పలకడు అని స్పష్టం చేశారు.

# ఉద్యమకారున్ని గుర్తించండి!



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బడుగు బలహీన వర్గాల నేతగా బీసీ ఉద్యమ నాయకునిగా తెలంగాణ ఉద్యమకారునిగా ఉన్న బీరయ్య యాదవ్ మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా తనను ఖరారు చేయాలని కోరుతూ టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బొబ్బిలిగామా గ్రామానికి చెందిన బీరయ్య యాదవ్ గత 40 ఏళ్లుగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నారు. హరిజన, గిరిజన, ముస్లిం, మైనార్టీ బడుగు, బలహీన వర్గాల ఉద్యమాల్లో ముందున్న బీరయ్య యాదవ్ ది పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే నేపథ్యం. మండల్ కమిషన్ సిఫారసును అమలు చేయాలని కోరుతూ పోరాటం చేశారు. బహుజన దిగ్గజాలు ములయం సింగ్ యాదవ్, కాన్సిరాం, పూలన్ దేవి లాంటి నేతలను తీసుకువచ్చి బహుజన సామాజిక దృూఎక్పథంను విస్తరింపజేశారు. దవసమాజంలో అత్యధిక శాతం ఉన్న బీసీ కులాలకు రాజ్యాధికారం రావాలని బీసీ ఉద్యమంలో పోరాటం చేస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో 2001 నుండి కొనసాగుతూ బీరయ్య యాదవ్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. బీర యదవ్ కు మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా ఖరారు చేయాలని పలు బీసీ సంఘాలు ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించాయి. నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పని చేసే బీర్ యదవ్ కు మెదక్ పార్లమెంట్ సీటు కేటాయిస్తే తప్పనిసరిగా భారీ ఆదిక్యంతో గెలిపించుకుంటామని బీసీ, బడుగు, బలహీన వర్గాల సంఘాలు ప్రకటిస్తున్నాయి. ఇటీవల భారత రాష్ట్ర సమితి, బహుజన సమాజ్ పార్టీలు పొత్తు ప్రకటించిన నేపథ్యంలో బీరయ్య యాదవ్ తనకు మెదక్ టికెట్ బిఆర్ఎస్ నుండి ఇప్పించేందుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ బిఎస్పి స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సైతం విజ్ఞప్తి చేశారు. బీరయ్య యాదవ్ కు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ టికెట్ కేటాయిస్తే గెలువు తద్యమని పేర్కొంటూ ఇప్పటికే పార్టీ అధిష్టానానికి లేఖలు రాశారు. ఇలాంటి తరుణంలో బీరయ్య యాదవ్ కు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు బిఆర్ఎస్ అధిష్టానం టికెట్ ఇవ్వాలని బడుగు బలహీన వర్గాల కోరుతున్నారు.

## ఈ నెల 14న వైసీపీలో చేరుతున్నా



విజయవాడ : ఎన్నికల వేళ ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరికకు రంగం సిద్ధమైంది. ఈ నెల 14న తాను వైసీపీలో చేరుతున్నానని ముద్రగడ స్వయంగా వెల్లడించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో తాను, తన కుమారుడు గిరి సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరుతున్నామని వివరించారు. తాను పదవులు ఆశించి వైసీపీలోకి రావడం లేదని, సీఎం జగన్ విజయం కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని ముద్రగడ స్పష్టం చేశారు. వైసీపీ నాయకత్వాన్ని ఎలాంటి పదవులు అడగలేదని అన్నారు. కాగా, మార్చి 14న కిర్లంపూడి నుంచి తాడేపల్లికి భారీ ర్యాలీగా ముద్రగడ తరలిరానున్నట్టు తెలుస్తోంది.

## దీపాదాస్ మున్షీని కలిసిన శిరీష సత్తూర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీని కలిశారు. ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీని సత్తూర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్తూరు శిరీష మాట్లాడుతూ మాట్లాడుతూ దీపాదాస్ మున్షీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వ్యూహాత్మకంగా పథకం రూపొందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రూపొందించిన ఆరు పథకాల గ్యారంటీలతో రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి తట్టుకోలేకపోతుందని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు 14 సీట్లు పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీకి రావడం ఖాయమన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమాన్ని ఆలోచించే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని సత్తూరు శిరీష ధీమా వ్యక్తం చేశారు.

# సాహసవీరుడు




## అనూహ్య సాహసాలు చేస్తున్న మన ప్రధాని

**రాజకీయ నాయకులు రాజకీయం చేయాలన్న నానుడిని నరనరాన జీర్ణించుకున్న మోడీ.. ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ అనూహ్య చర్యలకు పాల్పడుతుంటారు. ఆ మాటకు వస్తే మిగిలిన వారికి భిన్నంగా ఆయన.. కొంతకాలం ముందు నుంచే ఆయన తన ఇమేజ్ ను బిల్డ్ చేసుకుంటూ వస్తున్నారని చెప్పాలి. సాధారణంగా ఇప్పటివరకు నరేంద్ర మోడీ చేసిన ఎన్నో సాహసాలను, విన్యాసాలను .. ఇప్పటివరకు మనం చూస్తూనే వచ్చాము. వాటిని బట్టి చూస్తే నరేంద్ర మోడీకి సాహసాలు చేయడం ఇష్టమని.. అందరు టక్కున చెప్పేస్తారు. లక్షద్వీప్‌లో స్నార్కెలింగ్.. ఆ తర్వాత సముద్రంలో మునిగిన ద్వారకకు స్కూబా డైవింగ్ చేసి.. మరీ వెళ్లి పూజలు చేయడం. ఇలా అనేక రకాల విన్యాసాలు చేసి అందరికి ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నారు**

లక్ష దీవుల్లో స్నార్కెలింగ్ చేయటం.. అరేబియా సముద్రంలో డైవింగ్ చేయటం.. సముద్ర అట్టడుగున ఉన్న ద్వారకకు చేరుకొని.. యోగ ముద్ర వేయటం.. అక్కడ పూజలు చేయటం.. పర్వత సానువుల్లో సాహసయాత్ర చేయాలన్నా.. హిమాలయాల్లో తిరగాలన్నా.. సముద్రం ఒడ్డున చెత్త ఎత్తేయాలన్నా.. కజిరంగ నేషనల్ పార్కులో ఏనుగు సవారీ చేయాలన్నా.. ఇలా చెప్పుకుంటూ పోతే అవకాశం ఉండాలే కానీ.. అంతరిక్షానికి వెళ్లేందుకు వెనుకాడని మొండిఘటంగా చెప్పొచ్చు డెబ్బై మూడేళ్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీని. ఇంతకూ ఆయన సాహసాలు ఎందుకు చేస్తారు? ఆ సందర్భంగా ఆయన ఇచ్చే సందేశం ఏమిటి? అన్నది ప్రధానం. ప్రధానమంత్రి అంటే పాలన చేయాలే కానీ సాహసాలు ఎందుకు చేయాలి? ఆయన చేసే సాహసాల్ని ఆయన సెక్యూరిటీ సిబ్బంది ఎలా అనుమతిస్తున్నారన్న సందేహం కలుగుతుంది. ప్రధానమంత్రే ఏకంగా తాను ఫలానా సాహసం చేస్తానని చెప్పిన తర్వాత తిరుగు ఉంటుందా? పాలన చేయాల్సిన ప్రధాని సాహసాలు ఎందుకు చేస్తారంటే.. దానికి వచ్చే సమాధానం ఆయన పాలనలో భాగంగానే అలా చేస్తున్నారని చెప్పాలి. తాను ఏం చేయటానికైనా సిద్ధమని.. తాను వెనక్కి తగ్గనని.. యావత్ దేశాన్ని స్పృశించే సత్తా తనకు ఉందన్న విషయాన్ని తన ప్రతి సాహసకార్యంలోనూ ఆయన స్పష్టం చేస్తారన్నది మర్చిపోకూడదు

### అయోధ్యరామయ్య చెంత



అయోధ్యలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. నూతనంగా నిర్మించిన ఆలయంలో బాలరాముడు కొలువుదీరాడు. ఈ దివ్య ముహూర్తంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ క్రతువును పూర్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీరాముడికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పట్టువస్త్రాలు సమర్పించారు. పట్టువస్త్రాలతోపాటు వెండి ఛత్రం, పాదుకలు అందించారు.

### సముద్ర గర్భంలో సాహసం



ప్రధాని మోదీ సముద్రంలో మునిగిపోయిన ద్వారకా నగరానికి వెళ్లి సాహసం చేశారు. ఇండియన్ నేవీ సహాయంతో ఆక్సిజన్ సిలిండర్లు ధరించి సము ద్రంలో అట్టడుగుకు చేరు కుని శ్రీకృష్ణుడికి ప్రార్థనలు చేశారు. ప్రార్థనా స్థలంలో మోదీ ధ్యానం చేస్తూ నెమలి ఈకలను ఉంచి నమ–స్కరించారు.

### ఏనుగుపై సవారీ



యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా కజిరంగ జాతీయ పార్క్ ప్రత్యేకమైన గుర్తింపును పొందింది. కజిరంగ నేషనల్ పార్క్‌లోనే బస చేసిన మోడీ. తెల్లవారుజామున అభయారణ్యంలోని సెంట్రల్ కొహెూరా రేంజ్‌ను సందర్శించారు. ముందుగా ఏనుగు మీద సవారి చేసిన నరేంద్ర మోడీ.. ఆ తర్వాత జీపులో సఫారీ చేశారు అస్సాంలోని కజిరంగా నేషనల్ పార్క్‌లో పర్యటించానని.. దట్టమైన పచ్చదనం మధ్య ఉన్న ఈ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంలో ఖడ్గమృగంతో సహా.. విభిన్న జాతుల వృక్షాలు, జంతువులు ఉన్నాయని ఆ పోస్ట్ లో పేర్కొన్నారు.

### 'మ్యాన్ వర్సెస్ వైల్డ్' లో



డిస్కవరీ ఛానల్‌లోని ప్రముఖ టెలివిజన్ షో 'మ్యాన్ వర్సెస్ వైల్డ్' హెూస్ట్ అయిన బేర్ గ్రిల్స్‌తో కలిసి ఉత్తరాఖండ్ అరణ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మునుపెన్నడూ చూడని అవతార్‌లో కనిపించారు. బెంగాల్ పులులు, మొసళ్లు, విషసర్పాల మధ్య భారతదేశంలోని జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్‌లో చిత్రీకరించబడిన బ్రైవలిస్ట్ మరియు సాహసికుడు బేర్ గ్రిల్స్‌తో కూడిన ప్రత్యేక ఎపిసోడ్ "ఫ్రాంక్ మరియు ఫ్రీవీలింగ్ ప్రయాణం" అని డిస్కవరీ ఛానెల్ ఒక ప్రకటన విడుదల చేసి అందరినీ ఆశ్చర్యపరచింది. అడ్వెంచర్ ట్రావెల్ షో హెూస్ట్‌తో కలిసి నదిలో చిన్న డింగీని స్వారీ చేస్తున్నప్పుడు మోడీని చూడవచ్చు.

### కరోనా సమయంలో



కరోనా సమయంలో ఆపన్నులకు అండగా నిలవడంలో మోడీ సర్కారు తీరు ప్రపంచ దేశాల్లోనే మార్గదర్శకంగా నిలిచింది. విదేశాలలో అలో లక్ష్మణా అంటూ ఇరుక్కుపోయిన వారిని సొంతగూటికి చేర్చడానికి వందేభారత్ ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేయడం దగ్గరినుంచి.. మనదేశంలోనే వేర్వేరు ప్రాంతాల్లో చిక్కుకు పోయిన వారిని స్వస్థలాలకు పంపడం, కాలి నడకన స్వస్థలాలకు పయనమైన వారికి దారి పొడవునా సదుపాయాలు కల్పించడం వంటి సద్బుద్ధిని నరేంద్ర మోడీకి భగవంతుడు అనుపమానంగా ప్రసాదించాడు

### హిమాలయాల్లో ఒంటరిగా




ద్వివిధాలైన శక్తిని.. ద్విగుణంగా, సహస్రగుణంగా భగవంతుడు నరేంద్రమోడీకి ప్రసాదించాడు. ఆయనకున్న శారీరక శక్తి గానీ, మానసిక శక్తిగానీ అపూర్వం. డెబ్బయ్యేళ్ల వయసులో కాలినడకన కొండలను అధిరోహించి, కొండగుహల్లో ఒంటరిగా నివసించి.. ఒక ఋషిలాగా కొన్ని రోజులైనా జీవించగల తెగువ ఎవరికి ఉ ంటుంది? శారీరక, మానసిక శక్తి సామర్థ్యాలకు ప్రతీకగా నిలిచే దృష్టాంతాలు మోడీ జీవితంలో అనేకం.


### స్వదేశీ తేజస్ యుద్ధవిమానంలో ప్రయాణం



భారత భూభాగాలను దురాక్రమించుకోవాలని కుట్రపూరితంగా వ్యవహరించిన చైనాకు ఈ దేశానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీలోని పరాక్రమం ఏమిటో తెలిసి వచ్చింది. ఆ పరిణామాల సందర్భంగానే.. నరేంద్ర మోడీలోని పరాక్రమం, నిర్భీకత యావత్ భారత జాతికి కూడా మరోమారు తెలిసి వచ్చింది. విదేశీ జెట్‌లకు బదులు రాబోయే సంవత్సరాల్లో ఐఎఎఫ్ కి మూలస్తంభంగా మారనున్న స్వదేశీ తేజస్ యుద్ధవిమానంపై తన వ్యక్తిగత ఆమోద ముద్ర వేస్తూ , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేజస్ తేలికపాటి యుద్ధ విమానం యొక్క జంట–సీట్ల వేరియంట్‌లో ప్రయాణించారు. శనివారం ఇక్కడ 30 నిమిషాల సోర్టీ. "అనుభవం చాలా సుసంపన్నమైనది, మన దేశ స్వదేశీ సామర్థ్యాలపై నా విశ్వాసాన్ని గణనీయంగా బలపరిచింది మరియు మన జాతీయ సామర్థ్యం గురించి నాకు అహంకారం మరియు ఆశావాదం యొక్క నూతన భావాన్ని మిగిల్చింది.

### ధనుష్కోటి





అరిచల్మునై ధనుష్కోడి దక్షిణ చివర ఉంది. ఇక్కడ శ్రీరాముడు ప్రతిష్ఠించిన శివలింగం, నంది ఉన్న చిన్న ఆలయం ఉంది. రాముడు తన భార్య సీత, లక్ష్మణుడు, హనుమంతుడితో ఈ ఆలయంలో భక్తులకు దర్శనమిస్తారు. ఆరిచల్మునై నుండి శ్రీలంకలోని మన్నార్ వరకు ఒక వంతెనను నిర్మించాలని శ్రీరాముడు భావించాడని నమ్ముతారు. వాల్మీకి రామాయణంలో ఈ వంతెన ప్రస్తావన ఉంది. సీతను రక్షించడానికి శ్రీరాముడు లంకకు వెళ్లడానికి వీలుగా నాల మార్గదర్శకత్వంలో వానర సైన్యంతో ఈ వంతెనను నిర్మించారని నమ్ముతారు. ఈ వంతెనపై శ్రీరాముని పేరు రాసి తేలియాడే రాళ్లతో నిర్మించారు. అందుకే..ఇక్కడే చాలా సేపు గడిపారు ప్రధాని మోదీ. పూలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొనే ధైర్యాన్ని, స్ఫూర్తిని ఈ ధనుష్కొడి ప్రాంతం ఇస్తుందని ప్రధాని మోదీ బలంగా విశ్వసిస్తారు. అందుకే..ఇక్కడికి ప్రత్యేకంగా వచ్చి సముద్ర తీరంలో కాసేపు గడిపారు. రాముడిని తలుచుకుంటూ ధ్యానం చేసుకున్నారు.




## నయా ప్లేయర్‌లు సంచలన ఇన్నింగ్స్

క్రిస్టచర్చ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో న్యూజిలాండ్ గొప్పగా పోరాడుతోంది. తొలి ఇన్నింగ్స్లో 162 పరుగులకే కుప్పకూలి 94 పరుగుల వెనుకంజలో నిలిచిన కివీస్.. రెండో ఇన్నింగ్స్లో అద్భుతంగా పుంజుకుంది. సీఎస్కే నయా ప్లేయర్ల పట్టుదల ఇన్నింగ్సతో ఆస్ట్రేలియాకు 279 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓవర్నైట్ స్కోరు 134/2తో మూడో రోజు ఆట ప్రారంభించిన న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్లో 108.2 ఓవర్లలో 372 పరుగులకు ఆలౌటైంది. ఇవాళ ఆట ప్రారంభమైన కాసేపటికే న్యూజిలాండ్ మూడో వికెట్ కోల్పోయింది. టామ్ లాథమ్ (73; 168 బంతుల్లో)ను కమిన్స్ పెవిలియన్కు చేర్చాడు. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన డారిల్ మిచెల్ (58; 98 బంతుల్లో)తో కలిసి రచిన్ రవీంద్ర (82; 153 బంతుల్లో) ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. సంయమనంతో ఆడుతూ స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు. దీంతో లంచ్ విరామానికి కివీస్ 243/3తో పటిష్టస్థితిలో నిలిచింది. అయితే రచిన్-మిచెల్ 123 పరుగుల భాగస్వామ్యానికి హేజిల్వుడ్ తెరదించాడు. అర్థశతకం సాధించిన కాసేపటికే మిచెల్.. హేజిల్వుడ్ బౌలింగ్లో కేరీకి క్యాచ్ ఇచ్చాడు. అనంతరం శతకం దిశగా సాగుతున్న రచిన్ను కమిన్స్, టామ్ బ్లండెల్ (9; 11 బంతుల్లో)ను గ్రీన్ ఔట్ చేయడంతో స్వల్పవ్యవధిలోనే కివీస్ మూడు వికెట్లు కోల్పోయింది. ఆఖర్లో స్కాట్ కుగెల్జిన్ (44; 49 బంతుల్లో) రాణించడంతో న్యూజిలాండ్ 372 పరుగులు చేయగలిగింది. ఆస్ట్రేలియా బౌలర్లలో కమిన్స్ నాలుగు వికెట్లు, నాథన్ లయాన్ మూడు, గ్రీన్, స్టార్క్, హేజిల్వుడ్ తలో వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్లో ఆస్ట్రేలియా 256 పరుగులకు ఆలౌటైంది.




### అనుమానంతో
## నా బ్యాట్‌ను చెక్ చేశారు

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2024 సీజన్లో ముంబై ఇండియన్స్ మరో సంచలన విజయాన్ని నమోదు చేసింది. గుజరాత్ జెయింట్స్తో శనివారం జరిగిన ఉత్కంఠ పోరులో ముంబై ఇండియన్స్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. ఆఖరి ఓవర్ వరకు సాగిన ఈ మ్యాచ్లో హర్మన్ప్రీత్ సూపర్ హిట్టింగ్తో ఒక్క బంతి మిగిలుండగానే ముంబై విజయతీరాలకు చేరింది. అంతేగాక ఈ సీజన్లో ప్లేఆఫ్స్కు చేరిన మొదటి జట్టుగా ముంబై ఇండియన్స్ నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసినగుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 190 పరుగులు చేసింది. కెప్టెన్ బెత్ మూనీ(35 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సతో 66), దయాలన్ హేమలత(40 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సతో 74) హాఫ్ సెంచరీలతో రాణించింది. అనంతరం ముంబై ఇండియన్స్ 19.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్(48 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సతో 95 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్ చేసింది. అయితే ఓ దశలో హర్మన్ప్రీత్ 21 బంతుల్లో 20 పరుగులే చేసింది. అనంతరం బ్యాటును ఛేంజ్ చేసిన తర్వాత విజృంభించింది. బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తిం చింది. దీంతో మ్యాచ్ అనంతరం బ్యాటును మ్యాచ్ రిఫరీ చెక్ చేశారు. అయితే బ్యాటు మార్చుకోవడానికి గల కారణాలను హర్మన్ప్రీత్ వివరించింది. " ప్రాక్టీస్లో ఉపయోగించే బ్యాటుతో మ్యాచ్ ఆడాను. సాధారణం గా మ్యాచ్లో నేను ఆడే బ్యాటు ఇది కాదు. అయితే బ్యాటు గ్రిప్ కాస్త జారుతున్నట్లుగా అనిపించడంతో బ్యాటును మార్చుకున్నాను. ప్రాక్టీస్ చేసే బ్యాటుతో ఆడాలని నిర్ణయించుకున్నాను. అయితే మ్యాచ్ ముగిసిన అనంతరం రిఫరీ నా బ్యాట్ను చెక్ చేశారు. నా బ్యాటులో ఏమైనా ఉందేమో అని పరిశీలించారు" అని హర్మన్ప్రీత్ పేర్కొంది.



# టీం ఇండియా నెం 1

### వెనక బడ్డ ఆస్ట్రేలియా

ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్లో టీమిండియా తిరిగి అగ్రస్థానానికి దూసుకెళ్లింది. టెస్టులతో పాటు వన్డే, టీ20 ఫార్మాట్లోనూ భారత్ టాప్లో ఉంది. దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ను 1-1తో ముగించడంతో టీమిండియా ఫస్ట్ ర్యాంకును కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆస్ట్రేలియా మొదటి స్థానానికి ఎగబాకింది. ఇంగ్లండ్పై అయిదు టెస్టుల సిరీస్ను 4-1తో భారత్ కైవసం చేసుకోవడంతో తిరిగి టాప్ ర్యాంక్లో నిలిచింది. ఉప్పల్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇంగ్లండ్ చేతిలో టీమిండియా 28 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆ తర్వాత వరుసగా వైజాగ్, రాజ్కోట్, రాంచీ, ధర్మశాల టెస్టుల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రేటింగ్ పాయింట్లను మెరుగుపర్చుకుంది. 122 రేటింగ్ పాయింట్లతో టెస్టు ర్యాంకింగ్స్లో టీమిండియా అగ్రస్థానానికి చేరింది. రెండో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా ఖాతాలో 117 పాయింట్లు ఉన్నాయి.

ప్రస్తుతం న్యూజిలాండ్ ఆస్ట్రేలియా రెండో టెస్టు ఆడుతోంది. రెండు టెస్టుల సిరీస్లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. చివరి టెస్టులో ఆసీ స్ విజయం సాధించినప్పటికీ భారత్ అగ్రస్థానంలోనే కొనసాగు తుంది. ఇక వన్డే ర్యాంకింగ్స్లో భారత్ 121 పాయింట్లతో టాప్లో ఉంది. 118 పాయింట్లతో ఆస్ట్రేలియా రెండో స్థానంలో నిలి చింది. టీ20 ఫార్మాట్లో 266 పాయింట్లతో టీమిండియా ఫస్ట్ ర్యాంక్లో, 256 పాయింట్లతో ఇంగ్లండ్ సెకండ్ ర్యాంక్లో కొనసాగు తున్నాయి. అంతేగాక వరల్డ్ టెస్టు ఛాంపియనషిప్ టేబుల్లోనూ భారత్ అగ్రస్థానంలో నిలిచింది. 68.51 గెలుపు శాతంతో టాప్లో ఉంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్లో తొమ్మిది మ్యాచ్లు ఆడిన భారత్ ఆరు విజయాలు, రెండు ఓటములు సాధించింది. ఓ మ్యాచ్ డ్రాగా ముగించి 74 పాయింట్లు సాధించింది. రెండో స్థానంలో ఉన్న న్యూజిలాండ్ 60 విజయశాతంతో 36 పాయింట్లు సాధించింది.


### లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయనున్న
## మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్

రానున్న లోక్సభ ఎన్నికల్లో టీమిండియా మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ పోటీచేయనున్నాడు. పశ్చిమ బెంగాల్లోని బరంపూర్ నియోజకవర్గం నుంచి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ (టీఎంసీ) తరఫున పఠాన్ బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని టీఎంసీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. భారీ బహిరంగ సభలో 42 మందితో కూడిన తమ పార్టీ ఎంపీ అభ్యర్థుల జాబితాను టీఎంసీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో 2011 ప్రపంచకప్ విజేత జట్టులో రాజకీయాల్లో చేరిన మూడో ఆటగాడిగా యూసఫ్ పఠాన్ నిలవనున్నాడు. గౌతమ్ గంభీర్, హర్భజన్ సింగ్ ఇప్పటికే రాజకీయాల్లో అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఈస్ట్ ఢిల్లీ నుంచి గంభీర్ ఎంపీగా ఎన్నికయ్యాడు. కానీ ఈ సారి ఎన్నికల్లో పోటీచేయడట్లేదని గంభీర్ ఇటీవల ప్రకటించాడు. 2011 వన్డే వరల్డ్ కప్ జట్టులో పాటు 2007 టీ20 ప్రపంచకప్ విజేత జట్టులోనూ యూసఫ్ సభ్యుడిగా ఉన్న విషయం తెలిసిందే. యూసఫ్ పఠాన్ భారత్ తరఫున 57 వన్డేలు, 22 టీ20లు ఆడాడు. వన్డేల్లో 27 సగటుతో 810 పరుగులు చేశాడు. 33 వికెట్లు పడగొట్టాడు. అలాగే టీ20ల్లో 236 పరుగులు, 13 వికెట్లు సాధించాడు. వన్డేల్లో తన మొదటి, చివరి మ్యాచ్లు పాకిస్థాన్పైనే ఆడాడు. కాగా, ప్రస్తుతం బరంపూర్ ఎంపీగా కాంగ్రెస్ లోక్సభ పక్ష నేత అధిర్ రంజన్ చౌదరీ ఉన్నారు. గతంలో అయిదు సార్లు బరంపూర్ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన అధిర్



రంజన్కు అదే స్థానంలో మరోసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తుంది. అయితే ఇండియా కూటమిలో టీంఎసీతో కలిసి పోటీచేయాలని భావించిన కాంగ్రెస్కు ఈ నిర్ణయం ప్రతికూలంగా మారింది. చర్చించకుండా టీఎంసీ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ తప్పుబట్టారు. "వెస్ట్ బెంగాల్లో టీఎంసీతో గౌరవప్రదమైన సీట్ల భాగస్వామ్య ఒప్పందం ఉండాలని కాంగ్రెస్ పలుమార్లు ప్రకటించింది. ఇలాంటి ఒప్పందాలను చర్చల ద్వారా జరాలని, ఏకపక్ష నిర్ణయాలు ద్వారా ప్రకటించకూడదని కాంగ్రెస్ ఎప్పుడూ పేర్కొంటుంది. ఇండియా కూటమితో కలిసి బీజేపీపై పోరాడాలని కాంగ్రెస్ భావిస్తోంది" అని జైరాం రమేష్ పేర్కొన్నారు.

## అశ్విన్‌ను చూసి భయపడుతున్నారు



ఇంగ్లండ్తో జరిగిన అయిదు టెస్టుల సిరీస్ను భారత్ 4-1తో కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. తొలి టెస్టులో ఓటమి అనంతరం టీమిండియా వరుస విజయాలు సాధించి సత్తాచాటింది. బజ్బాల్తో ఎగిరెగిరి పడుతున్న ఇంగ్లండ్ను రోహిత్సేన చిత్తుచిత్తుగా ఓడించింది. విజయంలో బ్యాటర్లతో పాటు స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలకపాత్ర పోషించాడు. సిరీస్లో 26 వికెట్లు పడగొట్టాడు. ఈ నేపథ్యంలో అశ్విన్ను దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కొనియాడాడు. అశ్విన్ ఎదుర్కోవడానికి బ్యాటర్లు వందల సార్లు ఆలోచిస్తున్నారని అన్నాడు. ఆఖరి టెస్టు ప్రారంభానికి ముందు ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ కూడా అశ్విన్ ఎదుర్కోవాలంటే కష్టతరమని పేర్కొన్నాడని గుర్తుచేశాడు. అశ్విన్తో గవాస్కర్ మాట్లాడాడు. "నువ్వు ఎప్పుడూ ఆటలో విద్యార్థిలా ఉంటావు. ప్రతి మ్యాచ్లో మరింత మెరుగవ్వాలని విభిన్న బంతులతో సిద్ధమవుతుంటాం. డిఫ్రెంట్ యాక్షన్స్తో డిఫ్రెంట్ రన్ అప్తో వస్తుంటాం. బ్యాటర్లను కంగుతినిపించడానికి ప్రయత్నిస్తుంటావు. దాన్ని చూడటం ఎంతో బాగుంటుంది. స్పిన్ను బాగానే ఆడే మంచి ప్లేయర్లు కూడా నిన్ను ఎదుర్కోవడానికి వందల సార్లు ఆలోచిస్తున్నారు.

ధర్మశాల టెస్టు ముందు నీ గురించి జో రూట్ చెప్పిన మాటలు అందరికీ తెలిసిందే" అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు. దానికి అశ్విన్ బదులిస్తూ.. "మనం ఒకే శైలిలో బౌలింగ్కు వస్తే బ్యాటర్లు దానికి సిద్ధంగా ఉంటూ చక్కగా బదులిస్తారు. అలాగే బ్యాటర్లు కూడా ఒకే స్టైల్లో ఉండే అవకాశాలు ఉన్నాయి. కొన్ని స్పెల్స్లో గుడ్ లెంగ్త్తో వాళ్లకు సమాధానం ఇవ్వొచ్చు. కానీ నాణ్యమైన బ్యాటర్లను ఔట్ చేయడానికి అది సరిపోదు. అలా అనీ ఒకే విధానంతో ఉంటూ ఫలితాన్ని రాబట్టలేమని చెప్పట్లేదు. కానీ నేను ప్రయోగాలకు, నా మేలు కలిగించేవి నేర్చుకోవడానికి ఇష్టపడతాను.

అన్ని చోట్ల వుటేజీతో అనాలసిస్ చేస్తున్న ఈ తరుణంలో మనం టాప్లో ఉండటమే మంచిది" అని తెలిపాడు. ధర్మశాల టెస్టుతో అశ్విన్ తన కెరీర్లో 100 టెస్టుల మైలురాయిని చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ స్పెషల్ టెస్టు తొలి ఇన్నింగ్స్లో నాలుగు, రెండో ఇన్నింగ్స్లో అయిదు వికెట్లు సాధించాడు.

## కోల్‌కత్తా నైట్ రైడర్స్‌కు బిగ్ షాక్

- వ్యక్తిగత కారణాలతో వైదొలగిన స్టార్ బ్యాట్స్‌మెన్ జాసన్ రాయ్
- రాయ్ స్థానంలో ఫిల్ సాల్ట్‌ను తీసుకున్న కోల్‌కత్తా నైట్ రైడర్స్ యాజమాన్యం
- రిజర్వ్ ధర రూ.1.5 కోట్ల దక్కించుకుందని వెల్లడించిన ఐపీఎల్ పాలకమండలి



ఐపీఎల్ 2024 ఎడిషన్ ఆరంభానికి ముందు కోల్కతా నైట్ రైడర్స్కు బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్ విధ్వంసకర ఓపెనర్ జాసన్ రాయ్ వ్యక్తిగత కారణాలతో టోర్నమెంట్ 17వ ఎడిషన్ నుంచి వైదొలిగాడు. కాగా గతేడాది సీజన్ నుంచి కోల్కతాకు జాసన్ రాయ్ ఆడుతున్నాడు. నిరుడు ఎనిమిది మ్యాచ్లు ఆడాడు. కాగా జాసయ్ రాయ్ స్థానంలో ఇంగ్లండ్కే చెందిన మరో స్టార్ ఆటగాడు ఫిల్ సాల్ట్ను కోల్కతా నైట్రైడర్స్ యాజమాన్యం ఎంపిక చేసుకుంది. ఈ మేరకు ఐపీఎల్ పాలక మండలి ఒక విడుదల చేసింది. వ్యక్తిగత కారణాలతో రాబోయే టాటా ఐపీఎల్ 2024 నుంచి జాసన్ రాయ్ వైదొలిగాడు.

కోల్కతా నైట్ రైడర్స్ యాజమాన్యం రాయ్ స్థానాన్ని ఫిల్ సాల్ట్తో భర్తీ చేసింది. గతేడాది ఢిల్లీ క్యాపిటల్స్కు ఆడిన తర్వాత వేలంలో అతడు అమ్ముడుపోలేదు. సాల్ట్కు ఈ ఏడాది రెండవ సీజన్ ఐపీఎల్ కానుంది అని ప్రకటనలో పేర్కొంది. ఇంగ్లండ్కు చెందిన దూకుడైన వికెట్-కీపర్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ రిజర్వ్ ధర రూ.1.5 కోట్లతో కొనుగోలు చేసింది. సాల్ట్ గతేడాది డిసెంబర్లో వెస్టిండీస్పై వరుసగా రెండు టీ20 సెంచరీలు బాదాడు. ట్రినిడాడ్లో 4వ టీ20 మ్యాచ్లో 48 బంతుల్లోనే వేగంగా శతకాన్ని బాదాడు అని ఐపీఎల్ పాలకమండలి పేర్కొంది. కాగా 2023 సీజన్లో ఫిల్ సాల్ట్ ఢిల్లీ క్యాపిటల్స్కి ఆడాడు. 2 అర్ధ సెంచరీలు మినహా పెద్దగా రాణించలేదు. దీంతో అతడిని ఢిల్లీ క్యాపిటల్స్ వదులుకుంది. ఐపీఎల్ వేలంలో కూడా సెలక్ట్ కాకపోవడంపై సాల్ట్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. తాను ఎంపిక కాకపోవడం గందరగోళంగా అనిపిస్తోందని చెప్పిన విషయం తెలిసిందే.

## షమి... అండర్సన్‌ని చూసి నేర్చుకో




టీమిండియా పేస్ త్రయం మహ్మద్ షమి, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ తమ ఫిట్నెస్పై దృష్టిపెట్టాలని ఆస్ట్రేలియా దిగ్గజ పేసర్ మెకాగ్రత్ సూచించాడు. కెరీర్లో మరికొంత కాలం కొనసాగాలంటే ఫాస్ట్ బౌలర్లు తమ ఫిట్నెస్పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నాడు. షమి గురించి ప్రత్యేకంగా మాట్లాడాడు. అండర్సన్ను షమి ప్రేరణగా తీసుకుని షమి మరింత శ్రమించాలని మెకాగ్రత్ సూచించాడు. వన్డే వరల్డ్ కప్ అనంతరం మహ్మద్ షమి టీమిండియాకు దూరమైన విషయం తెలిసిందే. చీలమండ గాయంతో బాధ పడుతున్న అతడు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నాడు. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్కు దూరమయ్యాడు. అలాగే జూన్లో జరగనున్న టీ20 ప్రపంచకప్కు షమి అందుబాటులో ఉండటం అనుమానమే. "వచ్చే జనరేషన్ను చూడటానికి ఎదురుచూస్తున్నా. జస్ప్రీత్ బుమ్రాకు ఇంకా చాలా సమయం ఉంది. మహ్మద్ సిరాజ్కు సుదీర్ఘ కెరీర్ ఉంది. వాళ్లతో పోల్చుకుంటే షమికి కాస్త వయస్సు అయింది. భారత బౌలింగ్ దళంలో వాళ్లు మరికొంత కాలం కొనసాగుతారని తెలుస్తోంది. అయితే అది కఠినమైనది. ఆటలో టాప్గా ఉండవచ్చు. కానీ వయస్సు పెరిగేకొద్దీ ఫాస్ట్ బౌలర్లకు శరీరంపై ప్రభావం చూపిస్తుంది" "షమికి ఎంతో అనుభవం ఉంది. గత కొన్నేళ్లుగా అతను సత్తాచాటుతున్నాడు.

షమి అసాధారణ బౌలర్. కానీ వయస్సు పెరుగుతున్న కొద్దీ.. మరింత శ్రమించాడానికి, రాణించడానికి అతనికి ప్రేరణ అవసరం. ఈ విషయంలో జేమ్స్ అండర్సన్ను చూడండి. అండర్సన్ 41 ఏళ్ల వయస్సులో 700 వికెట్ల మార్కును అందుకున్నాడు. ఇప్పటికీ గొప్పగా బౌలింగ్ చేస్తున్నాడు" అని మెకాగ్రత్ పేర్కొన్నాడు.




# సేవ్ ద టైగర్స్ 2 రెడీ టు స్ట్రీమింగ్

సూపర్ హిట్ వెబ్ సిరీస్ సేవ్ ద టైగర్స్ సీజన్ 2 ఈ నెల 15వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కాబోతోంది. మహి వి. రాఘవ్, ప్రదీప్ అద్వైతం ఈ వెబ్ సిరీస్ ను క్రియేట్ చేశారు. అరుణ్ కొత్తపల్లి దర్శకత్వం వహించారు. ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, శ్రీకాంత్ అయ్యంగార్, గంగవ్వ, వేణు యెల్దండి, సీరత్ కపూర్, పావని గంగిరెడ్డి, దేవయాని, దర్శన బానిక్, హర్ష వర్ధన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ప్రివ్యూ ఈవెంట్ ఇవాళ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత మహి వి రాఘవ్ మాట్లాడుతూ – సేవ్ ద టైగర్స్ వెబ్ సిరీస్ విషయంలో ముందుగా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వాళ్లకు థ్యాంక్స్ చెప్పాలి. ముందుగానే సీజన్ 2 కూడా అనుకుని ఓకే చేయించు కున్న ఫస్ట్ సిరీస్ ఇదే అనుకుంటా. ఇలాంటి ఫన్ ఎంటర్ టైనింగ్ షోస్ లో రైటింగ్ కంటే ఆర్టిస్టుల పర్ ఫార్మెన్స్ చాలా ముఖ్యం. ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత వంటి యాక్టర్స్ అంతా ఈ కథని ఓన్ చేసుకుని నటించారు. మేము ఎడిటింగ్ టైమ్ లో చూసినప్పుడు, ఇప్పుడు మీ మధ్య సిరీస్ చూసినప్పుడు రెస్పాన్స్ లో వేరియేషన్ చూశాం. మన జీవితాల్లో జరిగే సరదా సందర్భాలను, క్యారెక్టర్ బేస్డ్ గా ఓ మంచి కామెడీ షో చేయాలనే ఆలోచన నుంచి సేవ్ ద టైగర్స్ మొదలైంది. సీజన్ 1 చేసిన ప్రదీప్ కు, ఇప్పుడు సీజన్ 2కు డైరెక్షన్ చేసిన అరుణ్‌కు థ్యాంక్స్. ఈ సెకండ్ సీజన్ కూడా మీకు బాగా నచ్చుతుందని ఆశిస్తున్నాం. సేవ్ ద టైగర్స్ లో మరిన్ని సీజన్స్ చేయాలనే ఆలోచన ఉంది. నాలుగైదు సీజన్స్ తర్వాత ఇందులో బాగా వర్కవుట్ అయిన క్యారెక్టర్స్ ను తీసుకుని సినిమా కూడా చేసుకోవచ్చు అన్నారు.



# శ్వాగ్ నుంచి క్వీన్ రుక్మిణి దేవిగా రీతూ వర్మ

శ్రీవిష్ణు పుట్టినరోజు సందర్భంగా, దర్శకుడు హసిత్ గోలీతో చేస్తున్న కొత్త సినిమాకి 'శ్వాగ్' అనే టైటిల్ హిలేరియస్ వీడియో ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు . టైటిల్, కాన్సెప్ట్ వీడియో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్రీవిష్ణు, హసిత్ గోలి రీయూనియన్ గా వస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న రీతూ వర్మ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా శ్వాగ్ మేకర్స్ ఆమె పాత్రను వింజమర వంశంలోని మహారాణి రుక్మిణి దేవిగా పరిచయం చేశారు. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోలో రీతూ వర్మ శ్రీవిష్ణు వ్యాఖ్యలను పరిహాసం చేస్తూ కనిపించారు. మగవారి కంటే స్త్రీలు గొప్పవారు, శక్తివంతులు అని చెప్పారు. ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శ్రీవిష్ణు, 'శ్వాగ్' అనేది మగవారి కథ, శ్వాగనికి వంశం కథ అని స్పష్టం చేశారు.

# ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ బ్రాండింగ్ చేయడం హ్యాపీగా ఉంది



యంగ్ హీరో ఆకాష్ పూరి బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు. తొలిసారి ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ క్లాత్ బ్రాండింగ్‌కు అంబాసి డర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్ర దేశ్, తెలంగాణలో ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ క్రేజీ మెన్స్ క్లాత్ బ్రాండింగ్‌గా పేరు తెచ్చుకుంటోంది. ఈ క్లాతింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్ గా పనిచేయడం హ్యాపీగా ఉందంటు న్నారు ఆకాష్ పూరి. ఇవాళ హైదరాబాద్‌లో జరిగిన ఈ బ్రాండింగ్ లాంఛ్ కార్యక్ర మంలో ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ వ్యవస్థాపకులు రమేష్, రోమన్‌తో కలిసి ఆకాష్ పూరి పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆకాష్ పూరి మాట్లాడుతూ – ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ బ్రాండ్ అంబాసిడర్ గా ఉండమని రమేష్ , రోమన్ నన్ను సంప్రదించారు. నేను ఈ బ్రాండింగ్‌కు ప్రచారకర్తగా చేయడం కరెక్టేనా అని ఆలోచించాను. ఎందుకంటే నేను చాలా క్యాజువల్ డ్రెస్‌లో బయటకు వెళ్తుంటాను. వీళ్లు అనేక రకాల మెన్స్ వేర్ బ్రాండ్స్ నాకు చూపించారు. అయితే క్లోతింగ్ రంగంలో వీళ్ల ప్లానింగ్, లక్ష్యం గురించి తెలుసుకున్న తర్వాత ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా ఉండేందుకు ముందుకొచ్చాను. నేను చేస్తున్న ఫస్ట్ బ్రాండింగ్ ఇదే కావడం హ్యాపీగా ఉంది. నిన్న ఈ బ్రాండ్ ను లాంఛ్ చేస్తూ అనౌన్స్ మెంట్ ఇచ్చాం. ఆ ప్రకటనకు మంచి రెస్పాన్స్ వచ్చింది. నాకు అమ్మా నాన్న ఇద్దరి సపోర్ట్ పూర్తిగా ఉంది. నా స్క్రిప్టు నాన్న చదువుతారు. మన ఇండస్ట్రీలో చాలా గొప్ప సినిమాలు వస్తున్నాయి. కార్తికేయ 2, హనుమాన్ వంటి మూవీస్ చూసినప్పుడు ఇలాంటి సినిమాల్లో నటించాలి అనే కోరిక కలుగు తుంటుంది. నాన్న పూరి డైరెక్షన్ లో రామ్ గారు నటిస్తున్న డబుల్ ఇస్మార్ట్ చాలా బాగా వస్తోంది.

# వెయ్ దరువెయ్ రెండున్నర గంటల పక్కా ఎంటర్‌టైనర్

సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో సాయి తేజ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై నవీన్ రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్. మార్చి 15న సినిమాను గ్రాండ్గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు నవీన్ రెడ్డి మీడియాతో తన సినీ జర్నీ గురించి విశేషాలను పంచుకున్నారు...



మాది కృష్ణాజిల్లా దగ్గర నూజివీడు. మా బంధువులు కృష్ణాజిల్లా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంటారు. అలా నాకు సినిమా ఇండస్ట్రీతో అనుబంధం ఉంది. పూణే ఫిల్మ్ ఇన్స్టిట్యూట్లో కోర్స్ చేసిన తర్వాత సతీష్ వేగేశ్నగారి దగ్గర దర్శకత్వ శాఖలో వర్క్ స్టార్ట్ చేశాను. ఇప్పుడు వెయ్ దరువెయ్ చిత్రంతో దర్శకుడిగా మారాను. నాకు తెలిసిన వాళ్ల ద్వారా నిర్మాత దేవరాజ్ పోతూరుగారితో పరిచయం ఏర్పడింది. కథ వినగానే ఆయనకు నచ్చటంతో సినిమా చేయటానికి అంగీకరించారు. సినిమాను కేవలం 35 రోజుల్లోనే పూర్తి చేశాం. అంత త్వరగా పూర్తి చేయటానికి కారణం ప్రీ ప్రొడక్షన్పై ఎక్కువగా పని చేయటమే. మూడు నాలుగు నెలల పాటు ప్రీ ప్రొడక్షన్ ప్లానింగ్ చేసుకోవటం వల్ల షూటింగ్ చాలా సులభంగా ఎలాంటి టెన్షన్ లేకుండా పూర్తి చేశాం. దర్శకుడిగా వెయ్ దరువెయ్ తొలి చిత్రమే అయినప్పటికీ ఎలాంటి ప్రెషర్ ఫీల్ కాలేదు. అందుకు కారణం నిర్మాత దేవరాజ్గారు, హీరో సాయిరామ్ శంకర్ సహా ఎంటైర్ టీమ్ అందించిన సపోర్ట్ అనే చెప్పాలి. సాయిరామ్ శంకర్ను హీరోగా అనుకుని పూర్తి బౌండెడ్ స్క్రిప్ట్తో కలిశాం. సాయిరామ్ శంకర్గారైతే నా కథలోని హీరో బాడీ లాంగ్వేజ్కి సూట్ అవుతారనిపిం చింది. అందుకనే ఆయన్ని అప్రోచ్ అయ్యాం. కామారెడ్డి ప్రాంతంలో ఉండే హీరోకి ఓ సమస్య వస్తుంది. దాని పరిష్కారానికి హీరో ఏం చేశాడు.. ఎందుకు హైదరాబాద్ వచ్చాడు.. సమస్యను ఎలా పరిష్కరించుకున్నాడనేదే మా సినిమా మెయిన్ కథాంశం. సినిమా చిన్న సెంటిమెంట్తో ప్రారంభం అవుతుంది. అందరికీ కనెక్ట్ అయ్యే కొన్ని నిజ జీవిత ఘటనలను ఆధారంగా చేసుకుని సినిమాను తెరకెక్కించాం. ఔట్ అండ్ ఔట్ ఎంటర్టైనర్గా సినిమాను తెరకెక్కించాం. యాక్షన్ సీక్వెన్సు ప్రేక్షకులను మెప్పించేలా ఉంటుంది.



# పతంగ్ లిరికల్ వీడియో సాంగ్

ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించ బోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రంలోని హే హలో.. నమస్తే అంటూ కొనసాగే లిరికల్ వీడియో సాంగ్ను శనివారం హైదరబాద్లోని పాతబస్తీలో వినూత్నంగా విడుదల చేశారు. ఈ పాటను ప్రముఖ పాటల రచయిత, ఆస్కార్ అవార్డ్ విన్నర్ చంద్రబోస్, పాపులర్ దర్శకుడు అనుదీప్ కేవీలు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ ఈ వేడుకకు రావడం ఎంతో సంతోషంగా వుంది. నేను ఇక్కడికి రావడానికి కారణం ఈ చిత్రం క్రియేటివ్ ప్రొడ్యూసర్ నాని బండ్రెడ్డి. ఆయన ప్రతిభ గురించి నాకు తెలుసు. ఆయన దర్శకత్వం వహించిన చిత్ర కూడా త్వరలో రాబోతుంది. తన దర్శకత్వ అనుభవంతో ఈ సినిమాకు క్రియేటివ్ నిర్మాతగా వున్నాడు. ఈ సినిమా నానికి మంచి పేరును తెచ్చిపెడుతుంది. అంతేకాదు ఈ చిత్రం అంతా నూతన నటీనటులతో, సాంకేతిక నిపుణులతో ఉన్నతంగా తీర్చిదిద్దబడింది. తప్పకుండా ఈ చిత్రం ఘనవిజయం సాధించి అందరికి మంచి పేరును తీసుకరావాలని ఆశిస్తున్నాను అన్నారు. జోష్ జిమ్మి సంగీతం కూడా చాలా వినసొంపుగా వుంది. ఆయనకు సంగీత దర్శకుడిగా మంచి భవిష్యత్తు వుంది. అలాగే ఈ చిత్రంలో నటించిన ప్రణవ్ మంచి గాయకుడు, ఈ చిత్రంతో నటుడిగా కూడా మంచి పేరును తీసుకవస్తుంది. మిగతా నటీనటులకు కూడా ఈ సినిమా మైలురాయిగా నిలవాలని కోరుకుంటున్నాను అన్నారు.

# లైన్ మెన్ ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది

తెలుగు, తమిళ సినిమాల్లో విభిన్నమైన సినిమాలు చేస్తూ తనదైన ప్రత్యేకతను సంపాదించుకున్న హీరో త్రిగుణ్. ఇప్పుడీ హీరో లైన్ మ్యాన్ చిత్రంతో కన్నడ సినీ ఇండస్ట్రీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇవ్వటానికి సిద్ధమయ్యారు. వి.రఘుశాస్త్రి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా కన్నడ, తెలుగు భాషల్లో విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. ప్రెస్టీజియస్ పర్పుల్ రాక్ ఎంటర్టైనర్స్ బ్యానర్పై నిర్మితమవుతున్న ఈ చిత్రానికి ప్రచూర.పి, కాద్రి మణికాంత్, జ్యోతి రఘుశాస్త్రి, భళా స్టూడియో సహ



నిర్మాతలు వ్యవహరిస్తున్నారు. మార్చి 15న లైన్ మ్యాన్ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ క్రమంలో శనివారం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్కు శివ కందుకూరి ముఖ్య అతిథిగా విచ్చేసి బిగ్ టికెట్ లాంచ్ చేశారు. అనంతరం ఈ ఈవెంట్లో చిత్రయూనిట్ మాట్లాడుతూ.. శివ కందుకూరి మాట్లాడుతూ.. లైన్ మెన్ పోస్టర్లు చూస్తేనే సినిమా చాలా కొత్తగా ఉండబోతోందని అనిపించింది. ట్రైలర్ చాలా బాగుంది. మన మూలాల్లోకి వెళ్లి రాసుకునే కథలు, తీసే సినిమాలు ఆడియెన్స్కు ఎక్కువగా ఎమోషనల్గా కనెక్ట్ అవుతుంటాయి. ఇలాంటి సినిమాను రాసిన, తీసిన దర్శక నిర్మాతలకు థాంక్స్. ఈ చిత్రాన్ని ఎంతో నిజాయితీగా తీశారని పిస్తుంది. అందుకే రియల్ లైన్ మెన్లను ఇక్కడకు పిలిచి సత్కరించారు. ఇలాంటి మంచి చిత్రాన్ని ఆడియెన్స్ ఆదరించాలి. ఇలాంటి కొత్త సినిమాలు ఆడితే.. మరి కొంత మంది ముందుకు వస్తారు. త్రిగుణ్ చాలా మంచి వ్యక్తి. ఎప్పుడూ తన చుట్టూ ఉండే వాళ్లని కంఫర్టా ఉంచాలని ప్రయత్నిస్తుంటారు. ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలి. త్రిగుణ్ కెరీర్లో పెద్ద హిట్గా నిలవాలి. మార్చి 15న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు.



# సూపర్బ్ లుక్స్‌లో రిద్ధి

లవర్ చిత్రం ద్వారా తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన కేరళ కుట్టి రిద్ధి కుమార్. ఆ సినిమా తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. రాధేశ్యామ్ మూవీలో తళుక్కున మెరిసింది. ఈ చిత్రంలో ఆర్చరీ ప్లేయర్ గా కనిపించిన రిద్ధి.. ఇప్పటి వరకు మళ్లీ టాలీవుడ్ లో సందడి చేయలేదు. ఆమె చేతిలో తెలుగు సినిమాలేవి లేవు. బాలీవుడ్ లో పలు సిరీస్లు, సినిమాల్లో వరుస ఛాన్సులు దక్కించుకుంటోంది. ప్రస్తుతం ఆమె హిందీతోపాటు ఓ మలయాళం మూవీ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే యాక్టింగ్ లో రిద్ధి తనదైన ప్రతిభ కనబరుస్తుంటుంది. ఏ పాత్ర అయినా చక్కగా ఒదిగిపోతుంది. తన నటనతో అదరగొడుతుంది. కానీ ఇప్పటి వరకు ఆమె తన టాలెంట్ చూపించేందుకు సరైన ఛాన్స్ దొరకలేదు. అయితే గ్లామర్ పాత్రలకు రిద్ధి దూరంగా ఉండడం వల్ల ఆమెకు పెద్దగా అవకాశాలు రావడం లేదని సినీ పండితులు అంటున్నారు. కానీ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అలరిస్తుంటోంది రిద్ధి కుమార్. వరుస ఫొటోషూట్స్ పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081.PRINTED AT SPR PRINTING PRESS, NO. 10-138, OPP. PETROL PUMP, MADIKONDA, HYDERABAD ROAD, WARANGAL - 506 142, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, NO. 10-138, OPP. PETROL PUMP, MADIKONDA, HYDERABAD ROAD, WARANGAL - 506 142, T.S., EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/27355.